ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక



ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 06 జూలై 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 108 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఢిల్లీ లిక్కర్ స్కామ్ సీబీఐ కేసు

జుడీషియల్ కస్టడీని జులై 18 వరకు పొడిగింపు



# ఉద్యోగాల భర్తీ చేస్తాం

## నిరుద్యోగులకు మేలు జరిగే నిర్ణయాలే తీసుకుంటాం - సీఎం రేవంత్

**హైదరాబాద్,జూలై 5(అక్షరం న్యూస్):** ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, తప్పకుండా నిరుద్యోగులకు మేలు జరిగే నిర్ణయాలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొన్ని రాజకీయ పార్టీలు, స్వార్థపూరిత శక్తుల కుట్రలకు నిరుద్యోగులు బలి కావద్దని నిరుద్యోగులకు సూచించారు.నిరుద్యోగుల ఆందోళనల దృష్ట్యా శుక్రవారం సాయంత్రం ముఖ్యమంత్రి తన నివాసంలో సమావేశం ఏర్పాటు చేశారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి, సామ రామ్మోహన్‌రెడ్డి, పవన్ మల్లాది, ప్రొఫెసర్ రియాజ్, టీచర్ల జేఏసీ హర్షవర్ధన్‌రెడ్డి, ఓయూ విద్యార్థి నాయకులు చనగాని దయాకర్, మానవతారాయ్, బాల లక్ష్మి, చారకొండ వెంకటేష్, కాల్వ సుజాత తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. దాదాపు మూడు గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో నిరుద్యోగులకు సంబంధించిన డిమాండ్లు, జరుగుతున్న ఆందోళనలను గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. వెంటనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు సంబంధిత అధికారులను పిలిపించి మాట్లాడారు.నిరుద్యోగులు లేవనెత్తిన డిమాండ్లను పరిష్కరించేందుకు ఉన్న సాధ్యాసాధ్యాలపై చర్చించారు.



# నగరంలో ఇక బోనాల సందడి

## ఆదివారం గోల్కొండ బోనాలతో షురూ



**హైదరాబాద్,జూలై 5(అక్షరం న్యూస్):** ఆషాడ మాసం వచ్చిందంటే చాలు భాగ్యనగరంలో బోనాల సందడి మొదలవుతుంది. అమ్మ బైలెల్లినాదే అంటూ అమ్మవారికి భక్తులు చీర, సారెలు, నైవేద్యాలతో బోనాలు సమర్పిస్తుంటారు. ప్రతీ ఏడాది లాగే ఈ సారి కూడా హైదరాబాద్‌లో బోనాల జాతరకు సర్వం సిద్ధమైంది. గోల్కొండ జగదాంబిక అమ్మవారికి తొలి బోనం సమర్పించడంతో బోనాల జాతర షురూ అవుతుంది. ఈనెల 7వ తేదీ ఆదివారం నుంచి గోల్కొండ ఖిల్లా నుంచి జాతర ప్రారంభంకానుంది. ఇప్పటికే బోనాల పండుగ కోసం పెద్ద ఎత్తున సర్కార్ ఏర్పాట్లు చేసింది. గోల్కొండ నుండే

# నేడు తెలంగాణ, ఏపీ సీఎంల భేటీ

**ఇరు రాష్ట్రాల సీఎంలు తొలిసారి భేటీ**
**ప్రగతి భవన్ లో అధికారుల ఏర్పాట్లు పూర్తి**
**విభజన సమస్యలపై చర్చించే అవకాశం**
**షెడ్యూలు 9, షెడ్యూలు 10 సంస్థల విభజనపై చర్చ!**
**విద్యుత్తు సంస్థలకు బకాయిలపైనా చర్చలు**

**హైదరాబాద్,జూలై 5(అక్షరం న్యూస్):** రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశానికి సమయం దగ్గర పడుతోంది.. ఇప్పటికే ఢిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్నారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. మరోవైపు.. హస్తిన పర్యటన ముగించి.. హైదరాబాద్‌లో అడుగుపెట్టనున్నారు ఏపీ సీఎం చంద్రబాబు.. ఇక, నేడు ప్రజా భవన్ వేదికగా రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు సమావేశం కాబోతున్నారు.. ఈ నెల ఆరో తేదీన భేటీ అవుదామనే ప్రతిపాదనను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ముందుంచారు ఏపీ సీఎం.. దానికి అంగీకరించారు తెలంగాణ ముఖ్యమంత్రి.. అయితే, ఈ భేటీలో ఏ అంశాలపై చర్చ సాగనుంది అనేది ఆసక్తికరంగా మారింది.. ముఖ్యంగా తెలంగాణ నుంచి ఏపీకి రావాల్సిన బకాయిలు ఏమున్నాయనే కోణంలో ఏపీ ప్రభుత్వం సమాచారాన్ని సేకరిస్తున్నట్టు తెలుస్తోంది.. షెడ్యూల్ 9,10 పరిధిలోని సంస్థల విభజన.. ఆస్తుల పంపకాల వంటివి ఇంకా తేలాల్సి ఉంది. ఆర్టీసీ ఆస్తుల విభజన జరగకపోవడం కీలకమైన వ్యవహారంగా ఉంది. అలాగే ట్రాన్స్కో, ఉన్నత విద్యా మండలి, పట్టాణభివృద్ధి శాఖ పరిధిలోని ఏపీ హౌసింగ్ బోర్డు నుంచి కొన్ని వేల కోట్ల రూపాయల మేర పెండింగ్




# బ్రిటన్‌లో కొలువుదీరనున్న కొత్త ప్రభుత్వం

**ఘన విజయం దిశగా కీర్ స్టార్మర్ నేతృత్వంలోని లేబర్ పార్టీ**
**ఓటమిని అంగీకరిస్తూ..**
**అపజయాన్ని ఒప్పుకున్న సునాక్**

**లండన్,జూలై5:** బ్రిటన్‌లో సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ కొనసాగుతున్నది. ఎగ్జిట్‌పోల్స్‌ను నిజం చేస్తూ 14 ఏండ్లపాటు అధికారం చెలాయించిన కన్జర్వేటివ్ పార్టీకి ఓటమి ఖరారైంది. కీర్ స్టార్మర్ నేతృత్వంలోని లేబర్ పార్టీ ఘన విజయం దిశగా దూసుకెళ్తున్నది. ఈ నేపథ్యంలో ఎన్నికల ఫలితాలపై భారత సంతతికి చెందిన ప్రధాని రిషి సునాక్ స్పందించారు. ఎన్నికల్లో ఓటమిని అంగీకరించారు.ఎన్నికల్లో ఓటమి నేపథ్యంలో తన మద్దతుదారులను ఉద్దేశించి సునాక్ ప్రసంగించారు. 'బ్రిటన్ ప్రజలు



## తెలంగాణ ఎన్నికల కమిషనర్‌గా సుదర్శన్ రెడ్డి



**హైదరాబాద్,జూలై 5(అక్షరం న్యూస్):** తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో)గా సుదర్శన్‌రెడ్డిని కేంద్ర ఎన్నికల సంఘం నియమించింది. ఈ మేరకు శుక్రవారం ఈసీ ఉత్తర్వులు వెలువరించింది. ప్రస్తుత సీఈవో వికాస్‌రాజ్‌ను ఈసీ రిలీవ్ చేసింది. నూతన సీఈవోగా నియమితులైన సుదర్శన్‌రెడ్డి ప్రస్తుతం జీఏడీ ముఖ్యకార్యదర్శిగా ఉన్నారు. ప్రస్తుతం జీఏడీ సర్వీసెస్‌లో సుదర్శన్ రెడ్డి విధులు నిర్వర్తిస్తున్న విషయం తెలిసిందే.

# టీజీపీఎస్సీ వద్ద ఉద్రిక్తత

**ముట్టడికి నిరుద్యోగ జేఏసీ నేతల యత్నం**
**అడ్డుకుని అరెస్ట్ చేసిన పోలీసులు**
**ప్రభుత్వ తీరును తప్పుపట్టిన హరీష్ రావు**

**హైదరాబాద్,జూలై 5(అక్షరం న్యూస్):** టీజీపీఎస్సీ వద్ద శుక్రవారం ఉద్రిక్తత నెలకొంది. కార్యాలయం ముట్టడికి నిరుద్యోగ జేఏసీ నేతలు , ఇతర విద్యార్థి సంఘాల నాయకులు యత్నించారు. దీంతో వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య తోపులాట జరగడంతో ఆందోళన కారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఉద్యోగ నోటిఫికెషన్లు విడుదల చేయాలని వారు డిమాండ్ చేసారు. టీజీపీఎస్సీ శాంతియుత ముట్టడికి నిరుద్యోగ



## పెద్దఎత్తున విదేశాలకు ఫార్మా ఎగుమతులు

ఫార్మా రంగానికి కేంద్రంగా హైదరాబాద్
ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



# ఉద్యోగాల భర్తీ చేస్తాం

గ్రూప్ 1 పరీక్షకు ఒక్కో పోస్టుకు 1: 50 నిష్పత్తి చొప్పున కాకుండా 1: 100 చొప్పున మెయిన్స్‌కు ఎంపిక చేయాలనే డిమాండ్ పై ఈ సందర్భంగా సుదీర్ఘంగా చర్చ జరిగింది. గత ప్రభుత్వం 2022లో వేసిన గ్రూప్ 1 పరీక్ష పేపర్ల లీకేజీ, తప్పుడు నిర్ణయాల కారణంగా రెండు సార్లు వాయిదా పడిందని, కొత్త ప్రభుత్వం అధికారంలోకి రాగానే సుప్రీంకోర్టులో ఉన్న ఈ పిటిషన్ వెనక్కి తీసుకుందని అధికారులు సీఎంకు వివరించారు. పాత నోటిఫికేషన్‌ను రద్దు చేసి అదనంగా మరిన్ని పోస్టులతో కొత్త నోటిఫికేషన్ జారీ చేసిందని చెప్పారు.

పన్నెండేండ్ల తర్వాత చేపట్టిన గ్రూప్ 1 పరీక్షకు నాలుగు లక్షల మంది అభ్యర్థులు పోటీ పడ్డారు.. ఇటీవలే ప్రిలిమినరీ పరీక్షను టీజీపీఎస్సీ పకడ్బందీగా నిర్వహించిందని చెప్పారు. నోటిఫికేషన్ ప్రకారం ప్రిలిమ్స్ లో మెరిట్ ఆధారంగా ఒక్కో పోస్టుకు 50 మంది చొప్పున మెయిన్స్ కు ఎంపిక జరుగుతుందని వివరించారు. ఇప్పుడు 100 మందిని ఎంపిక చేసేలా నిబంధనలను సవరిస్తే కోర్టులు జోక్యం చేసుకునే ప్రమాదముందని, అదే జరిగితే మొత్తం నోటిఫికేషన్ మళ్లీ నిలిచిపోతుందని అధికారులు వివరించారు. నోటిఫికేషన్‌లో ఉన్న నిబంధనలను మార్చితే న్యాయపరంగా చెల్లుబాటు కాదని సీఎంకు వివరించారు.

గ్రూప్ 1 పరీక్ష రెండోసారి రద్దయినప్పుడు హైకోర్టు చేసిన వ్యాఖ్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అప్పటి నోటిఫికేషన్‌లో ఉన్న బయో మెట్రిక్ పద్ధతిని ఎందుకు పాటించ లేదనే ఏకైక కారణంతో రాష్ట్ర హైకోర్టు పరీక్షను రద్దు చేసిందని గుర్తు చేశారు. 1999లో యూపీఎస్సీ వర్సెస్ గౌరవ్ ద్వివేది కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉదాహరించారు. నోటిఫికేషన్‌లో పేర్కొన్న దానికంటే ఎక్కువ మందికి అవకాశమిస్తే.. ముందుగా ఉన్నవాళ్లకు అన్యాయం జరిగినట్లే అని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందన్నారు.గ్రూప్ 2, గ్రూప్ 3 పోస్టుల పెంపు మీద కూడా చర్చ జరిగింది. పరీక్షల ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో పోస్టులు పెంచటం కూడా నోటిఫికేషన్ ను ఉల్లంఘించినట్లే అవుతుందని, అప్పుడు కూడా కోర్టులు జోక్యం చేసుకునే పరిస్థితి ఉంటుందని సీఎం దృష్టికి తీసుకెళ్లారు.

గ్రూప్ 1 కు కొత్త నోటిఫికేషన్ ఇచ్చినందున పోస్టుల సంఖ్య పెంచటం సాధ్యమైందని, గ్రూప్ 2, గ్రూప్ 3 నోటిఫికేషన్లకు అలాంటి వెసులుబాటు లేదని చెప్పారు.ఈ సమీక్ష అనంతరం రేవంత్ మాట్లాడుతూ, పరీక్షలు జరుగుతున్న సమయంలో ఇష్టమొచ్చినట్లు నిబంధనలు మార్చితే తలెత్తే చట్ట పరమైన అంశాలను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం చేసినట్లు తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే నిరుద్యోగులకు న్యాయం జరగకపోగా.. ఇప్పుడున్న నోటిఫికేషన్లు కూడా రద్దయ్యే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారునిరుద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం తమ ప్రభుత్వం ఇప్పటికే 28,942 ఉద్యోగ నియామకాలు చేపట్టిందని గుర్తు చేశారు. ఏళ్లకు ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 నియామకాలకు ఉన్న కోర్టు చిక్కులన్నింటిని అధిగమించిందని చెప్పారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం పోటీ పరీక్షలు నిర్వహించి, ఉద్యోగాలు భర్తీ చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు.

శాసనసభ బడ్జెట్ సమావేశాల్లోనే లో చర్చించి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నియామక పరీక్షలు, వివిధ బోర్డులు నిర్వహించే పరీక్షలతో ఆటంకాలు ఏర్పడకుండా నిరుద్యోగులకు పూర్తి న్యాయం జరిగేలా క్యాలెండర్ రూపొందిస్తామన్నారు. ఇంత కీలకంగా తమ ప్రభుత్వం నిరుద్యోగుల విషయంలో కసరత్తు చేస్తుంటే కొందరు మాత్రం రాజకీయ ప్రయోజనాల కోసం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు. కొందరు చేసే కుట్రలతో నోటిఫికేషన్లలోని నిబంధనలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకుంటే ఉద్యోగాలు భర్తీ చేసే ప్రక్రియ నిలిచిపోయి, నిరుద్యోగులు మరింత నష్టపోతారని సీఎం స్పష్టం చేశారు.

కాగా, గ్రూప్ 2, డీఎస్సీ పరీక్షలు ఒకదాని వెంటే ఒకటి ఉండటంతో అభ్యర్థులు నష్టపోతున్నారని విద్యార్థి సంఘం నాయకులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. జులై 17నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు డీఎస్సీ పరీక్షలు ఉన్నాయని, ఆ వెంటనే 7, 8 తేదీల్లో గ్రూప్ 2 ఉండటంతో ప్రిపరేషన్‌ను ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. పరీక్షల తేదీల విషయంలో టీజీపీఎస్సీ, విద్యాశాఖతో చర్చించి తదుపరి నిర్ణయం తీసుకుంటామని సీఎం వారికి హామీ ఇచ్చారు.

# టీజీపీఎస్సీ వద్ద ఉద్రిక్తత

జేఏసీ పిలుపునిచ్చింది. ప్రధానంగా మూడు డిమాండ్లతో ముట్టడికి పిలుపునిచ్చింది. గ్రూప్ 2,3 పోస్టులు పెంచి, డిసెంబర్‌లో పరీక్షలు నిర్వహించాలని నిరుద్యోగ జేఏసీ నేతలు డిమాండ్ చేశారు. డీఎస్సీని మూడు నెలలు వాయిదా వేసి, అక్టోబర్‌లో 25,000 పోస్టులతో మెగా డీఎస్సీ పెట్టాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రూప్ 1లో 1:100ను అమలుపరచాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో టీజీపీఎస్సీ కార్యాలయం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జగరకుండా ముందస్తుగా పోలీసులు భారీగా మోహరించారు. విద్యార్థులను ఎక్కడిక్కడ అదుపులోకి తీసుకుంటున్నారు. టీఆర్ఎస్వీ అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కాగా నిరుద్యోగులు, విద్యార్థి సంఘ నాయకులను అరెస్టు చేయడాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. హామీలు ఇచ్చి, మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా, డిమాండ్ల సాధనే లక్ష్యంగా టీజీపీఎస్సీ వద్ద శాంతియుత నిరసన తెలియజేసేందుకు వెళ్తున్న విద్యార్థులు, నిరుద్యోగులు, విద్యార్థి సంఘాల నాయకులను ఎక్కడికక్కడ అరెస్టులు చేసి నిర్బంధించడం హేయమైన చర్య అని మండిపడ్డారు. సోకాల్డ్ ప్రజాపాలనలో శాంతియుతంగా నిరసన తెలియజేసే హక్కు కూడా నిరుద్యోగులకు లేదా? అని ప్రశ్నించారు. తమ గోసను రిప్రజెంటేషన్ ద్వారా చెప్పుకునే అవకాశం కూడా లేదా అని నిలదీశారు. ఒక వైపు ప్రజా పాలన అని ప్రచారం చేసుకుంటూ... నిరుద్యోగుల గొంతులను, హక్కులను అణగదొక్కే కుట్రలకు రేవంత్ సర్కారు పాల్పడుతోందని ఆరోపించారు. ఇది ముమ్మాటికీ ప్రజాపాలన కాదని 'అప్రజాస్వామ్యపాలన' అని ఉద్యోగాల కోసం పుస్తకాలు పట్టుకొని చదవాల్సిన విద్యార్థులను నడిరోడ్డుకు ఈడ్చి ధర్నాలు, ఆందోళనలు చేసే దుస్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిందని హరీష్ రావు విమర్శించారు. ఎన్నికల ముందు హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖం తిప్పుకుంటే విద్యార్థులకు నిరుద్యోగులకు తోడు ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదన్నారు. సమస్యలు పరిష్కరించే వరకు.. డిమాండ్లు సాధించే దాకా.. వదిలిపెట్టమన్నారు. విద్యార్థులు, నిరుద్యోగుల తరుపున గొంతెత్తుతామని, నిర్విరామ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు, నిరుద్యోగుల అరెస్టులను తక్షణం నిలిపివేయాలని, నిర్బంధించిన వారిని, అరెస్టులు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని హరీష్ రావు అన్నారు.

# నేడు తెలంగాణ, ఏపీ సీఎంల భేటీ

బకాయిలు తెలంగాణ ప్రభుత్వం నుంచి ఏపీకి రావాల్సి ఉంది. ఈ అంశాలపై ప్రధానంగా ఫోకస్ పెట్టనున్నట్టు సమాచారం.. ప్రస్తుతం ఏపీ ప్రభుత్వం పీకల్లోతు ఆర్థిక కష్టాల్లో ఉన్న క్రమంలో తెలంగాణ నుంచి రావాల్సిన నిధుల్లో కొంత మొత్తం వచ్చినా.. ఏపీకి కాస్తో కూస్తో ఆర్థిక ఊరట ఉంటుందనేది ప్రభుత్వ పెద్దల భావనగా ఉందట‰% దీంతో పాటు.. రెండు రాష్ట్రాల మధ్య నెలకొన్న నీటి వివాదాలు.. నదీ జలాల వాటాల గొడవలు.. డిస్కంలు, ఇరిగేషన్ ప్రాజెక్టుల గొడవ వంటివి కూడా సీఎంల భేటీలో ప్రస్తావనకు తెచ్చేలా ఏపీ ప్రభుత్వం సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. మరోవైపు, ఇప్పటికీ కొంత మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు అక్కడి వారు ఇక్కడ.. ఇక్కడి వారు అక్కడ అనే రీతిలో పని చేస్తున్నారు. ఏపీకి అలాట్ చేసిన వారు కూడా తెలంగాణలో పని చేస్తున్న పరిస్థితి. అలాంటి వారి విషయంలో ఏం చేయాలనే దానిపై క్లారిటీకి రావాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఇక ఏపీ నుంచి తమను రిలీవ్ చేయాలని తెలంగాణ ఉద్యోగుల కోరుతున్నారు. ప్రస్తుతం ఏపీలో 712 మంది స్థానికత ఉన్న ఉద్యోగులు పని చేస్తున్నారు. సచివాలయం, హెచ్వోడీలు, 9, 10వ షెడ్యూల్ సంస్థల్లో పని చేస్తున్న 224 మంది రాష్ట్ర కేడర్ ఉద్యోగులను కూడా రిలీవ్ చేయాలని కోరుతోన్నారు ఏపీలోని తెలంగాణ ఉద్యోగులు. సీనియార్టీ కొల్పోయినా ఫర్వాలేదని.. తమను తమ రాష్ట్రానికి పంపాలని తెలంగాణ ఉద్యోగులు అంటున్నారు. విభజన జరిగి పదేళ్లైనా స్థానికత ఆధారంగా తమను స్వరాష్ట్రానికి పంపకపోవడంపై తెలంగాణ ఉద్యోగుల ఆవేదన చెందుతున్నారు. తమ విజ్ఞప్తులను పరిష్కరించాలని రెండు రాష్ట్రాల సీఎంలను అభ్యర్థిస్తున్నారు ఏపీలోని తెలంగాణ ఉద్యోగులు. ఈ విషయం మీద సీఎంల భేటీలో ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉందంటున్నారు. ఇక అన్నింటికంటే ముఖ్యం.. రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు ప్రతి అంశంలోనూ గొడవలు పడుతూ ఉంటే.. కేంద్రం జోక్యం అనివార్యమవుతుంది. దీంతో పరిస్థితి మరింత జఠిలం కావడం తప్ప.. సమస్య సులువుగా పరిష్కారం కాదనేది ప్రభుత్వ పెద్దల ఆలోచన. దీంతో ముందుగా ఈజీగా సాల్వ్ అయ్యే పరిష్కారాలేంటో చూసుకుని.. వీలైనంత త్వరగా మెజార్టీ సమస్యలను పరిష్కరించుకోవాలని ఏపీ ప్రభుత్వం భావిస్తుందట.. అయితే, ఈ భేటీలో రెండు రాష్ట్రాల సీఎంలతో పాటు.. ఇంకా ఎవరెవరు పాల్గొంటారు.. అజెండా ఏంటి అనేదానిపై మాత్రం మరింత క్లారిటీ రావాల్సి ఉంది.

### పెద్దఎత్తున విదేశాలకు

# ఫార్మా ఎగుమతులు

**హైదరాబాద్,జూలై 5(అక్షరం న్యూస్):**

నగరం నుంచి పెద్దఎత్తున విదేశాలకు ఫార్మా ఎగుమతులు జరుగుతున్నాయని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో నిర్వహించిన ఇండియన్ ఫార్మాస్యుటికల్ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఫార్మా క్లస్టర్లను ఓఆర్ఆర్ వెలుపల ఏర్పాటు చేస్తామన్నారు. విద్యుత్ రంగంలో కొత్త విధానాలు తీసుకువస్తామని తెలిపారు.

ఫార్మా రంగానికి హైదరాబాద్ కేంద్రంగా మారిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.– హైటెక్స్ లో ఇండియన్ ఫార్మాస్యూటికల్ కాన్ఫరెన్స్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీదర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఫార్మా రంగ ప్రతినిధులు పాల్గొన్నారు. దేశ విదేశాలకు హైదరాబాద్ నుంచి ఎగుమతులు జరుగుతున్నాయని ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. పారిశ్రామిక వేత్తలకు మా ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని, పెట్టుబడిదారులకు అన్ని రకాల సౌకర్యం కల్పిస్తామని ఆయన అన్నారు. టెక్నాలజీ అభివృద్ధిలో ఏఐ ఎంతో కీలక పాత్ర పోషిస్తోంది. 73వ ఫార్మా కాంగ్రెస్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పలు అంశాలు మాట్లాడారు. దేశంలో 35 శాతం ఫార్మా ఉత్పత్తులు తెలంగాణ నుంచే ఉన్నాయని అది రాష్ట్రానికి గర్వకారణమని భట్టి అన్నారు. ప్రతి ఏటా 50వేల కోట్ల విలువైన మెడిసిన్ ఎగుమతి చేస్తున్నాం అన్నారు. కోవిడ్ వంటి మహమ్మారి సమయంలో అసమానమైన చురుకుదనం ప్రదర్శించి, అవిశ్రాంతంగా శ్రమించారని ఫార్మసిస్టుల సేవలను ఆయన కొనియాడారు. ఫార్మా పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి మద్దతుగా నిలుస్తుంది అన్నారు. హైదరాబాద్ బిర్యానీకి ప్రసిద్ధి, ఇప్పుడు బిర్యానీతోపాటు బయో ఫార్మా ఉత్పత్తులకు ప్రసిద్ధిగాంచిందని తెలిపారు. అందరికీ ఆరోగ్యం అందుబాటులో తీసుకొస్తే దృఢమైన ప్రపంచాన్ని నిర్మించగలమన్నారు. బౌల్ అఫ్ ఫార్మ గా హైదరాబాద్ స్థిరపడిందన్నారు. సుగంధ ద్రవ్యాలను సరఫరా చేసే స్థాయి నుంచి మానవ జీవితాలను కాపాడే మందుల సరఫరా దశకు తెలంగాణ రాష్ట్రం చేరుకుందన్నారు. ఫార్మా రంగంలో అనేక ఆవిష్కరణలకు హైదరాబాద్ కేంద్రంగా మారింది అన్నారు. ఫార్మా రంగానికి హైదరాబాద్ కేంద్రంగా మారిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. దేశ, విదేశాలకు ఇక్కడి నుంచి ఎగుమతులు జరుగుతున్నాయని తెలిపారు. పారిశ్రామికవేత్తలకు తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. పెట్టుబడిదారులకు అన్నిరకాల సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం కృత్రిమ మేధ (ఏఐ) ఎంతో కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు. ఏఐను అందిపుచ్చుకోవడానికి తగిన విధంగా ప్రణాళిక సిద్ధం చేసినట్లు శ్రీధర్‌బాబు తెలిపారు.వైఎస్ఆర్ హయాంలో ఓఆర్ఆర్ నిర్మించామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. దాంతో హైదరాబాద్‌కు ఎన్నో ఐటీ పరిశ్రమలు వచ్చాయన్నారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) నిర్మాణం కూడా చేపట్టాలని కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు. పారిశ్రామిక వేత్తలకు తగిన ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పారిశ్రామికవేత్తలు సామాజిక బాధ్యతలో భాగంగా తోడ్పాటు అందించాలని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కోరారు.

# ఢిల్లీ లిక్కర్ స్కామ్ సీబీఐ కేసు

న్యూఢిల్లీ,జూలై5: ఢిల్లీ లిక్కర్ స్కామ్ సీబీఐ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మరోసారి నిరాశ ఎదురైంది. ఆమె జుడీషియల్ కస్టడీని జులై 18 వరకు రౌస్ అవెన్యూ కోర్ట్ పొడగించింది. నేటితో కవిత జ్యూడిషల్ కస్టడీ ముగియడంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆమెను రౌస్ అవెన్యూ కోర్టు ముందు అధికారులు హాజరు పరిచారు. కాగా ఏప్రిల్ 11న ఢిల్లీ లిక్కర్ కేసులో కవితను సీబీఐ అరెస్ట్ చేసింది. ప్రస్తుతం ఆమె తీహార్ జైలులో ఉన్నారు. కాగా దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవి ఈడీ కస్టడీలో ఉన్న సమయంలోనే సీబీఐ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. తీహార్ జైలులో ప్రశ్నించిన అనంతరం సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు కవిత అరెస్ట్‌ను అధికారికంగా సీబీఐ ప్రకటించి, కోర్టుకు కూడా సమాచారం ఇచ్చింది. దీంతో ఈడీ కస్టడీలో ఉన్న సమయంలోనే కవిత మరోసారి అరెస్టయినట్టయింది. అటు ఈడీ.. ఇటు సీబీఐ అరెస్ట్ నేపథ్యంలో కవిత చాలా కాలంగా జైలులోనే ఉన్నారు. బెయిల్ కోసం ఆమె చాలా ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం దక్కలేదు. ఆమె దాఖలు చేసిన పిటిషన్లు తిరస్కరణకు గురవుతున్నాయి. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ రిమాండ్‌ను ట్రయల్ కోర్టు పొడిగించింది. ఆమె జ్యుడీషియల్ రిమాండ్‌ను రౌస్ అవెన్యూ సీబీఐ ప్రత్యేక కోర్టు జులై 18 వరకు పొడిగించింది. సిబిఐ కేసులో కవిత జ్యుడీషియల్ రిమాండ్ శుక్రవారంతో ముగిసింది. దీంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆమెను కోర్టులో హాజరుపరిచారు. మద్యం పాలసీ కేసులో కవిత ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్నారు. ఈ కేసులో కవితను సిబిఐ ఏప్రిల్ 11న అరెస్ట్ చేసింది. అంతకుముందే, ఈడి ఆమెను అరెస్ట్ చేసింది. తీహార్ జైల్లో ఉన్న కవితను ప్రశ్నించిన సిబిఐ, ఆ తర్వాత అరెస్ట్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఈడితో పాటు సిబిఐ కేసులలో కవిత చాలాకాలంగా జైల్లో ఉన్నారు. ఆమె బెయిల్ పిటిషన్లు దాఖలు చేసినప్పటికీ కోర్టులో తిరస్కరణ ఎదురవుతోంది.

కాగా కవితకు బెయిల్ దక్కకపోవడంపై బీఆర్ఎస్ వర్గాలు తీవ్ర నిరాశకు గరవుతున్నాయి. పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో క్రియాశీలక నాయకురాలైన కవిత జైలులో ఉండాల్సి వస్తోందని వాపోతున్నారు. ఇక కీలక నేతల జంపింగ్‌లతో బీఆర్ఎస్ సతమతమవుతున్న విషయం తెలిసిందే. ఆ పార్టీకి చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు ఇప్పటికే అధికార కాంగ్రెస్ గూటికి చేరారు. మరో ఎమ్మెల్యే కూడా కాంగ్రెస్ పార్టీలో చేరడం దాదాపు ఖాయమైనట్టు తెలుస్తోంది.

# బ్రిటన్‌లో కొలువుదీరనున్న కొత్త ప్రభుత్వం

నిర్ణయాత్మకమైన తీర్పును ఇచ్చారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో లేబర్ పార్టీ విజయం సాధించింది. ఆ పార్టీ నేత కీర్ స్టార్మర్‌కు అభినందనలు తెలియజేస్తున్నా. అధికారం శాంతియుతంగా చేతులు మారుతుంది. అది మన దేశ భవిష్యత్తు, స్థిరత్వంపై అందరికీ విశ్వాసం కలిగిస్తుంది. ప్రజల తీర్పును గౌరవిస్తూ.. ఓటమికి బాధ్యత వహిస్తున్నా. ఈ ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన పార్టీ కార్యకర్తలు, నాయకులకు క్షమాపణలు కోరుతున్నా' అని సునాక్ తెలిపారు. ఇప్పటివరకు వెలువడిన ఫలితాల్లో లేబర్ పార్టీ 341 సీట్లకు పైగా విజయం సాధించింది. ప్రధాని అభ్యర్థి కీర్ స్టార్మర్ గెలుపొందారు. ఇక అధ్యక్షుడు రిషి సునాక్ (ఖీతిబరతి ఞూబీనిజీ) పార్టీ 75 స్థానాలకే పరిమితమైంది. కాగా, ముందస్తు అంచనాలు లేబర్‌పార్టీ 410 స్థానాలు గెలుస్తుందని, కన్జర్వేటివ్ పార్టీ 131 సీట్లకే పరిమితమవుతుందని తెలిపాయి. 650 స్థానాలున్న బ్రిటన్ పార్లమెంటులో అధికారం చేపట్టడానికి 326 సీట్లు కావాల్సి ఉంటుంది. బ్రిటన్ కాలమానం ప్రకారం గురువారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. రాత్రి 10 గంటల వరకు కొనసాగింది. దాదాపు 4.6 కోట్ల మంది ఓటర్లు ఉండగా, ఈసారి 2019తో పోలిస్తే తక్కువ పోలింగ్ నమోదైంది. గత ఎన్నికల్లో అది 67 శాతంగా ఉన్నది. కాగా, భారత మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నరసింహారావు దూరపు బంధువు ఉదయ్ నాగరాజు, బ్రిటన్ ఎంపీ ఎన్నికల్లో నిలబడ్డారు. కరీంనగర్ జిల్లా కోహెడ మండలంలోని శనిగరం గ్రామానికి చెందిన నాగరాజు, ఆయన కుటుంబ సభ్యులు కొన్నేండ్ల క్రితం బ్రిటన్‌లో స్థిరపడ్డారు. ఆయన లేబర్ పార్టీ తరఫున ఉత్తర బెడ్‌ఫోర్డ్‌ర్ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. 45 ఏండ్ల ఉదయ్ నాగరాజ్ తన గెలుపుపట్ల విశ్వాసం వ్యక్తం చేశారు.

# నగరంలో ఇక బోనాల సందడి

రాష్ట్రవ్యాప్తంగా బోనాల పండుగ మొదలవుతుంది. గోల్కొండ జగదాంబిక అమ్మవారి బోనాలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. రేపు ఒక్కరోజే సమయం ఉండడంతో ఇప్పటికే అన్ని ఏర్పాట్లు? పూర్తి అయ్యాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అన్ని శాఖల సమీక్షతో భారీ ఏర్పాట్లు జరిగాయి. గోల్కొండ తర్వాత సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ మహాకాళి బోనాలను నిర్వహించడం జరుగుతుంది. ఆషాఢ మాసం చివరి రోజున తిరిగి గోల్కొండ కోటలో చివరి బోనంతో పూజలు చేసి ఉత్సవాలను ముగింపు పలుకుతారు.

## 7న డిఎస్ సంస్మరణ సభ

### సిఎం రేవంత్‌కు అర్వింద్ ఆహ్వానం




**హైదరాబాద్,జూలై 5(అక్షరం న్యూస్):**

)ఇటీవల మరణించిన కాంగ్రెస్ సీనియర్ నేత డి. శ్రీనివాస్ సంస్మరణ సభను ఈ నెల 7న నిర్వహించనున్నారు. ఇందుకు కుటుంబ సభ్యులు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిజామాబాద్ ఎంపీ అరవింద్ కలిసారు. ఈ నెల 7న దివంగత నేత డి.శ్రీనివాస్ శ్రద్దాంజలి సభకు సీఎంను అరవింద్ ఆహ్వానించారు.

## చింతల గోవర్ధన్ రెడ్డికి సిఎం నివాళి



**హైదరాబాద్,జూలై 5(అక్షరం న్యూస్):**

కొడంగల్ నియోజకవర్గం పోతిరెడ్డిపల్లిలో కోస్గి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల గోవర్ధన్ రెడ్డి మృతి చెందారు. విసయం తెలుసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్కడికి చేరుకున్నారు. చింత భౌతికకాయానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. గోవర్ధన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిచారు. తనకు అత్యంత ఆప్ఉడు చింతల మృతి తీవ్రంగా కలసివేసిందని సిఎం అన్నారు.

## ఇక పాతపద్ధతిలోనే ప్రసాదాల తయారీ

### సాధారణ బియ్యం వినియోగించాలని టిటిడి నిర్ణయం

తిరుమల,జూలై5: కలియుగ వైకుంఠ నాథుడైన తిరుమలేశుడికి నివేదించే అన్న ప్రసాదాలపై టీటీడీ కీలక నిర్ణయం తీసుకోనుంది. సేంద్రీయ బియ్యం స్థానంలో సాధారణ బియ్యం వినియోగించాలని భావిస్తోంది. త్వరలోనే స్వామివారికి సాధారణ బియ్యంతో చేసిన అన్న ప్రసాదాలను టీటీడీ నివేదించనుంది. శ్రీవారి ప్రసాదాల తయారీలో టీటీడీ ఎప్పుడు మార్పులు చేసింది.. తిరిగి పాతపద్ధతిని స్వామివారికి ప్రసాదాలు నివేదించాలని.. టీటీడీ నిర్ణయం తీసుకుంది. వైభోగవంతుడైన శ్రీనివాసునికి ఉత్సవాల నిర్వహణెళి కాదు.. స్వామివారికి నివేదించే ప్రసాదాల్లోనూ చాలా ప్రత్యేకతలు ఉన్నాయి. ఆచార నియమాలతో శ్రీనివాసునికి దాదాపు 50 రకాల ప్రసాదాలు నివేదిస్తారు. కానీ అనునిత్యం తిరుమలను దర్శించుకునే వేలాది మంది భక్తులకు తెలిసిన ఒకే ఒక్క ప్రసాదం లడ్డూ మాత్రమే. భువిపై అమృతంగా చెప్పుకునే లడ్డూ భక్తులకు మహా ప్రసాదం. ఆర్జిత సేవల్లో స్వామివారిని దర్శించుకునే భక్తులకు వడ, దోశ, జిలేబి, మహా లడ్డు వంటి ప్రసాదాలు అందిస్తాయి. దర్శనం పూర్తి అయిన తర్వాత పులిహోర, పొంగలి, దద్ధ్యోజనం ప్రత్యేక వంటకాలు. కానీ శ్రీవారికి అనునిత్యం షడ్రసోపేతమైన పదార్థాలతో నిత్య నైవేద్యం జరుగుతుంది. నిత్య కల్యాణ చక్రవర్తి తిరుమల వెంకన్నకు ఆగమ శాస్త్రం ప్రకారం కైంకర్యాలు, నివేదను జరుగుతాయి. వెయ్యేళ్ల క్రితం రామానుజాచార్యులు నిర్దేశిరచిన నిబంధనలే నేటికీ శ్రీవారి ఆలయంలో అమలు చేస్తున్నారు. ఆ మేరకే శ్రీవారికి నివేదనలు జరుగుతున్నాయి. స్వామివారికి సుప్రభాత సేవ నుంచి రాత్రి ఏకాంత సేవ వరకు నివేదనలు సమర్పిస్తారు. రోజూ జరిగే నిత్య సేవలు, విరామ సమయంలో వివిధ రకాల నివేదనలు జరుగుతాయి. శతాబ్దాల తరబడి స్వామివారి ప్రసాదాలను అర్చకలు నివేదిస్తుండగా 2021 మే నెలలో నాటి వైసీపీ ప్రభుత్వంలోని టీటీడీ బోర్డు మార్పులు చేసింది. పూర్వకాలపు ఆచారం పేరుతో సేంద్రీయ బియ్యంతో తయారు చేసిన ప్రసాదాలను స్వామివారికి నివేదించాలని టీటీడీ బోర్డు నిర్ణయించింది. 15 రకాల సేంద్రీయ బియ్యంతో ప్రసాదాలు తయారు చేస్తోంది.

# ఛత్తీస్‌గఢ్‌లో విషాదం..

### విషవాయువు పీల్చి ఐదుగురు మృతి

చంపా,జూలై5 ఛత్తీస్‌గఢ్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. జంజ్‌గిర్– చంపా జిల్లా కికిర్దా గ్రామంలో బావిలో విషవాయువులు పీల్చడంతో ఐదుగురు మృతి చెందారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. శుక్రవారం ఉదయం బావిలో పడిపోయిన చెక్క స్ట్రిప్ తీసేందుకు ప్రయత్నించి మృతి చెందినట్లు తెలుస్తోంది. ఓ చెక్క స్ట్రిప్ బావిలో పడిపోవడంతో దానిని తీసేందుకు జైస్వాల్ అందులోకి దిగాడు. జైస్వాల్ ఎంతసేపటికి బయటకు రాకపోవడంతో అతని కుటుంబ సభ్యులు బావిలోకి చూశారు. అయితే అతను స్పృహ తప్పి పడినట్లు కనిపించడంతో సమీపంలో ఉన్న పటేల్ కుటుంబానికి చెప్పారు. బావిలో స్పృహ తప్పి పడిన జైస్వాల్‌ను కాపాడేందుకు పటేల్ కుటుంబంలో మరో ముగ్గురు బావిలోకి దిగారు. కొంత సమయం తర్వాత ఈ ముగ్గురిని కూడా ఎంత పిలిచినా పలకకపోవడంతో ఇద్దరి కుటుంబ సభ్యులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే రక్షించే ప్రయత్నంలో చంద్ర కూడా స్పృహ తప్పి పడిపోయాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. బిలాస్‌పూర్ రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సంజీవ్ శుక్లా తెలిపిన వివరాల ప్రకారం.. బావిలోపల విషవాయువు ఉందని, ఆ గాలి పీల్చడంతో ఊపిరిఆడక ఐదుగురు మృతి చెందినట్లు ప్రాథమికంగా నిర్ధారించాడు. వెంటనే ఎస్‌డీఆర్ఎఫ్ బృందం సభ్యులు ఆ బావి నుంచి ఐదుగురు మృతదేహాలను బయటకు తీశారు. మృతులు రామచంద్ర జైస్వాల్, రమేష్ పటేల్, రాజేంద్ర పటేల్, జితేంద్ర పటేల్, టికేశ్వర్ చంద్రగా గుర్తించారు. దీనిపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# పరిశీలిస్తూ.... పరిష్కరిస్తూ.... సాగిన ఎమ్మెల్యే తెల్లం పర్యటన

## సుభాష్ నగర్ కాలనీలో పర్యటించిన తెల్లం వెంకట్రావు

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జులై 5 /అక్షరం న్యూస్ :**
సమస్యలను పరిశీలిస్తూ అవకాశం ఉన్న మేరకు అక్కడికక్కడే సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ విస్తృతంగా సుభాష్ నగర్ కాలనీలో స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు పర్యటించారు.

మా కాలనీ సమస్యలను పట్టించుకోండి అంటూ తన కార్యాలయానికి వచ్చిన వినతులను స్వీకరించి ఆ సమస్యలను స్వయంగా పరిశీలిస్తానని ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ గత వారం రోజుల నుండి స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు పట్టణ వ్యాప్తంగా నివాస ప్రాంతాలలో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. నివాస ప్రాంతాల పర్యటనలలో భాగంగా శుక్రవారం కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే తన దృష్టికి వచ్చిన సమస్యలను అధికారులను పిలిపించి సాధ్యమైనంత వరకు వెంటనే పరిష్కరించారు. ప్రధానంగా సైడ్ డ్రైన్లు రోడ్లు కలవట్లు పూర్తిస్థాయిలో లేకపోవడం వల్ల వర్షాకాలం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు విన్నపించగా వెంటనే పంచాయతీ అధికారులను పిలిపించి కావలసిన ఎస్టిమేట్లను వేసి ప్రతిపాదనలు ఇవ్వాలని ఆదేశించారు. అదేవిధంగా కాలనీలో ఇళ్ల మధ్య కాలి స్థలాలలో మొలసిన పిచ్చి మొక్కలతో దోమలు వ్యాపించి విష జ్వరాలు ప్రబలుతున్నాయని ప్రజలు విన్నపించగా పంచాయతీ అధికారులతో జెసిపి ని తెప్పించి యుద్ధ ప్రాతిపదికన పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేయించారు. శిధిల వస్తాకు చేరిన అంగనవాడి సెంటర్ ను పరిశీలించి జిల్లా అధికారులతో చరవాణి ద్వారా మాట్లాడి వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. కరకట్ట ఆనుకొని ఉన్న నివాసగృహాలకు స్ట్రీట్ లైట్స్ లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించిన ఎమ్మెల్యే విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి స్తంభాలతో పాటు ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గోదారి పక్కనే ఉన్న తాగేందుకు మంచినీరు పూర్తి స్థాయిలో అందటం లేదని ప్రజల ఆవేదన చెందితే వెంటనే సంబంధిత డీఈ శ్రీనివాస్ రావు తో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలతో మమైక్యమవుతూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ పర్యటిస్తున్న ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుని



సుభాష్ నగర్ కాలనీ ప్రజలు ఆత్మీయంగా శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఏ సమస్య ఉన్న తమ దృష్టికి వెంటనే తీసుకురావాలని పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందని ఎమ్మెల్యే ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, రత్నం రజనీకాంత్, ఎండి నవాబ్ పెద్దినేని శ్రీనివాస్, అరికెల తిరుపతిరావు, మామిడి పుల్లారావు, భీమవరపు వెంకటరెడ్డి, ఎండి కాసింబి, చేగోడీ శ్రీనివాస్, నరసింహారావు, సరేళ్ళ నరేష్ ,దొడ్డిపట్ల కోటేష్ యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర, కొప్పుల రాజా, జమీర్ తదితరులు పాల్గొన్నారు...

# చర్చలు ఎల్లవేళలా ఆహ్వానించదగ్గవే !

రౌతు చురుకుగా ఉంటే..గుర్రం దౌడు తీస్తుంది. లేకుంటే నింపాదిగా నడుస్తుందన్నది సామెత. ఏ రాష్ట్రమైనా అభివృద్ధిలో పరుగు తీయాలంటే సమర్థుడైన నాయకుడు ఉండాలి. రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా చేసుకుని పాలన సాగిస్తే...ప్రజల తప్పకుండా ఆదరిస్తారు. వారినే అందలం ఎక్కిస్తారు. ఈ ఒక్క సూత్రంతో పాలన సాగిస్తే అటు రాష్ట్రాలు అభివృద్ధి చెందడంతో పాటు...ఇటు నాయకులు కూడా మంచి పేరు సంపాదించు కుంటారు. తెలంగాణ ఉద్యమంలో ప్రజలంతా నేతలను దౌడుయించారు. రాష్ట్ర విభజన తరవాత ఓ రకంగా చెప్పాలంటే రెండు తెలుగు రాష్ట్రాలు ఆగమయ్యాయి. గత పదేళ్లలో తెలంగాణను విధ్వంసం చేసిన ఘన చరిత్ర కెసిఆర్‌ది. ఎపిని గత ఐదేళ్లలో దివాళా తీయించిన ఘనుడు వైఎస్ జగన్. వీరిద్దరి కారణంగా ఉమ్మడి ఎపిలో లేని సమస్యలు, అప్పులు ఇరు తెలుగు రాష్ట్రాలకు అంటుకున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్వల్ప అప్పుల్లో ఉంటే ఇప్పుడు రమారమి 20 లక్షల కోట్ల అప్పుల్లో రెండు తెలుగు రాష్ట్రాలు ఉన్నాయి. అంటే విబజన వల్ల మంచి జరిగిందా లేక చెడు జరిగిందా అన్నది ఆలోచన చేయాలి. అప్పులు చేసిన రెండు కుటుంబాలు మాత్రమే బాగుపడ్డాయి. ఇకపోతే విభజనకు శ్రీకారం చుట్టిన నాటి యూపిఎ సర్కార్ విభజన సమస్యలపై స్పష్టత లేకుండా కాగితం చింపినట్లు చింపి పారేసింది.ఎవరి ఆస్తులు వారికి పంపి పెద్దతరహా లో పంచాయితీ చెప్పకుండా వదిలేసింది. ఈ క్రమంలో చర్చలు జరపాలని ఇరు రాష్ట్రాల సిఎంలు ముందుకు రావడం, అందుకు శనివారం హైదరాబాద్వ ఏదిక కావడం ఆహ్వానించదగ్గ పరిణామంగా చెప్పుకోవాలి. దీంతో పదేళ్లుగా నానుతన్న కొన్ని సమస్యలకయినా పరిష్కారం దక్కగలదు. ఇకపోతే విభజన వల్ల అటు జగన్ కుటుంబం, ఇటు కెసిఆర్ కుటుంబ, వారిని నమ్ముకున్న కొందరి కుటుంబాలు మాత్రమే బాగుపడ్డాయి. అప్పులు మాత్రం ప్రజల నెత్తిన పడ్డాయి. బిజెపి కూడా గత పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్నా సమస్యలను పరిష్కరించలేదు. అందుకు చొరవకూడా చూపలేదు. బిజెపి సమర్థతకు ఇది నిదర్శనంగా చూడాలి. హైదరాబాద్ నుంచి నిజామాబాద్, కరీంనగర్ వెళ్లే రహదారిలో ఉన్న ఆర్మీభూములను కొంత వదులుకుంటే ..రోడ్డు వేయడానికి కుదురుతుంది. గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి వాళ్లు ఇలాంటి చిన్న సమస్యలను కూడా పరిష్కరించలేని అసమర్థ నేతలుగా నిరూపించుకున్నారు. ఇకపోతే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగిన రెండు రాష్ట్రాల్లో కొత్త ప్రభుత్వాలు ఏర్పడిన,పదేళ్ల తర్వాత కూడా ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి గత ముఖ్య మంత్రులు ఏనాడూ చొరవచూపలేదు. కెసిఆర్, జగన్ మీటింగ్‌లు పెట్టుకున్నా సమస్యలపై చర్చించలేదు. పరస్పరం స్వార్థ ప్రయోజనాలు, ఆస్తులు కాపాడుకునేలా చర్చ చేశారు తప్ప , విభజన సమస్యలపై ఏనాడూ దృష్టి సారించలేదు. ఈ తరుణంలో ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో కొత్తగ ఆసిఎంలుగా బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు తమ స్థాయిలో సమావేశం కావాలని నిర్ణయించడం ఆహ్వానించదగ్గ పరిణామంగా చూడాలి. చర్చలు మొదలయితే..ఎక్కడో ఒక దగ్గర దానికి పరిష్కారం దక్క గలదు. ఒక్కసారి సమావేశంలోనే సమస్యలన్నీ పరిష్కారం కావాలనో,అవుతాయనో అశించడం కూడా సరికాదు. ఇలాంటి సమావేశాల ద్వారా మున్ముందు కొన్ని సమస్యలయినా పరిష్కారం కాగలవు. ఉదాహరణ కు భద్రాచలంను అనుకుని ఉన్న ఐదు గ్రామాల సమస్య కొలిక్కి రావచ్చు. చర్చల కోసం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవ తీసుకోవడం, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంసిద్ధత సిద్దంగా ఉండడంతో ఇరువురిలోనూ సమస్యల పరిష్కారానికి నిజాయితీ కనిపిస్తోంది. చంద్రబాబు సిఎం అయినప్పుడు కెసిఆర్ తెలంగాణలో సిఎంగా ఉండడంతో ఇరు రాష్ట్రాల మధ్య సమస్యలు కాదుకదా.. చంద్రబాబుపై కెసిఆర్‌కు ఓ రకమైన శతృత్వం ఉండేది. తాజాగా ఇరు ముఖ్యమంత్రుల మధ్య వ్యక్తిగత వైషమ్యాలు లేవు. ఉభయ తెలుగు రాష్ట్ర ప్రభుత్వాల మధ్యనే కాకుండా సోదరులైన ప్రజల మధ్య కూడా స్నేహ సంబంధాలు కొనసాగాలన్న ఆకాంక్ష కూడా ఉంది.



కాబట్టి పట్టువిడుపులతో ఇద్దరూ ప్రయత్నిస్తే ఈ ఒక్క సమావేశంలోనే అన్ని సమస్యలు పరిష్కారం కాకున్నా, మున్ముందు దారి ఏర్పడగలదు.ఎంతటి జటిల సమస్యలనైనా చర్చల ద్వారా పరిష్కారం చేసుకోవచ్చు. ఉమ్మడి సంస్థల విభజన, ఆస్తుల పంపకాలు, ఆర్థిక లావాదేవీలు, ఇతర అనేక అపరిష్కృత సమస్యలు ఉన్నా ఇవన్నీ ప్రభుత్వాల స్థాయిలో ఉన్నవి మాత్రమే. వీటిని చర్చించి, పట్టువిడుపులతో సాగితే సమస్యలకు పరిష్కారం లభించగలదు. అలాగే అంతర్ రాష్ట్ర జల వివాదాలు కూడా చర్చించుకుంటే ఇరు రాష్ట్రాల ప్రయోజనాలు నెరవేరుతాయి. గతంలో కేసీఆర్, జగన్మోహన్ రెడ్డి ఇరువురూ పలుమార్లు సమావేశ మైనా జల జగడాల గురించి గాని, ఇతర అపరిష్కృత సమస్యలు గాని చర్చ చేయలేదు. ప్రస్తుత ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి సమావేశం కావడం ద్వారా కృష్ణా, గోదావరి జలాల పంపిణీని ఓ స్థాయికి తీసుకుని రాగలరు. గత పదేళ్లుగా కేసీఆర్ అమలు జరిపిన భావోద్వేగ విధానాల ఫలితంగా జరిగిన నష్టం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గమనంలోకి తీసుకోవాలి. రాష్ట్ర విభజన చట్టం సెక్షన్ 89 మేరకు విచారణ చేపట్టిన బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు పదేళ్లు గడచిపోయినా ఇంతవరకు బయటికి రాలేదు. తిరిగి మరో ట్రిబ్యునల్ ఏర్పడింది. ఇది ఎంత కాలం తీసుకొంటుందో ఎవరూ చెప్పలేరు. అప్పటి వరకు అన్నదమ్ముల్లా ఉన్న తెలుగు మధ్య జలజగడాలు కొనసాగవలసిందేనా అన్నది ఆలోచించాలి. సమస్యలు పరిస్కారం కాకపోవడం వల్ల ఈ పదేళ్ల కాలంలో అటు దక్షిణ తెలంగాణ, ఇటు రాయలసీమ తీవ్రంగా నష్టపోయాయి. ఇరు రాష్ట్రాల మధ్య సయోధ్య లేకపోవడం వల్ల గోదావరి, కృష్ణా జలాలు సముద్రంలో వృధాగా కలిసి పోతున్నాయి. ఇవన్నీ కూడా పరిగణనలోకి తీసుకుని పరస్పరం ఇచ్చిపుచ్చు కునే ధోరణిలో సాగాలి. ఎవరు ఎక్కువ..ఎవరు తక్కువ అన్న చర్చ రాకుండా చూసుకోవాలి. మొత్తంగా ప్రజలకు మేలు జరగాలి. ఇరు రాష్ట్రాలు ఆర్థికంగా బలపడాలి. అప్పుడే విభజనకు అర్థం ఉంటుంది. ఇరు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధిలో పోటీ పడే అవకాశం వస్తుంది.

# కృష్ణా,గోదావరి జలాలపై అధ్యయనం చేయాలి

## వృధాగా సముద్రంలోకి నీరు వెళ్లకుండా చూడాలి

## అప్పుడూ ఇరు తెలుగు రాష్ట్రాలకు ప్రయజనం

విజయవాడ,జూలై5(ఆర్ఎన్ఎ): ఇరు తెలుగు రాష్ట్రాల మధ్య ప్రధానంగా పెండింగ్‌లో ఉన్న అతిపెద్ద సమస్యల జల వివాదం. జలాల పంపిణీపై స్పష్టత లేకుండా పోయింది. కేంద్రం కూడా నాన్చివేత ధోరణి అవలంబించింది. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యులన్ కూడా ఎటూ తేల్చలేదు. దీంతో రాయలసమీ, దక్షిణ తెలంగాణ రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతున్నాయి. కృష్ణా జలాల అంశంలో దక్షిణ తెలంగాణ, రాయలసీమ వాసుల పరిస్థితి దారుణంగా ఉంది. వర్షాలు బాగా పడి కృష్ణమ్మ పొంగుతున్నా వాటిని ఉపయోగించుకనే పరిస్థితి లేకుండా పోయింది. వృధా నీటిని సముద్రంలోకి పంపడం ద్వారా నోరెళ్లబెడుతున్నాము. జల జగడాలకు సంబంధించి ఇరువురు సిఎంలు ముందుగా ఈ అంశం పరిగణనలోకి తీసుకోవాలి. దక్షిణ తెలంగాణ ప్రాంతంలోనూ, రాయలసీమలోనూ పెండింగ్ ప్రాజెక్టులు గాని కొత్త ప్రాజెక్టులు గాని పట్టాలెక్కాలంటే ట్రిబ్యునల్ తీర్పులతో ఇప్పట్లో సాధ్యం కాదు, ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో రాజీపడి
వ్యవహరిస్తేనే అది సాధ్యమవుతుంది. వాస్తవంలో నీటి లభ్యత ఎంత అనేది ముందుగా అంచనాకు రావాలి. నీటి లభ్యత ఎక్కువగా ఉన్నపుడు లేక తక్కువగా ఉన్నపుడు ఆ మేరకు ఇరు రాష్ట్రాలుల వాడుకోవాలన్న ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలి. అప్పుడే గొంతెండిపోతున్న దక్షిణ తెలంగాణ ప్రాంత ప్రజలతో పాటు నిత్య క్షామపీడిత ప్రాంతమైన రాయలసీమకు నీటి సమస్య తీరగలదు. పాలమూరులో చేపట్టిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి నీటి కేటాయింపుల్లో బ్రేక్ పడింది. ఈ మధ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రిని కలిసినపుడు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కోరారు. నీటి కేటాయింపులు జరిగితే తప్ప ఆ ప్రాజెక్టు ముందుకు సాగదు. ఆంధ్రప్రదేశ్ సహకరిస్తే గాని ఇది సాధ్యం కాదు. మరోవైపు ఆంధప్రదేశ్‌కు చెందిన కెసి కెనాల్‌కు నీటి కేటాయింపులు ఉన్నాయి. 2.65 లక్షల ఎకరాల ఆయకట్టు గల ఈ పథకానికి కేవలం 1.25 టియంసిలు నీటి సామర్థ్యం గల సుంకేసుల బ్యారేజీ ఒక్కటే దిక్కు. 20 టియంసిల సామర్థ్యంతో గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మించాలంటే తెలంగాణ భూభాగం లో ముంపు వస్తుంది. తెలంగాణ అనుమతి ఇస్తేనే ముందుకు సాగుతుంది. రెండు రాష్ట్రాలకు ఉపకరించే సిద్దేశ్వరం అలుగు నిర్మాణం జరగాలన్నా తెలంగాణ ఆమోదం తప్పనిసరి. ఇలా పరస్పరం పీటముడి వేసుకున్న సమస్యలు ఇందులో ఉన్నాయి. శ్రీశైలం జలాశయానికి 2040 టియంసిల జలాలు వస్తే, 1330 టియంసిల నీళ్లు సముద్రం పాలయ్యాయి. రెండు రాష్ట్రాలు సఖ్యతగా ఉండివుంటే బచావత్ ట్రిబ్యునల్ తీర్పు మేరకు నికర జలాలు 811 టియంసిలు పోగా, క్యారీ ఓవర్ కింద అనుమతించిన 150 టియంసిలు శ్రీశైలం, సాగర్ జలాశయాల్లో నిల్వ చేసుకొని ఉండవచ్చు. అదే జరిగివుంటే 2024 వేసవిలో హైదరాబాద్



జంటనగరాల తాగునీటి కోసం సాగర్ నుండి ఎత్తిపోతలు తప్పేవి. ట్రిబ్యునల్ తీర్పు వచ్చే వరకు ఈ సంక్షోభం కొనసాగకుండా తెరదించవలసిన కర్తవ్యం ముఖ్యమంత్రులుగా చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి మీద ఉంది. రాజకీయ ప్రయోజనాలు విస్మరించి, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని చర్చలు జరితేనే ప్రయోజనం ఉంటుంది. బచావత్ ట్రిబ్యునల్ తీర్పుతో తెలంగాణకు అన్యాయం జరిగిందనే వాదన ఉంది. అయితే ఈ అన్యాయం బేసిన్‌లోని అన్ని రాష్ట్రాల మధ్య నీటి వాటాలు పంచినపుడు జరిగిందనే అంశం విస్మరించ కూడదు. రాయలసీమ వాసులు తమకూ అన్యాయం జరిగిందనే భావనతో ఉన్నారు. బచావత్ ట్రిబ్యునల్ కూడా 1969కి నిర్మింపబడిన లేక నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను ప్రాతిపదికగా తీసుకొని కృష్ణా జలాలను బేసిన్‌లోని అన్ని రాష్ట్రాల మధ్య పంపిణీ చేసింది. తదుపరి 2004లో వచ్చిన బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ కూడా బచావత్ ట్రిబ్యునల్ పంపిణీ చేసి, వినియోగంలో ఉన్న నీటి కేటాయింపుల జోలికి వెళ్లలేదు. ప్రస్తుతం విచారణ జరుపుతున్న బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ ఎలాంటి తీర్పు ఇస్తుందో తెలియదు. బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ మరొక 448 టియంసిల నికర మిగులు జలాలు బేసిన్ మొత్తం మీద ఉంటాయని అంచనా వేసింది. సుప్రీంకోర్టు స్టేతో ఉన్న బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు అమలుకు రావచ్చు. అదే జరిగితే కృష్ణలో మరొక 285 టియంసిల నీళ్లను ఎగువ రాష్ట్రాలు తన్నుకుపోతాయి. బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ కర్ణాటకకు ఏకంగా 170 టియంసిలు కేటాయించింది. పైగా ఆల్మట్టి ఎత్తు 525 మీటర్లకు పెంచుకొనే వెసులుబాటు కల్పించింది. అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు నికరంగా దక్కేది కేవలం 38 టియంసిలు మాత్రమే. కాగా విద్యుదుత్పత్తి పేర మహారాష్ట్ర పశ్చిమ కనుమల నుండి ఎంత నీరు సముద్రం పాలు చేస్తోందో గణాంకాలు లేవు. ఈ కారణంగా ముందుగా గోదావరి, కృష్ణా జలాలలను అవసరం మేరకు ఎలా ఉపయోగించుకోవాలన్నది ఆలోచన చేయాలి. దీనివల్ల ఇరు ప్రాంతాల ప్రజలకు మేలు జరగగలదు.


# బిజెపి కొత్త అధ్యక్షుడి కోసం కసరత్తు !

### కొలిక్కి రాని ఎంపిక వ్యవహారం
### ఎవరికి వారే తీవ్రంగా ప్రయత్నాలు

**హైదరాబాద్,జూలై5(అక్షరం న్యూస్):**
బీజేపీ మూల సిద్దాంతాలకు భిన్నంగా భారత రాజకీయాలకు అనుగుణంగా తీర్చిదిద్దడంలో మోడీ ద్వయం ఎప్పటికప్పుడు అవసరమైన ఎత్తులు వేస్తున్నారు. రాజకీయాలు చేస్తున్నారు. ప్రజలంతా బిజెపి వైపు ఆకర్శితులు అయ్యేలా చేసుకోగలుగుతున్నారు. ఈ క్రమంలో ప్రాంతీయ పార్టీలను తుడిచిపెట్టగలిగే సమర్థులను వెదుకుతున్నారు. పార్లమెంట్ ఎన్నికలు ముగియడంతో ఇప్పుడు తెలంగాణలో కొత్త అధ్యక్షుడి ఎంపిక జరగాల్సి ఉంది. ఎపిలో ఎంపిగా పురందేశ్వరి గెలుపొంది నందున ఆమెకు ఏదైనా కీలక పదవి అప్పగించే పరిస్థితి ఉందని అంటున్నారు. అలా జరిగితే ఇరు రాష్ట్రాలకు కొత్త అధ్యక్షుల అసవరం ఏర్పడుతుంది. లేకుంటే తెలంగాణకు మాత్రం నియామకం తప్పదు. తెలుగు రాష్ట్రాల్లో బిజెపి కొత్త అధ్యక్షుల నియామకం కేవలం ఆషామాషీగా చూడడం లేదు. బండి సంజయ్ అధ్యక్షుడిగా వచ్చిన తరవాతనే బిజెపి క్షేత్రస్థాయిలో వేళ్లూనుకుంది. ఇక్కడ పార్టీని బలోపేతం చేయడంలో బండి సంజయ్ పడ్డ కష్టం మరెవరూ గతంలో పడివుండరు. ఎపిలో సోము వీర్రాజు కూడా కొంత దూకుడు ప్రభావం కలసి వచ్చింది. ఈ ఇద్దరినీ మార్చాక ఇప్పుడు మళ్లీ కొత్తవారిని తీసుకోక తప్పడం లేదు. తెలంగాణలో కవితకు, కెసిఆర్ కుటుంబానికి వ్యతిరేకంగా బండి సంజయ్ తెగించి పోరాడాడు. ఎన్నికల సమయంలో పార్టీని బలోపేతం చేసిన వ్యక్తిని కాకుండా గతంలో పనిచేసిన కిషన్ రెడ్డిన నియమించడంలో ఔచిత్యం ఏమీ లేదు. కాంగ్రెస్‌ను అధికారంలోకి రాకుండా చూసేలా బిఆర్ఎస్, బిజెపిల మధ్య లోపాయకారి అవగాహన జరిగిందన్న ప్రచారం సాగింది. దేశంలో బీజేపీ పాలిత రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధిని చూసి.. తెలంగాణ ప్రజలు కూడా ఆ తరహా డబుల్ ఇంజన్ సర్కారును కోరుకుంటున్నారనే ప్రచారం బండి సంజయ్ బాగా ముందుకు తీసుకుని వెళ్లారు. గ్రామాల్లో కూడా కమలదళం జెండాలు ఎగిరాయి. బండిని తప్పించరని భావించినా అందుకు పూర్తి భిన్నంగా జరిగింది. ఎందుకిలా జరిగిందన్న తర్జనభర్జనల తరవాత కిషన్ రెడ్డి అధ్యక్షుడు అయ్యారు. ఆయన కేంద్రమంత్రి కావడంతో ఇప్పుడు మరోమారు కొత్త అధ్యక్షుడిని ఎంపిక చేయాల్సి ఉంది. అయితే బిజెపిలో పోటీ బాగా ఉంది. డికె అరుణ, దర్మపురి అర్వింద్, ఈటెల రాజేందర్, రఘునందన్ రావు, రామచంద్రరావు తదితరులంతా పోటీ పడుతున్నారు. రాజకీయాల్లో ఎవరి వ్యూహాలు వారివి. దేశంలో ఏ ప్రాంతీయ పార్టీనైనా చీల్చడమో, లొంగదీసుకోవడమో చేయగలిగిన శక్తి మోదీకి ఉన్నదని గత పరిణామాలు నిరూపిస్తున్నాయి. రాజకీయాల్లో ఏదైనా జరగవచ్చు. ఎందుకంటే దేశంలో మోడీ మార్క్ రాజకీయాలు చూస్తుంటే నిజమే కావచ్చన్న అభిప్రాయం కలగక మానదు. తెలంగాణలో 8 పార్లమెంట్ సీట్లు రావడం, బిఆర్ఎస్ క్రమంగా బలహీన పడడంతో ఇప్పుడు సమర్థుడైన వ్యక్తిని అధ్యక్షుడిని చేయాల్సి ఉంది. అందుకే బిజెపి ఆచాఇతూచి అడుగులు వేస్తోంది.

# తెలంగాణ శాసనమండలి ఉనికికి ప్రమాదం

### మండలిలో కనీసం సీట్లు 40 ఉండాలి
### మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్




**హైదరాబాద్,జూలై5(అక్షరం న్యూస్):**
తెలంగణ శాసనమండలి ఉనికి ప్రమాదంలో పడిందని మాజీ ఎంపీ బోయిన్‌లపల్లి వినోద్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. శాసన మండలి పూర్తిగా రద్దు అయ్యే ప్రమాదం ఉంది అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడారు.
రాజ్యాంగంలోని ఆర్టికల్ 171 పకారం శాసన మండలిలో కనీసం సీట్లు 40 ఉండాలని, అంత కంటే తక్కువ ఉండకూడదన్నారు. శాసనసభ సీట్లలో మూడో వంతు కౌన్సిల్ సభ్యులు ఉండాలన్నారు. కేంద్రం ప్రభుత్వం గత టర్మ్‌లో చేసిన రాజ్యాంగ సవరణతో ప్రస్తుతం శాసన మండలి ఉనికి ప్రమాదంలో పడిందన్నారు. ఆంగ్లో ఇండియన్ ఎమ్మెల్యేను తొలగించిందని, దీంతో తెలంగాణ అసెంబ్లీలో శాసనసభ్యుల సంఖ్య 119కి తగ్గిందన్నారు. గత అసెంబ్లీ టర్మ్ ముగిసే వరకు ఆంగ్లో ఇండియన్ పదవీ కాలం ఉందని, దీంతో గత అసెంబ్లీ సమయం ముగిసే వరకు ఎలాంటి ముప్పు రాలేదని వినోద్ కుమార్ తెలిపారు. కానీ కేంద్రం చేసిన రాజ్యంగ సవరణ కొత్త అసెంబ్లీ నుంచి అమల్లోకి వచ్చిందని, ఇప్పుడు ఆంగ్లో ఇండియన్ సభ్యుడు అసెంబ్లీలో లేరని దీంతో ఎమ్మెల్యేల సంఖ్య 119 మాత్రేనని, దాని ప్రకారం రాజ్యాంగ నిబంధనలు 1/3 కౌన్సిల్ సభ్యుల సంఖ్య 39కి పడిపోయిందన్నారు. రాజ్యాంగం ప్రకారం కనీసం 40 మంది సభ్యులు ఉండాలనే నిబంధన ఉల్లఘించినట్లుగా అవుతుందన్నారు. దీనిపై ఎవరైనా కోర్టు వెళితే వెంటనే మండలి రద్దు అయ్యే అవకాశం ఉందన్నారు. తెలంగాణ శాసన మండలి కొనసాగాలి అంటే అసెంబ్లీ స్థానాల సంఖ్య పెరగాలని, చంద్రబాబు పస్తుతం కేంద్రంలో కీలకంగా ఉన్నారని, శనివారం నాటి ఇద్దరు సీఎంలు కలిసి అసెంబ్లీ సీట్ల సంఖ్య పెంపుకు కృషి చేయాలని ఆయన సూచించారు. విభజన చట్టం 26 సెక్షన్ ప్రకారం తెలంగాణలో 153కు, ఏపీలో 225కు అసెంబ్లీ సీట్లను పెంచాల్సి ఉందన్నారు. గతంలో అసెంబ్లీ సీట్లను పూనర్విభజన చేయాలని కోరినా కేంద్రం స్పందించలేదని, కుంటి సాకులు చూపిందన్నారు. కానీ జమ్ము కశ్మీర్ లో అసెంబ్లీ సీట్లను పెంచుకున్నారని,
కేంద్రానికి ఇష్టం ఉంటే సీట్లను పెంచుకుంటున్నారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి చంద్రబాబుతో మాట్లాడి విభజన చట్టంలో పేర్కొన్న విభజన చట్టంలో పేర్కొన్న విధంగా అసెంబ్లీ సీట్ల సంఖ్య పెరిగే విధంగా చూసి తెలంగాణ మండలి కొనసాగే విధంగా చూడాలన్నారు. శాసనమండలి అవసరమమని, పార్లమెంట్‌లో బిల్లు వచ్చిననాడు తాను సుదీర్ఘంగా ప్రసంగించానని ఆయన గుర్తు చేశారు. శాసనమండలిని కొనసాగించడానికి ప్రయత్నం చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి మాజీ ఎంపీ వినోద్ కుమార్ సూచించారు.

# ఇప్పటికే డబుల్ సిక్సర్ కొట్టాం..

## మరో సిక్సర్ రేవంత్ కొడతారు
## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్,జూలై5(అక్షరం న్యూస్):**
ఇప్పటికే డబుల్ సిక్సర్ కొట్టామని.. మరో సిక్సర్ సీఎం రేవంత్ రెడ్డి కొడతారని తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శుక్రవారం అన్నారు. గత రాత్రి ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు కాంగ్రెస్ కండువా కప్పుకున్న నేపథ్యంలో ఆది శ్రీనివాస్ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం హాస్యాస్పదం అని వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. అసలు తెలంగాణలో ఫిరాయింపులను మొదలుపెట్టింది ఎవరో అందరికీ తెలుసని అన్నారు. మీరు ఫిరాయింపులను ప్రోత్సాహించినప్పుడు మీ సోయి ఎటుపోయిందని బీఆర్ఎస్ నేతలపై ఫైర్ అయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన ఫామ్ హౌజ్‌కే పరిమితమైన కేసీఆర్.. ఇప్పుడు కహానీలు చెప్తున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీలో ఉండలేకనే ఇప్పటికే ఆరుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారని.. గత రాత్రి ఆరుగురు ఎమ్మెల్సీలు హస్తం గూటికి చేరుకున్నారని.. డబుల్ సిక్సర్ కొట్టామని అన్నారు. మరో సిక్సర్ సీఎం రేవంత్ రెడ్డి కొట్టడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కేసీఆర్ మీద నమ్మకం లేకనే ఆ పార్టీ నేతలు కాంగ్రెస్‌లో చేరుతున్నారని అన్నారు ఆది శ్రీనివాస్.రైతు రుణమాఫీపై బీరాలు పలికిన హరీష్ రావు రాజీనామాకు సిద్ధంగా ఉండాలని చెప్పారు. ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తామని స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేయడానికి రెడీగా ఉండాలన్నారాయన.


ఏకకాలంలో రూ.31 కోట్లతో రుణమాఫీ చేస్తామని.. ఆ ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. అసలు హరీష్ రావుని మంత్రిని చేసింది కాంగ్రెస్ పార్టీయే అని గుర్తు చేశారు ఆది శ్రీనివాస్.

# ప్రజల తరపున పోరాడటం నేను చేస్తే తప్పా

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆవేదన

**హైదరాబాద్,జూలై5(అక్షరం న్యూస్):**
అధికారులు ప్రోటోకాల్ ఉల్లంఘనలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు, కాంగ్రెస్ నేతలు తమ తమ నియోజకవర్గాల్లో తమ అధికారిక పనుల్లో జోక్యం చేసుకుంటున్నారని ఆరోపించారు. వారు స్పీకర్ గడ్డం ప్రసాద్ ముందు బాధ్యులైన అధికారులపై ప్రివిలేజ్ మోషన్ దాఖలు చేయాలని ప్రయత్నించారు , కాని వారి ఫోన్ కాల్‌లకు వారు స్పందించిన తర్వాత వారు తిరిగి వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ.. .స్పీకర్ ను కలవడానికి అసెంబ్లీకి వచ్చామని, స్పీకరు అపాయింట్ మెంట్ తీసుకునే వచ్చామని తెలిపారు. ఎందుకనో స్పీకరు మాకు టైం యిచ్చి అందుబాటులోకి రాలేదని, మా నియోజక వర్గాల్లో ప్రోటో కాల్ ఉల్లంఘనలు జరుగుతున్నాయన్నారు ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి. కాంగ్రెస్ నేతల పెత్తనం నడుస్తోందని, ప్రొటో కాల్ ఉల్లంఘనలకు పాల్పడుతున్న అధికారుల పై ప్రివిలేజి మోషన్ ఇవ్వడానికి స్పీకర్ ను కలవాలనుకున్నామన్నారు. స్పీకర్ మళ్ళీ ఎపుడు టైమ్ ఇస్తే అపుడు కలిసి ప్రివిలేజి మోషన్ ఇస్తామన్నారు. అంనతరం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. స్పీకర్ మాకు ఉదయం 11 గంటలకు టైం ఇచ్చారని, ఒంటి గంట దాకా స్పీకర్ కోసం ఎదురు చూశామన్నారు పాడి కౌశిక్ రెడ్డి. ఎన్ని సార్లు ఫోన్ చేసినా స్పీకర్ అందుబాటు లోకి రాలేదని, కరీంనగర్ జిల్లాల్లో అధికారులు యథేచ్ఛగా ప్రోటో కాల్ ఉల్లంఘనలకు పాల్పడుతున్నారని, నేను విద్యా శాఖ పై రివ్యూ మీటింగ్ పెడితే నా పై క్రిమినల్ కేసు పెట్టారన్నారు. కరీంనగర్ డీఈవో, జడ్పీసీఈవోపై ప్రివిలేజి మోషన్ ఇవ్వడానికి స్పీకర్ ను కలవాలని అనుకున్నానని, డీఈవో ను సస్పెండ్ చేయించే దాకా నిద్రపోను అని కౌశిక్ రెడ్డి తెలిపారు. జడ్పీసీఈవో పై చర్యలు తీసుకునే దాకా నిద్రపోనని, ప్రజల తరపున పోరాడటం నేను చేసిన తప్పా అని యనా అన్నారు. రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారని, చట్టం ముందు అందరూ సమానమే అన్నారు కౌశిక్ రెడ్డి. కోర్టు మొట్టి కాయలు వేసినా కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి రావడం లేదు.. అధికారుల తీరు వల్ల కల్యాణ లక్ష్మి చెక్కులు బౌన్స్ అవుతున్నాయి.. సీఎం రేవంత్ రెడ్డి ప్రోటో కాల్ ఉల్లంఘనలపై స్పందించాలి. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు ఎక్కడ పోయాయి.. నా మీద కేసులు పెడితే



భయపడే వాడిని కాదు.. నేను జైలుకు పోవడానికి కూడా సిద్దమే.. సీఎం కాన్వాయ్ కు కూడా అడ్డం పడతా.. కచ్చితంగా ప్రివిలెజి మోషన్ ప్రవేశ పెడతా.. అని కౌశిక్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే డాక్టర్ కె .సంజయ్ మాట్లాడుతూ.. విప్ ఆది శ్రీనివాస్ సీఎం కేసీఆర్ మీద చేసిన వ్యాఖ్యలు ఖండిస్తున్నానన్నారు. .కేసీఆర్ ను తిడితే గొప్ప నాయకుడు కాలేవు ఆది శ్రీనివాస్ అని ఆయన అన్నారు. అధికారం ఉందని విర్ర వీగొద్దని, కేసీఆర్ ఉద్యమం చేసినపుడు ఆది శ్రీనివాస్ ఎక్కడున్నారన్నారు. కేసీఆర్ ను తిట్టి రేవంత్ మెప్పు పొందలేరని, వరద కాలువ సమస్యలు ఉన్నాయి..వాటి గురించి ముందు పట్టించుకోండన్నారు.

# పాకిస్థాన్‌లో మరో ఉగ్రవాది హతం

లాహోర్,జూలై5: పాకిస్థాన్‌లో మరో ఉగ్రవాది హతమయ్యాడు. 1981లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ (ఐఏ) విమానాన్ని హైజాక్ చేసిన వాంటెడ్ టెర్రరిస్ట్ గజిందర్ సింగ్ (74) మరణించాడు. పాకిస్థాన్‌లోని ఓ ఆసుపత్రిలో గుండెపోటుతో ఆయన మరణించినట్లు సమాచారం. గజిందర్ సింగ్ ఒక పేరుమోసిన ఉగ్రవాది, అతను ఖలిస్తాన్ అనుకూల సంస్థ "దాల్ ఖల్సా" సహ వ్యవస్థాపకుడు. 1981లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం ఐసీ-423 హైజాక్‌లో ప్రధాన కుట్రదారుల్లో ఇతను ఒకడు. శ్రీనగర్ నుంచి ఢిల్లీకి వెళుతున్న విమానం హైజాక్‌కు గురై పాకిస్థాన్‌లోని లాహోర్‌కు దారి మళ్లించారు. కాగా.. గజిందర్ మరణ వార్తను కుమార్తె బిక్రమ్‌జిత్ కౌర్ ధృవీకరించినట్లు దాల్ ఖల్సా ప్రతినిధి పరమ్‌జిత్ సింగ్ మాండ్ తెలిపారు. ఆమె కుమార్తె తన భర్త మరియు ఇద్దరు పిల్లలతో యూకే (%ఖఖ%) లో నివసిస్తుంది. గజిందర్ భార్య మంజీత్ కౌర్ 2019 జనవరిలో జర్మనీలో మరణించారు. ఛాందసవాద సంస్థ దాల్ ఖల్సా సహ వ్యవస్థాపకుడు గజిందర్ 2002లో 20 మంది మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టుల జాబితాలో చేరారు. 1981 సెప్టెంబర్ 29న 111 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బందితో వెళ్తున్న ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని హైజాక్ చేసి లాహోర్‌లో బలవంతంగా ల్యాండ్ చేసిన ఐదుగురిలో ఇతను కూడా ఉన్నాడు. ఆ సమయంలో జర్నైల్ సింగ్ భింద్రన్‌వాలేతో పాటు పలువురు ఖలిస్థానీ తీవ్రవాదులను విడుదల చేయాలని గజిందర్ సింగ్ డిమాండ్ చేశారు.ఈ హైజాకింగ్ సమయంలో గజిందర్ సింగ్.. అతని తోటి ఉగ్రవాదులు ప్రయాణీకులను బందీలుగా పట్టుకున్నారు. భారత ప్రభుత్వం నుండి తమ సహచరులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటన తర్వాత.. గజిందర్ సింగ్, అతని సహచరులను పాకిస్తాన్‌లో అరెస్టు చేసి జైలు శిక్ష విధించారు. అమాయక ప్రజల ప్రాణాలకు ముప్పు తెచ్చి దేశ భద్రతకు సవాలు విసిరిన ప్రమాదకరమైన ఉగ్రవాదిగా గజిందర్ సింగ్ పేరు భారత చరిత్రలో నమోదైంది. ఈ హైజాక్ ఘటనలో తేజిందర్ పాల్ సింగ్, సత్నామ్ సింగ్ పవోంటా సాహిబ్, దల్బీర్ సింగ్ మరియు కరణ్ సింగ్ అనే ఇతర ఉగ్రవాదులు కూడా ఉన్నారు. వారిని 1981 సెప్టెంబరు 30న పాకిస్తాన్ ఏజెన్సీలు అరెస్టు చేశాయి. లాహోర్‌లోని ప్రత్యేక న్యాయస్థానం విచారించి 14 సంవత్సరాల జైలు శిక్ష విధించింది. 1994 అక్టోబరు 31న వారికి శిక్షాకాలం పూర్తయింది. గజిందర్ సింగ్ 1996 లో జర్మనీకి వెళ్లాడు. అయితే భారత్ అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఆ దేశంలోకి ప్రవేశించడానికి అనుమతించలేదని తెలిసింది. మళ్లీ తిరిగి పాకిస్థాన్‌కు వెళ్లిపోయాడు. అప్పటి నుంచి అతడి ఆచూకీ తెలియలేదు. 2022 సెప్టెంబర్?లో పాకిస్తాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లోని హసన్ అబ్దాల్‌లోని గురుద్వారా పంజా సాహిబ్ ముందు నిలబడి ఉన్న ఫొటోను తన ఫేస్‌బుక్ పేజీలో పోస్ట్ చేశాడు. ఆ తర్వాత.. అతని ఆచూకీ కనుగొనలేదు.

# హైదరాబాద్ శివారులో పార్థీ గ్యాంగ్ పట్టివేత

## పోలీసులపై దాడికి తెగించగా కాల్పులు

**హైదరాబాద్,జూలై5(అక్షరం న్యూస్):**
దోపిడీలకు పాల్పడుతున్న పార్థి గ్యాంగ్‌ను తెలంగాణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో గాల్లోకి కాల్పులు జరిపారు. హైదరాబాద్ శివారు పెద్ద అంబర్‌పేట సమీపంలో ఔటర్ రింగురోడ్డు వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఇటీవల జాతీయ రహదారిపై పార్కింగ్ వాహనాలే లక్ష్యంగా వరుస చోరీలు జరుగుతున్నాయి. దీంతో నల్గొండ పోలీసులు అప్రమత్తమై నిఘా పెట్టారు. ఆ జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. శుక్రవారం తెల్లవారుజామున పెట్రోలింగ్ పోలీసులు దొంగల ముఠాను గుర్తించి వెంబడించారు. ఈ క్రమంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలోకి వచ్చాక ఇక్కడి పోలీసులను అప్రమత్తం చేశారు. దొంగలను పట్టుకునేం దుకు రాచకొండ, నల్గొండ పోలీసులు సంయుక్తంగా యత్నించారు. పెద్దఅంబర్‌పేట సమీపంలోని ఓఆర్ఆర్ వద్దకు వచ్చేసరికి వారిని అదుపులోకి తీసుకున్నారు. నిందితులు కత్తులతో ఎదురుదాడి చేయడంతో పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. అనంతరం వారిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.
దోపిడీలకు పాల్పడుతున్న ముఠాను పట్టుకునే క్రమంలో పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన హైదరాబాద్ శివారు పెద్ద అంబర్ పేట ఓఆర్‌ఆర్ వద్ద శుక్రవారం జరిగింది. మహారాష్ట్రకు చెందిన పార్థి గ్యాంగ్ నగర శివారు ప్రాంతాలు, ఒంటరిగా ఉన్న ఇళ్లను టార్గెట్ చేసి దోపిడీలకు పాల్పడ్డారు. నల్గొండ సీసీఎస్ పోలీసులు వీరిపై నిఘా ఉంచి వీరిని పట్టుకునేందుకు యత్నించారు. ఇదే క్రమంలో పక్కా సమాచారంతో వారిని గుర్తించి పట్టుకునేందుకు ఛేజ్ చేస్తుండగా.. దుండగులు పోలీసులపై కత్తులతో దాడికి తెగబడ్డారు. ఈ క్రమంలో వారిని కట్టడి చేసేందుకు పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. అనంతరం నలుగురు గ్యాంగ్ సభ్యుల ముఠాను అదుపులోకి తీసుకుని నల్గొండకు తరలించారు. దీనిపై విచారణ చేస్తున్నామని.. త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఎస్పీ తెలిపారు.

# వెయిటింగ్ కష్టాలకు స్వస్తి పలకనున్న రైల్వేశాఖ

## సాధారణ కోచ్ సంఖ్య పెంచే ఆలోచనలో కేంద్రం

న్యూఢిల్లీ,జూలై5: పండుగల సమయంలో రైళ్లలో టిక్కెట్లు దొరకడమే పెద్ద సమస్యగా మారింది. కొన్ని వారాలకు ముందుగానే టికెట్ బుక్ చేసుకున్నా..నిరీక్షణ తప్పదు. అయితే రానున్న రెండేళ్లలో టిక్కెట్ల వెయిటింగ్ కష్టాలకు స్వస్తి పలకాలని రైల్వేశాఖ ప్లాన్ చేసింది. ఇక ప్రయాణికులు కొన్ని రోజులు మందుగా టికెట్ బుక్ చేసుకున్నా.. సీట్ దొరికే అవకాశం రానుంది. ఎలా అనుకుంటున్నారా..? రైల్వే శాఖ ప్రయాణికులకు గుడ్ న్యూస్ చెప్పింది. 2024-25 మరియు 2025-26 సంవత్సరాల్లో 10,000 నాన్-ఏసీ కోచ్‌లను తయారు చేయాలని మంత్రిత్వ శాఖ యోచిస్తోంది. దాని నెట్‌వర్క్‌లో సామాన్యుల పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి.. ప్రయాణికుల సౌకర్యాన్ని మెరుగుపరచడానికి ఈ నిర్ణయం తీసుకుంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 4,485 నాన్-ఏసీ కోచ్‌లను, 2025-26లో మరో 5,444 కోచ్‌లను ప్రవేశపెడతామని మంత్రిత్వ శాఖ ఉత్పత్తిని పెంచే ప్రణాళికను వెల్లడిస్తూ ఓ సీనియర్ అధికారి తెలిపారు. అదనంగా.. రైల్వే తన రోలింగ్ స్టాక్ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచడానికి 5,300 కంటే ఎక్కువ సాధారణ కోచ్‌లను ప్రవేశపెట్టాలని యోచిస్తున్నట్లు వెల్లడించారు.ఈ ప్రతిష్టాత్మక ప్రణాళిక గురించి ఆయన మాట్లాడుతూ.. "భారతీయ రైల్వే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2,605 సాధారణ కోచ్‌లను తయారు చేసేందుకు సిద్ధమవుతోంది. ఇందులో ప్రయాణికుల సౌకర్యాలను మెరుగుపరచడానికి రూపొందించిన ప్రత్యేక అమృత్ భారత్ జనరల్ కోచ్‌లు కూడా ఉన్నాయి. నాన్-ఏసీ స్లీపర్ కోచ్‌లు, ఎస్ఎల్ఆర్ (సిట్టింగ్-కమ్-లగేజ్ రేక్) కోచ్‌లు, అమృత్ భారత్ కోచ్‌లు, హై కెపాసిటీ పార్శిల్ వ్యాన్‌లు, ప్యాంట్రీ కోచ్ లు కూడా తయారు చేస్తారు. భారతీయ రైల్వే కూడా 2025-26లో 2,710 కొత్త జనరల్ కోచ్‌లను ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేసింది. అమృత్ భారత్ జనరల్ కోచ్‌లు అధునాతన ఫీచర్లతో ప్రారంభిస్తారు. ఇందులో 1,910 నాన్ ఏసీ స్లీపర్ కోచ్‌లు, 514 సీటింగ్ కమ్ లగేజ్ ర్యాక్ కోచ్‌లను కూడా



ప్రారంభించనున్నారు. నిరీక్షణ టిక్కెట్ల సమస్యకు ముగింపు పలకడమే రైల్వే లక్ష్యం. అందుకోసం వేలాది కొత్త కోచ్‌లను తయారు చేస్తున్నాం." అని పేర్కొన్నారు.

# రేవంత్ సర్కార్ వ్యూహాత్మక నిర్ణయం

## బీఆర్ఎస్ ను బలహీనపరుస్తున్న కాంగ్రెస్
## డైలమాలో పడ్డ బీఆర్ఎస్ పార్టీ క్యాడర్
## ఆరుగురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్‌లో చేరికతో విస్మయం

**హైదరాబాద్,జూలై5(అక్షరం న్యూస్):**
అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలనాటికి ఎమ్మెల్యేల బలం పెంచుకునేందుకు రేవంత్ సర్కార్ వ్యూహాత్మకంగా పథకాలు రచిస్తోంది. అందులో భాగంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకుంటూ బీఆర్ఎస్ ను మానసికంగా బలహీనంగా మార్చేస్తోంది. కనీసం ఆ పార్టీ నుంచి ఎవరెవరు కాంగ్రెస్ లో చేరుతున్నారో కూడా తెలియనీయకుండా..లీకులకు బ్రేకులు వేసి మరీ చేర్చుకుంటోంది. సొంత పార్టీ నేతలే ఒకరిని ఒకరు అనుమానాస్పదంగా చూసుకునే పరిస్థితి ఏర్పడింది బీఆర్ఎస్ కు. అసలేం జరుగుతోందో తెలియని డైలమాలో ఉంది ఆ పార్టీ క్యాడర్ మొత్తం. ఇలాంటి పరిస్థితిలో బీఆర్?ఎస్?కు మరో భారీ దెబ్బ తగిలింది. గురువారం అర్ధరాత్రి ఆ పార్టీకి చెందిన ఆరుగురు ఎమ్మెల్సీలు ఒకేసారి కాంగ్రెస్‌లో చేరడం సంచలనం రేపింది. ఎక్కడా కూడా హడావుడి లేకుండా, ఎలాంటి ముందస్తు ఊహాగానాలకు తావివ్వకుండా ఎమ్మెల్సీల చేరిక జరిగింది. అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో వారంతా కాంగ్రెస్ కండువాలు కప్పుకొన్నారు. ఆ సమయంలో సీఎం రేవంత్?తో పాటు రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి దీపాదాసు మున్షీ, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డిలు ఉన్నారు.
ఇకపై కంటిన్యూగా జాయినింగ్స్ ఉంటాయని టీపీసీసీకి చెందిన నేతలు చెబుతున్నారు.. తమ టార్గెట్ 25 మంది ఎమ్మెల్యేలని, ఇప్పటికే ఆరుగురు చేరగా, త్వరలో మిగతా వారంతా చేరుతారని చెప్పారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేలతో కలుపుకుంటే ప్రస్తుతం అధికార పార్టీ సభ్యుల సంఖ్య 71కి చేరుకుంది. కాగా తెలంగాణ శాసన మండలిలో కూడా ఆధిక్యం కోసం కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది. శాసన మండలిలో మొత్తం సభ్యుల సంఖ్య 40. ప్రస్తుతం 2 సీట్లు ఖాళీగా ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు ఆరుగురు మాత్రమే సభ్యులు న్నారు. తాజాగా ఆరుగురు సభ్యులు చేరడంతో వారి బలం 12కు చేరింది. వామపక్ష ఎమ్మెల్సీ మద్దతుతో కలిపితే 13కు చేరుతుంది. కాంగ్రెస్ పార్టీకి మరో ఐదారు సీట్లు ఉంటే మండలిలో కూడా మెజారిటీ దక్కుతుంది. ప్రస్తుతం తెలంగాణ మండలిలో బీజేపీకి ఇద్దరు సభ్యులు ఉన్నారు. కీలక బిల్లులను నెగ్గించుకునే రేవంత్ ప్రభుత్వం ఇబ్బందులు లేకుండా ముందుకు సాగే వీలుంటుంది. బీఆర్?ఎస్? ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, భాను ప్రసాద్, దండె విఠల్, ఎం.ఎస్ ప్రభాకర్, యెగ్గె మల్లేశం, బుగ్గారపు దయానంద్ పార్టీ మారారు. గురువారం సాయంత్రం హైదరాబాద్‌లోని ఓ హొటల్ సమావేశమైన వారు రాత్రి 12 గంటల సమయంలో జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్‌రెడ్డి నివాసానికి చేరుకున్నారు. ముఖ్యమంత్రి హస్తిన పర్యటన ముగించుకుని ఇంటికి చేరుకోగానే వారు పార్టీలో చేరారు. సీఎం ఢిల్లీ నుంచి వచ్చిన నిమిషాల్లోనే చేరికల కార్యక్రమం చకచకా పూర్తవడం గమనార్హం. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా కాంగ్రెస్‌లో చేరబోతున్నారని గత కొన్ని రోజుల నుంచి పొలిటికల్ వర్గాల్లో విస్తృతంగా చర్చ జరుగుతున్నది. ఫలానా ఎమ్మెల్యే కాంగ్రెస్‌లోకి వెళ్తున్నారంటూ మీడియా సర్కిళ్లలోనూ డిస్కషన్స్ జరుగుతూనే ఉన్నాయి. కానీ పార్టీ తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్తలతో ఎవరు, ఎప్పుడు పార్టీ చేంజ్ అవుతున్నారనే విష యం ఇటు పబ్లిక్‌తో పాటు పార్టీ నేతలకూ తెలియ డం లేదు. సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాలు ప్రతిపక్ష పార్టీలకు చిక్కకుండా అమలవుతున్నాయని కాం గ్రెస్ పార్టీ నేతలు సంతోష పడుతున్నారు. తాను పార్టీ మారడం లేదని స్వయంగా ప్రెస్ మీట్ పెట్టి చెప్పిన దానం నాగేందర్.. ఆ మరుసటి రోజే కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచిన తాను కార్యకర్తల మనోభావాలు దెబ్బతీయనని చెప్తూనే భద్రాచలం ఎమ్మెల్యే కాంగ్రెస్ గూటికి చేరారు. తాము పార్టీ మారే ప్రసక్తే లేదని స్ట్రాంగ్ గా చెప్పిన పోచారం శ్రీనివాసరెడ్డి సైతం కాంగ్రెస్ కండుమా మార్చుకున్నారు. ఇలా మొదటినుంచి తాము పార్టీ మారమని చెబుతూనే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడంతో బీఆర్ఎస్ పార్టీలో ఎవరిని నమ్మాలో.. ఎవరిని నమ్మకూడదో.. తెలియడం లేదు.

# 37.5 కోట్ల భారతీయ కస్టమర్ల డాటా హ్యాక్

## డేటా ఉల్లంఘన ఆరోపణలపై దర్యాప్తు చేస్తామన్న ఎయిర్‌టెల్

న్యూఢిల్లీ,జూలై5: భారతదేశంలోని టాప్ టెలికాం కంపెనీల్లో ఒకటిగా పరిగణించబడుతున్న ఎయిర్‌టెల్ ప్రస్తుతం వార్తల్లో నిలిచింది. ఇటీవల రీఛార్జ్ ప్లాన్ లను పెంచిన సంగతి తెలసిందే. కానీ ప్రస్తుతం కంపెనీకి చెందిన 37 కోట్ల మందికి పైగా వినియోగదారుల డేటాను తాను దొంగిలించానని ఓ హ్యాకర్ పేర్కొన్నాడు. కస్టమర్ల వ్యక్తిగత వివరాలను ప్రముఖ హ్యాకింగ్ ఫోరమ్‌లో విక్రయానికి ఉంచుతున్నట్లు ఓ హ్యాకర్ తాజాగా ప్రకటించాడు. దీంతో ఒక్కసారిగా వినియోగదారులు కంగారు పడ్డారు. ఇది భారతదేశంలో ఆందోళన కలిగించే అంశంగా మారింది. తాజాగా ఈ ప్రకటనపై ఎయిర్‌టెల్ స్పందించింది.ఎయిర్‌టెల్ ఇండియా డేటా ఉల్లంఘన ఆరోపణలపై స్పందిస్తూ.. తాము క్షుణ్ణంగా దర్యాప్తు చేశామని, ఎయిర్‌టెల్ సిస్టమ్‌ల నుంచి ఎటువంటి ఉల్లంఘన జరగలేదని నిర్ధారిస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది. డార్క్ వెబ్ ఇన్‌ఫార్మర్ ద్వారా వెలువడిన తప్పుడు డేటా ఉల్లంఘనగా దీన్ని అభివర్ణించింది. దీంతో ఎయిర్ టెల్ యూజర్లు ఊపిరిపీల్చుకుంటున్నారు. అయితే అంతకు ముందు డార్క్ వెబ్‌లో ఓ పోస్ట్ ప్రకారం, '%ఇవఖ్గవఅ%' అనే మారుపేరుతో హ్యాకర్ 37.5 కోట్ల మంది ఎయిర్‌టెల్ ఇండియా కస్టమర్ల మొబైల్ నంబర్, పుట్టిన తేదీ, తండ్రి పేరు, ఆధార్ ఐడీ, ఇమెయిల్ ఐడీ, ఇతర వివరాలతో కూడిన డేటాబేస్‌ను విక్రయానికి ప్రయత్నించాడు. క్రిప్టోకరెన్సీలో చెల్లించాల్సిన దీనికి 41 లక్షల రేటు పెట్టాడు. దీంతో కస్టమర్లు కంగారు పడ్డారు. స్పందించిన టెలికాం కంపెనీ తప్పుడు సమాచారాన్ని అందిస్తున్నాడని..ప్రకటించింది.

# సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కరీంనగర్‌లో నిరసనలు

కరీంనగర్,జూలై5: సింగరేణి బొగ్గు క్షేత్రాల వేలానికి నిరసనగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల వద్ద వామపక్షాలు నిరసన ప్రదర్శనలు నిర్వహించాయి . సిపిఐ, సిపిఐ (ఎం), సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యకర్తలు నిరసనలో పాల్గొని సింగరేణి బొగ్గు గనుల ప్రైవేటీకరణకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పెద్దపల్లిలో శుక్రవారం తెల్లవారుజామున సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యకర్తలను రామగుండం , ఎన్టీపీసీ పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు . కరీంనగర్‌లో జరిగిన నిరసన కార్యక్రమంలో సీపీఐ జాతీయ నాయకుడు చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. బొగ్గు బ్లాకులను వేలం వేసి సింగరేణిని ప్రైవేటీకరించేందుకు ప్రయత్నిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని తప్పుబట్టారు. ఎస్‌సిసిఎల్‌ను ప్రైవేటీకరించే ప్రసక్తే లేదని ప్రధాని నరేంద్ర మోడీ గోదావరిఖని పర్యటనలో స్పష్టం చేశారు. అయితే, ఆయన ఇచ్చిన మాటకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. సింగరేణిలో రెగ్యులర్, కాంట్రాక్టు కార్మికులు సహా దాదాపు 1.25 లక్షల మంది కార్మికులు ఉపాధి పొందుతున్నారని, సింగరేణి తెలంగాణకు జీవనాడి అని, సంస్థను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను సీపీఐ నేతలు నొక్కి చెప్పారు. సింగరేణి ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు తెలంగాణ బిడ్డ (తెలంగాణ బిడ్డ) అని చెప్పుకుంటున్న కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి కిషన్‌రెడ్డి చొరవ తీసుకోవాలని కోరారు.

# టూరిస్ట్‌లను ఆకర్షించే విధంగా నల్లమల అభివృద్ధి

## పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



అచ్చంపేట,జూలై5: దేశంలోని టూరిస్ట్‌లను ఆకర్షించే విధంగా నల్లమల అడవులను అభివృద్ధి చేస్తామని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నల్లమలలోని పర్యాటక ప్రాంతాలను గుర్తించేందుకు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, మంత్రి దామోదర్ రాజనర్సింహ తో కలిసి కృష్ణారావు ఇవాళ అచ్చంపేట నుంచి బయలుదేరారు. ముందుగా మంత్రులు, ఎమ్మెల్యేలు ఉమామహేశ్వరం ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి మొదటి విడతగా రూ, 50 లక్షల నిధులను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. శ్రీశైలం వెళ్లే భక్తులు ఉమామహేశ్వరం వచ్చే విధంగా ప్రధాన రహదారిపై బోర్డులను ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెండు రోజులపాటు నల్లమలలో పర్యటించి పురాతన ఆలయాలతో పాటు టూరిజం పరంగా అభివృద్ధి చేసే ప్రాంతాలను పరిశీలిస్తామన్నారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా మార్చడంతో పాటు ఇక్కడి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. అనంతరం రంగాపూర్ నిరంజన్ షావలి దర్గాను మంత్రులు, ఎమ్మెల్యేలు దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# యూపీ ముఖ్యంత్రి య్యోగి ఆదిత్య నాథ్ రాజీనామా చేయాలి...

**విశ్వ సమాజం వ్యవస్థాపకులు విశ్వ జంపాల...**



మహబూబాబాద్ /గార్ల /జులై 5/అక్షరం న్యూస్...

నూట ఇరవై ఒక 121 మంది మరణించి, ఎందరో గాయల పాలైన బోలే బాబా ఘటనకు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వ వైఫల్యమే ప్రధాన కారణమని,ఈ ఘటనకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహిస్తూ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ రాజీనామా చేయాలని విశ్వ సమాజం వ్యవస్థాపకులు విశ్వ జంపాల డిమాండ్ చేశారు. ఉత్తర ప్రదేశ్ బోలే బాబా ఘటనలో మరణించిన వారికి 30 లక్షల రూపాయలు, గాయపడ్డ వారికి పది లక్షల రూపాయలు నష్ట పరిహారంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించాలని కోరారు.బోలే బాబా లాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందు చూపుగా తగు జాగ్రత్తలు, చర్యలు తీసుకోవాలన్నారు.మూఢ నమ్మకాలను పెట్టుబడిగా పెడుతూ ప్రజలను అజ్ఞానంలోకి అంధకారంలోకి నెట్టివేస్తున్న బాబాలను నియంత్రించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నామని అన్నారు.121 మంది మరణానికి, ఎందరో క్షతగాత్రులు కావడానికి కారణమైన బోలె బాబాను మూడు నెలల్లో విచారించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ప్రజలు బాబాల మాయ మాటలు విని మోసపోవద్దు, ప్రాణాలను బలి పెట్టుకోవద్దు, చైతన్యవంతంగా ఆలోచించాలని అన్నారు.బోలే బాబా ఆస్తులు మొత్తం జప్తు చేసి మరణించిన వారి కుటుంబాలకు, గాయపడ్డ వారికి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఉత్తరప్రదేశ్ లో బోలే బాబా ఘటనలో మరణించిన 121 మందికి ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబాలకు సానుభూతిని తెలియజేశారు.

## ఆరోగ్యం పై అశ్రద్ధ వద్దు

- **ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి .**



నాగర్ కర్నూల్ జిల్లా/ తెల్కపల్లి/ జూలై 5 (అక్షరం న్యూస్)

యశోద హాస్పిటల్ మలక్ పేట హైదరాబాద్ మరియు ఎల్వీ ప్రసాద్ హాస్పిటల్ తూడుకుర్తి ఆస్పత్రి ఆధ్వర్యంలో తెలకపల్లి మండలం కమ్మారెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం 10 గంటలకు ఉచిత వైద్య శిబిరాన్ని శాసన మండలి సభ్యులు కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దని గ్రామ ప్రజలకు తెలియచేశారు. సీజన్‌లో వాతావరణ మార్పుల వలన వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని ప్రజల ప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. యశోద హాస్పిటల్, మలక్పేట్ డాక్టర్లకు, సిబ్బంది సేవలను కొనియాడారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో మరిన్ని వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జివి రామకృష్ణ కార్యదర్శి సంపత్ కుమార్. లైన్స్ క్లబ్ అధ్యక్షులు జయకుమార్. హైదరాబాద్ గాంధీ స్మారక నిధి ప్రతినిధి, హైదరాబాద్ కలాం ఫౌండేషన్ అధ్యక్షులు బుచ్చన్న హైదరాబాద్. జె.ఎస్ .ఆర్ ఫౌండేషన్ సతీష్ రెడ్డి, కమ్మారెడ్డి పల్లి ఉపసర్పంచ్ జానకిరామ్ రెడ్డి గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు. 400 మందికి పైగా వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్నారు.

## సీజనల్ వ్యాధులు డెంగ్యూ మలేరియా వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

**రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర రాజనర్సింహా .**



నాగర్ కర్నూల్ జూలై 5 (అక్షరం న్యూస్)

సీజనల్ వ్యాధులు డెంగ్యూ మలేరియా వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకుని నివారణ చర్యలు చేపట్టాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి కిఅచ్చంపేట మండల పరిధిలోని హాజీపూర్ చౌరస్తా వద్ద రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ కు నాగర్ కర్నూల్ జిల్లా వైద్యాధికారి సుధాకర్ లాల్, జిల్లాకు చెందిన పలువురు వైద్యులు నర్సింగ్ సిబ్బంది ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ డిఎంహెచ్ఓ సుధాకర్ లాల్ తో జిల్లాలో ఉన్నా సమస్యలపై చర్చించారు.జిల్లాలో సీజనల్ వ్యాధులు డెంగ్యూ మలేరియా విస్తరించకుండా నిర్మూలన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా వైద్య అధికారులు, నర్సింగ్ సిబ్బందితో ఆయన మాట్లాడారు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# విజృంభిస్తున్న విష జ్వరాలు...





- **మంచం పట్టిన మంగలి తండ ప్రజలు...**
- **ఇంటింటా జ్వరాలు, పట్టించుకోని అధికారులు...**
- **వైరల్ జ్వరాలతో వణుకుతున్న ప్రజలు...**
- **పారిశుధ్యం లోపమే ప్రధాన కారణం...**
- **ఊరంతా దోమలే, తిమోపాస్ పిచికారీ చేయని అధికారులు...**





మహబూబాబాద్ /గార్ల /జులై 5/అక్షరం న్యూస్...

మహబూబాబాద్ జిల్లా, గార్ల మండలం పరిధిలోని, చిన్నకిష్టపురం గ్రామపంచాయతీ, మంగలి తండ గ్రామ ప్రజలు విష జ్వరాలతో వణికిపోతున్నారు. గత వారం రోజులుగా చిన్న, పెద్ద తేడా లేకుండా గ్రామంలోని ప్రజలందరికి విష జ్వరాలు దడ పుట్టిస్తున్నాయి. మంచం పట్టిన మంగలి తండ ప్రజలను అధికారులు పట్టించుకోకపోవడం విచారకరం. ప్రత్యేకధికారి పాలనలో పారిశుధ్యం లోపించింది. గ్రామాలను సందర్శించడం మరిచిపోయిన గ్రామపంచాయతీ ప్రత్యేకధికారి. ఇప్పటికే బానోత్ భద్రు అనే యువకుడు డెంగ్యూ తో బాధపడుతున్నాడు, గ్రామంలో పారిశుధ్యం పూర్తిగా లోపించడంతో జ్వర బాధితుల సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతుంది. దగ్గు, జలుబు, తలనొప్పి, నీరసం, ఒళ్ళునొప్పులు, వాంతులు, వీరేచనాలు, విష జ్వరాలతో ఆసుపత్రులకు పరుగులు పెడుతున్న ప్రజలు. మురుగు నీటి నిల్వ లేకుండా చర్యలు చేపట్టాల్సిన గ్రామపంచాయతి అధికారులు నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహారిస్తున్నారు. తమకేమి సంబంధం లేనట్లు చోద్యం చూస్తున్నారు. విష జ్వరాలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు పట్టించుకోకపోవడం బాధాకరం. దగ్గు, జలుబు, నీరసం, ఒళ్ళునొప్పులు లక్షణాలు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వ్యాధులకు దగ్గరగా ఉండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వర్షాకాలంలో మురుగునిరు నిల్వ ఉండటం తో, విపరీతంగా దోమలకు నిలయాలుగా మారినాయి. గ్రామంలో ఇండ్ల చుట్టుపక్కల ప్రాంతాల్లో చెత్త, చెదారం మరియు విపరీతంగా పెరిగిపోయిన పిచ్చి మొక్కలతో ప్రజలు అనారోగ్యల పాలవుతున్నారు. ప్రజలు కొత్త వర్షపు నీరు త్రాగడంతో వాతావరణం లో వచ్చిన కొత్త మార్పుల వలన కొత్తనీటిని త్రాగడం, కొత్త వాతావరణానికి తొందరగా మనిషి శరీరం అలవాటు కాకపోవడంతో వాంతులు, వీరేచనాలు అవుతున్నాయి. చివరికి నిరుపేద గిరిజన ప్రజలు అనారోగ్య సమస్యల మూలంగా ఆర్థికంగా చతికిల పడుతున్నారు. వర్షాకాలం లో ముందుచూపుతో ఆరోగ్యకరమైన జాగ్రత్తలు తీసుకోకపోవడం విష జ్వరాలకు కారణంగా భావిస్తున్నారు. తక్షణమే మంగలి తండ గ్రామంలో హెల్త్ క్యాంపు లు నిర్వహించాలని, ప్రభుత్వ వైద్యులు స్థానికంగా ఉండి వైద్య సేవలు అందించాలని, ఈ విషయం లో జిల్లా అధికారులు స్పందించాలని ప్రజలు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తూన్నారు.

## ఉమామహేశ్వరుని దర్శించుకున్న వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ . సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు.

**పూర్ణకుంభం తో స్వాగతం పలికిన ఉమామహేశ్వర దేవస్థానం పురోహితులు .**



నాగర్ కర్నూల్ జూలై 5 ( అక్షరం న్యూస్)

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ.సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు శుక్రవారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ప్రసిద్ధి గాంచిన శ్రీ శ్రీ ఉమా మహేశ్వర స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పురోహితులు మంత్రులకు ఎమ్మెల్యేలకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.సాంప్రదాయ దుస్తులతో స్వామివారిని దర్శించుకున్న మంత్రులు, ఎమ్మెల్యేల బృందం. పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే వంశీ కృష్ణ .నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి .కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి.అలంపూర్ మాజీ ఎమ్మెల్యే , ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ .షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు.తదితరులుపాల్గొన్నారు

## కాంగ్రెస్ లోకి ఆరుగురు బీఆరెస్ ఎమ్మెల్సీలు...



ఖమ్మం/ తల్లాడ జూలై 5 (అక్షరంన్యూస్)

కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆరెస్ ఎమ్మెల్సీలు దండె విఠల్, భానుప్రసాద్ రావు, ఎం.ఎస్.ప్రభాకర్, బొగ్గారపు దయానంద్, ఎగ్గే మల్లేశం, బస్వరాజు సారయ్య.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్సీలు.జూబ్లీహిల్స్ నివాసంలో కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించిన సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ..

## వికలాంగులకు వృద్ధులకు పెన్షన్ వెంటనే అమలు చేయాలి

- **పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు మహాధర్నా**
- **ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వికలాంగుల హక్కుల సమితి పోరాటం**



పెద్దపల్లి టౌన్ జూలై 05 అక్షరం న్యూస్

వికలాంగులు వృద్ధులు వితంతువుల గీత కార్మికుల ఒంటరి మహిళల చేనేత పెన్షన్ వెంటనే పెంచాలని కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్ మాదిగ శుక్రవారం పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయం ముందు మహా ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈకార్యక్రమంలో అంబాల రాజేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులను చిన్నచూపు చూస్తున్నారని చేయుత పథకం పేరుతో పింఛన్ అందుకుంటున్న ప్రతి వర్గాన్ని చిన్నచూపు చూస్తున్నరని అన్నారు మానవత్వం లేని వారు మాత్రమే వికలాంగుల పట్ల చిన్నచూపు చూస్తారని విమర్శించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ కు మానవత్వం లేదని స్పష్టంగా కనిపిస్తోంది చేయుత ఫించన్లు ఆరు గ్యారెంటీల్లో ఉందని అన్నారు ప్రభుత్వం ఏర్పడిన మొదటినెల నుండి చేయుత పెంచన్లు ఎందుకు అందించడం లేదని ప్రశ్నించారు పెంచుతామని చెప్పిన పింఛన్లు ఎక్కడికిపోతున్నాయి అని సీఎం సమాధానం చెప్పాలన్నారు పెంచుతామన్న పింఛన్లు నెలకు 896 కోట్ల రూపాయలు 7 నెలలుగా అమలు చేయలేదని రేవంత్ సర్కార్ వచ్చాక పాత పింఛన్లు లేవు పెంచిన పింఛన్లు లేవుని అన్నారు ఈ ఏడూ నెలలుగా చేయూత పింఛన్లు 6300 కోట్లు అందాలని వికలాంగులందరికీ పింఛన్లు బకాయిలు ఉన్నట్టే అని చేయూత పింఛన్లు ఎగ్గొడితే ఊరుకొనే పరిస్థితి లేదని ఒకటో తేదీ నుండి 5 వ తేదీ వరకు పింఛన్లు చెల్లించాలని డిమాండ్ చేశారు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 1వ తేదీ నుండి 10 వ తేదీ వరకు ఫించన్లు వచ్చేవని రేవంత్ సర్కార్ లో మాత్రము ఎందుకు ఈ ఆలస్యం అవుతుంది అని ఇదేం ప్రభుత్వంమో ఎవరికి అర్థం కావడం లేదని అన్నారు రేవంత్ సర్కార్ పట్ల వైఖరి ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో వికలాంగులు వృద్ధులు ఒంటరి మహిళలు ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారు అన్నారు జులై 1 నుండి 2 వ తేదీ లోపు పింఛన్లు చెల్లించాలి పాత బకాయిలు చెల్లించాలని ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా లో కలెక్టర్ కార్యాలయాల ముందు మహాధర్నా చేపట్టడం జరిగినదని తెలిపారు జులై 6 నుండి 16 వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరవధిక దీక్షలు చేస్తాం అని అన్నారు ఇంకా అమలు చేయకపోతే 17 నుండి 31 వరకు అన్ని మండలాల్లో దీక్షలు ధర్నాలు చేస్తాం అవసరమైతే రోడ్డు దిగ్బంధనం చేస్తాం అని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్ విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు ఐరెడ్డి నారాయణరెడ్డి ఎండి అమీన్ బేగ్ శిలారపు పర్వతాలు మల్లేశ్వరి పొట్ల రమేష్ కొండ్ర వివేక్ మంతన రామస్వామి బైరి రామ్మూర్తి కన్నం స్వామి అక్క పెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ నిరుద్యోగులకు అండగా దాసరి ఉష సత్యాగ్రహ దీక్ష

**మోసపూరిత మాటలతో ఎన్నికలలో గెలిచిన కాంగ్రెస్ పార్టీ**

**అక్రమ కేసులకు అరెస్టులకు భయపడేది లేదు బిఆర్ఎస్ నాయకురాలు**



పెద్దపల్లి టౌన్ జూలై 05 అక్షరం న్యూస్

పెద్దపల్లి పట్టణం లోని పెద్దపల్లి శంతినగర్ లో నిరుద్యోగులకు ఉద్యోగాలు కావాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉషాను అక్రమంగా హౌస్ అరెస్ట్ చేయడంతో ఇంట్లోనే సత్యాగ్రహ దీక్ష చేపట్టడం జరిగింది అనంతరం దాసరి ఉష మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామంటూ చెప్పడం జరిగింది ఎన్నికల తర్వాత అసలు జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదు అన్నాను నిరుద్యోగులను పట్టించుకోవడం లేదని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని తత్వం వలన విద్యార్థులకు భరోసా లేకుండా పోయింది యువకులందరికీ ఉద్యోగాలు ఇస్తాం అటు మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం నేడు విద్యార్థులను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు టీజీపిజిఎస్ గ్రూప్- 2 పోస్ట్ ఫోన్ చేయండి గ్రూప్ -1 ఎగ్జామ్ లో 1 ఈస్టు 50 ప్రకారం తీసుకునే బదులు 1 ఈస్ట్ 100 నిష్పత్తి ప్రకారం మెయిన్స్ కి సెలక్షన్ చేసుకోండి అనడం యువతను మోసం చేసినట్లు ఈ మాటలు అక్షరాల ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నమాటలు అని అధికారం చేతిలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులను పట్టించుకోవడం లేదని ఇప్పుడు ఏమైపోయినాయ్ మీ మాటలు హామీలు ఎన్నికల ముందు మీరు చెప్పిన మాటలకు సమాధానం ఎవరు చెప్తారు అంటూ ప్రశ్నించారు మోసపూరితమైన మాటలను నమ్మి యువకులతో ఓటు వేసి గెలిపించుకున్నారో ఇప్పుడు ఆ యువకులె ఆగ్రహానికి గురి అవుతున్నారని ఈ తెలంగాణ యువకుల ఆగ్రహం ఎట్లుంటుందో చూస్తారని నేడు విద్యార్థుల సమస్యలు వినిపించుకోవడం లేదు వారి సమస్యలు వినిపించుకోవడానికి వస్తే ముళ్ళకంచెలు వేస్తారా వేలాది మంది పోలీసులను అడ్డుగా పెట్టి వారి సమస్యలను వినలేకపోయారు పోలీస్ అధికారులను ఉపయోగించుకోవడం ఇలా కాదు ఎన్నో అక్రమాలు అన్యాయాలు జరుగుతున్నాయి వాటిని ఆపడానికి పోలీస్ అధికారులను వినియోగించుకోవాలని అంతేగాని విద్యార్థుల సమస్యలను చెప్పుకోడానికి వస్తే వారిని ఆపడానికి కాదు అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం యువకులను పట్టించుకోవడం లేదు అని యువకుల పక్షాన బిఆర్ఎస్ నాయకులను మేము పోరాడితే శాంతియుతంగా చేస్తున్న మా పోరాటాన్ని ఆపడానికి నేడు అక్రమ అరెస్టులు చేస్తున్నారని నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వారి డిమాండ్లు నెరవేర్చాలంటూ ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది ఈకార్యక్రమంలో మాదిగ శక్తి సామాజిక వర్గం నుండి బొంకూరి సన్నీ మద్దతుగా నిలిచారు బిఆర్ఎస్ కౌన్సిలర్లు మరియు యువకులు ఎంతోమంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# మినరల్ వాటర్ ప్లాంట్ ను మరమత్తు కోసం ఎన్ టి పి సి అధికారులను ఆదేశించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



జ్యోతి నగర్ జులై5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం కార్పొరేషన్ పరిధిలోని రెండోవ డివిజన్ పీకే రామయ్యా కాలనిలో లక్షల రూపాయలతో10 సంవత్సరాల క్రితం ఎన్టిపిసి సిఎస్ఆర్ ఆధ్వర్యంలో ప్రజకు మంచి నీళ్ళు అందించాలని ఆర్వో ప్లాంట్ ను ఏర్పాటు చెయ్యగా నిర్లక్ష్యం కారణంగా ప్లాంట్ మెంటనెన్స్ లేక శిథిలావస్థలో ఉండగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ ప్లాంట్ మరమ్మతు చేయాలని ఎన్ టి పి సి అధికారుల ను కోరారు. నెల రోజుల క్రితం మడిపెల్లి మల్లేష్ సందర్శించి ప్లాంట్ పరిస్థితిని ఎమ్మెల్యే కి తెలుపగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఎన్ టి పి సి,కి మరమ్మతుల కోసం ఆదేశాలు ఇవ్వడంతో శుక్రవారం సి ఎస్ ర్ సిబ్బంది వచ్చి పీకే రామయ్య కాలనీలో మినరల్ వాటర్ ప్లాంట్ రిపేర్ కోసం ,మరియు వాటర్ శ్యాంపిల్ ను పరిశీలించారని మడిపెల్లి మల్లేష్ తెలిపారు. సిబ్బంది వాటర్ ప్లాంట్ ను సందర్శించి ఈ ప్లాంట్ ను మరమ్మతులు చెయ్యడానికి నెల రోజుల సమయం పడుతుందని అధికారులు తెలిపారు. ప్లాంట్ మరమ్మతులు జరుగుతే ఇందిరమ్మ కాలని,పీకే రామయ్యా కాలని ప్రజలకు నీటి సమస్య తీరుతుందని మల్లేష్ అన్నారు. మా నీటి ఎద్దడి తీరుస్తున్న రామగుండం ఎమ్మెల్యే కి మరియు ఎన్ టి పి సి, ఈడి కేదార్ రంజన్ పాండు , ఈజీఎం విజయ్ కుమార్ సిక్తర్ కుమార్ కి పీకే రామయ్య కాలనీ ఇందిరమ్మ కాలని ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపున్నానని కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రత పాటించాలి





వైద్యాధికారిని భవ్య శ్రీ.

ములుగు /నూగూరు వెంకటాపురం /జూలై 5/అక్షరం న్యూస్:-

వర్షాకాలం దృష్ట్యా కాలానుగున వ్యాధులు సంక్ర మించకుండా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పరిస రాల పరిశుభ్రత పాటించాలని ఎదిర వైద్యాధి కారిని భవ్య శ్రీ అన్నారు.శుక్రవారం మండలం లోని ఒంటిమామిడి,మొట్లగూడెం,తిప్పాపురం గిరిజన గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహిం చారు.అవసరమైన వారికి మందులను అందిం చారు.ఇంటింటి సందర్శన చేసి జ్వరాల పై ఆరా తీశారు.ఫ్రైడే డ్రైడే లో భాగంగా డ్రమ్ములు,మట్టి కుండల్లో ఉన్న నీటి నిల్వలను పారబోశారు.సీజ నల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాల న్నారు.కార్యక్రమంలో ఏఎన్ఎంలు,ఆశావర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రులలో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలి...

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖాదికారి డాక్టర్.బి.కళావతి బాయి...**





మహబూబాబాద్ /గార్ల /జులై 5/అక్షరం న్యూస్...

ఆసుపత్రులలో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాదికారి డాక్టర్.బి.కళావతి బాయి అన్నారు. మహబూబాబాద్ పట్టణంలోని అమ్మ హాస్పిటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి రిజిస్టర్లు,రికార్డులను పరిశీలించారు.ధరల పట్టిక, అర్హత లేని సిబ్బందితో హాస్పిటల్ నడుపుచున్నందుకు, పరిశుభ్రతగా లేకుండా నడుపుతున్నందుకు గాను నోటీసులు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్ర క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం ప్రతి హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు కూడా దరల పట్టికను, డాక్టర్ల వివరాలను ప్రదర్శించాలని, ఫైర్ సేఫ్టీ మెజర్స్ కు సంభందించిన పరికరాలను అమర్చుకోవాలని, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రమాణాలను పాటించాలని అన్నారు.ప్రతి హాస్పిటల్ కు వాహనాలు నిలుపుట కొరకు పార్కింగ్ స్థలము తప్పకుండా ఉండవలెనని లేనియెడల చట్ట ప్రకారము చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.ఈ తనిఖీలో హెల్త్ ఎడ్యుకేటర్ మహేందర్ రెడ్డి, మంగమ్మ, ఇంచార్జి డి పి హెచ్ ఎన్ ఒ తదితరులు పాల్గొన్నారు.

# నాటిన ప్రతి మొక్కను బ్రతికించాలి ప్రవీణ్ కుమార్ రెడ్డి



ఓదెల/పెద్దపల్లి జులై 05(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో దాసరి పద్మ హనుమయ్య జిల్లా పరిషత్తు పాఠశాల ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమ ప్రారంభోత్సవం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓదెల మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డి జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్) పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమం భారీ ఎత్తున నిర్వహించాలని, నాటిన మొక్కలు అన్నిటిని కూడా సంరక్షించాలని పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాలలోని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులను పరిశీలించి, పాఠశాల తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడినారు. ప్రధానోపాధ్యాయులతో సమీక్ష నిర్వహించి.. పాఠశాలలో ఉన్న సమస్యలు పరిష్కారానికి ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓదెల ఎంపీడీవో జి తిరుపతి ఎంపీ ఓ భాస్కర్ , ఏపీఎం లతా మంగేశ్వరి ,పంచాయతీ కార్యదర్శి ముత్యాల సందీప్ , ప్రధానోపాధ్యాయులు ఎర్ర రమేష్ ,ఇన్చార్జ్ ఏపీవో శ్వేత , టెక్నికల్ అసిస్టెంట్ జనార్ధన్ , పిడి విష్ణు, గ్రామ పంచాయతీ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# తాజా మాజీ ఎంపీటీసీకి ఘన సన్మానం

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జులై 05 అక్షరం న్యూస్:

రామగిరి మండలం లద్నాపూర్ ఎంపిటిసి మేడగోని ఉమ రాజయ్య ఐదు సంవత్సరాల పదవి కాలం ముగిసిన సందర్భంగా, లద్నాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు తుమ్మల అశోక్ ఆధ్యర్యంలో శాలువాలు సత్కరించి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ బడికెల విజయ-శ్రీనివాస్,మండల సోషల్ మీడియా ఇంచార్జీ బర్ల కుమార్, మాజీ ఎంపీటీసీ రోడ్డ శ్రీనివాస్, వెల్పుల కుమార్, పులి బాపు,రామిండ్ల దుర్గయ్య,అక్కపాక ఓదెలు, పెద్దపల్లి సంతోష్, చిన్న పెల్లి వెంకటేష్,చిప్ప రాజు,బేతు రాజయ్య, నారమల్ల రాయమల్లు,తాటికొండ లింగయ్య, నూనె మల్లేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# లోపించిన పారిశుధ్యం..వ్యాపించిన విషజ్వరం...

**గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలి...**

**జి. సక్రు న్యూ డెమోక్రసీ గార్ల మండల కార్యదర్శి...**





మహబూబాబాద్ /గార్ల /జులై 5/అక్షరం న్యూస్...

గార్ల మండలం,చిన్నకిష్టాపురం గ్రామపంచాయితీ లోని గిరిజన తండాలలో గ్రామ పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం మూలంగా తొలకరి వానలకే, పారిశుధ్యం లోపించి ప్రజలు విష జ్వరాలతో మంచాన పడ్డారని సిపిఐ (ఎం -ఎల్ )న్యూడెమోక్రసీ గార్ల మండల కార్యదర్శి జి. సక్రు ఆవేదన వ్యక్తం చేశారు.సుమారు 15 రోజులుగా మంగలి తండా,ఎస్టీ కాలనీల ప్రజలు విష జ్వరాలతో బాధపడుతున్నారని అన్నారు. గ్రామాల వ్యాప్తంగా ఇంటికి ముగ్గురు నలుగురు చొప్పున జ్వరం వచ్చి ,బయ్యారం ,మహబూబాబాద్, గార్ల ,ఖమ్మం తదితర పట్టణాల ఆసుపత్రులలో వైద్య నిమిత్తం వెళుతూ, పంటలు పండించాల్సిన సమయంలో వారు కూడపెట్టుకున్న సొత్తు ఆసుపత్రుల పాలవుతున్నాయని అన్నారు. స్థానిక ఆశా కార్యకర్తలు ఇస్తున్న మందు బిళ్ళలతో జ్వరాలు తగ్గకపోగా, నేటిదాకా స్థానిక ముల్కనూరు పిహెచ్సి వైద్యులు పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి గానీ, సిబ్బంది గానీ పారిశుధ్యం ఏమాత్రం పట్టించుకోకపోవడంతో పిచ్చి మొక్కలు, మురికి కాలువలలో మురికి,దోమలు పేరుకుపోయి ప్రజలు నానావస్థలు పడుతున్నారు. ఈ సందర్భంగా ఈ గ్రామాలలో పర్యటించి పరిశీలించిన సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ గార్ల మండల కార్యదర్శి జీ.సక్రు ,ఇంటింటికి తిరిగి వాడవాడలా పరిశీలించి, స్థానిక గ్రామపంచాయతీ అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు అలాగే స్థానిక పిహెచ్సి వైద్యులు గాని, గార్ల పెద్ద ఆసుపత్రి వైద్యులు గాని తక్షణం స్పందించి,హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, జిల్లా పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి గ్రామపంచాయతీ అధికారులపై, వైద్య సిబ్బందిపై తక్షణం చర్యలు తీసుకోవాలని, మరియు తక్షణమే శానిటేషన్, బ్లీచింగ్, ఫాగింగ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల స్థానిక గ్రామపంచాయతీ, పీహెచ్సీ ఎదుట ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యాధి బారిన పడిన భానోత్ సిరి ,వేణుగోపాల్, ఆంగోత్ సరిత, హనీ, బాధావత రామ్ సింగ్, బుజ్జి, బిక్షం, కమల ,నునావతులాలు,కవిత బిందు, సింధు ,సోనా, వీరు, హారికల తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం

ఇన్స్పెక్టర్ బండారి కుమార్.





ములుగు/నూగూరు వెంకటాపురం/జులై 5/అక్షరం న్యూస్:–
నేరాల నియంత్రణ,శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా గ్రామాల్లో కార్డన్ సెర్చ్ నిర్వ హిస్తు న్నామని ఇన్స్పెక్టర్ బండారి కుమార్ అన్నారు. మండల పరిధిలోని మారుమూల అటవీ ప్రాంతం తిప్పాపురం గిరిజన గ్రామంలో శుక్ర వారం ఉదయం సిఐ బండారి కుమార్ కార్డన్ సెర్చ్ నిర్వ హించారు.గ్రామస్తులతో సమావేశమ య్యారు.ఆయన మాట్లాడుతూ..అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే సంఘ విద్రో హాశక్తులకు గ్రామాల్లో ఆశ్రయం కల్పించవద్దన్నారు.అనుమా నిత వ్యక్తులు గ్రామ పరిసర ప్రాంతాల్లో సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. రాబోయే వర్షాలకు సంభవించే వరదల పట్ల అప్ర మత్తంగా ఉండాలని అన్నారు.వాగులు దాటు తున్నప్పుడు నిర్లక్ష్యం ఉండకూడదన్నారు.సరైన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.రక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు.వాగులు ఉధృ తంగా ప్రవహించే అవకాశం ఉన్నందున చేపల వేటకు,ఈతకు వెళ్లొద్దని సూచించారు.గ్రామీణ ప్రాంత యువత విద్య,ఉద్యోగ,ఉపాధి అవకాశా లపై దృష్టి సారించాలన్నారు.నిషేధిత గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాల న్నారు.విప్లవ పార్టీల సిద్ధాంతాలకు ఆకర్షితులై మావోయిస్టులకు సహకరించి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు.సైబర్ నేరస్తుల వలలో చిక్కుకోవద్దని అవగాహన కల్పించారు.ఏమైనా ఇబ్బందులు కలిగితే పోలీసులకు సమాచారం అందిస్తే సహకారం అందిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎస్సై కొప్పుల తిరుపతిరావు,సిఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ ఓభయ్య,సిఆర్పిఎఫ్, స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



ఓదెల/ పెద్దపల్లి జులై 05 (అక్షరం న్యూస్)
ఓదెల మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నాగవల్లి ఈశ్వర్. శ్రీమన్నారాయణ. నూతి శంకర్. బ్రా హ్మాండ్ల పల్లి రవీంద్ర చారి ఆధ్వర్యంలో ఓదెల గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘానికి ఎన్నికలు నిర్వహించారు నూతన అధ్యక్షునిగా నూతి సత్యనారాయణ. ఉపాధ్యక్షునిగా నాగుల మల్యాల రమేష్ చారి. ప్రధాన కార్యదర్శిగా తాటికొండ వెంకటేశ్వర్లు. కోశాధికారిగా నాగుల మల్యాల లక్ష్మణ చారి ని ఓటింగ్ ద్వారా ఎన్నుకోవడం జరిగింది. సంఘానికి సలహాదారులుగా పోలోజు రమేష్ బ్రాహ్మాడ్ల పల్లి భీమయ్య నియమించినారు అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మాట్లాడుతూ సంఘానికి ఎల్లప్పుడూ నా సహాయ సహకారాలు అందిస్తున్నాని అన్నారు అధ్యక్షున్ని సంఘ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించినారు.అలాగే ఓదెల మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నాగవేల్లి ఈశ్వర్ మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులు ఆర్థికంగా ఎంతో వెనుకబడినారానీ మార్కెట్లో రెడీమేడ్ వస్తువులు రావడంతో విశ్వబ్రాహ్మణులకు చేతినిండా పని లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేసినారు విశ్వబ్రాహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి 50 ఏళ్లు నిండిన ప్రతి విశ్వబ్రాహ్మణునికి పెన్షన్ మంజూరు చేయాలని అలాగే సబ్సిడీ కింద పనిముట్లు అందజేయాలని స్థానిక ఎమ్మెల్యే ను రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినారు . ఈ కార్యక్రమంలో. బి సత్యనారాయణ. ఎన్ శ్రీనివాస్. రమణాచారి. శ్రీరాముల శ్రీనివాస్ .ప్రతాప్ . రఘుపతి . మల్లయ్య .రాకేష్. రాజు.బాలకృష్ణ. నూతి కృష్ణ. రమేష్. ఏ గ్రో జు నారాయణ. మహేందర్. ఈశ్వర్ .వెంకటస్వామి. శంకరయ్య. రామయ్య. దశరథం తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 , 3 ఉద్యోగాలు పెంచాలి

- **గ్రూప్ 1 అభ్యర్థుల ఎంపికను 1:50 నిష్పత్తిలో కాకుండా 1:100 నిష్పత్తిలో పరిగణించాలి**
- **సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్**



జ్యోతి నగర్ , జూలై 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : గ్రూప్–2 ఖాళీలను 2వేలు, గ్రూప్–3 పోస్టులను 3వేలు పెంచాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూప్–1 మెయిన్ పరీక్షకు అభ్యర్థుల ఎంపికను 1:50 నిష్పత్తిలో కాకుండా 1:100 నిష్పత్తిలో పరిగణించాలని కోరారు. దశాబ్దం విరామం తర్వాత గ్రూప్–1 నోటిఫికేషన్ విడుదలైనందున, పోస్టుల భర్తీలో ప్రభుత్వం విద్యార్థులకు తగిన అవకాశం కల్పించాలని సూచించారు. ఎన్నికల ప్రచారంలో నిరుద్యోగులకు చేసిన వాగ్దానాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు పరచాలని, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని , నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే అమలు పరచి జాబ్ క్యాలెండర్ ను ప్రకటించాలని తెలిపారు. లేనిపక్షంలో నిరుద్యోగుల ఆగ్రహానికి గురి కాక తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఆన్లైన్ బెట్టింగ్ యాప్ ల ద్వారా మోసలకు పాల్పడుతున్న వారిని అదుపులోకి తీసుకోని విచారణ



### 33 లక్షల 10,వేల నగదు స్వాధీనం

జ్యోతి నగర్ జులై 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ బెట్టింగ్ యాప్ ల ద్వారా అక్రమంగా డబ్బు సంపాదిస్తూ అమాయకులకు ప్రమోట్ చేస్తూ మోసం చేస్తున్న ముగ్గురిని సుల్తానాబాద్ పోలీసులు పట్టుకున్నారని రామగుండం సిపి శ్రీనివాస్ తెలిపారు.సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బస్టాండ్ సమీపంలో ఎస్ఐ లు లు శ్రావణ్ కుమార్ , నరేష్ ల ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా ఒక వాహనం %వీఎ -01 =ూఎ%-1377 వాహనం ఆపి అందులో ఉన్న ముగ్గురు యువకులను ప్రశ్నించగా సరైన సమాదానం చెప్పకుండా ఉండడంతో అనుమానం వచ్చి వాహనం తనిఖి చేయగా వాహనంలో అనుమానాస్పదం గా ఉన్న ఒక బ్యాగులో చూడగా అధిక మొత్తంలో డబ్బులు కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకొని బ్యాగ్ లలో ఉన్న 33 లక్షల పదివేల రూపాయలు స్వాదినం చేసుకోని పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేయడం జరిగింది అని రామగుండము పోలీస్ కమీషనర్ శ్రీ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్,(ఐజి) తెలిపారు.

### పట్టుబడిన వారి వివరాలు

1) నిమ్మ ధనుంజయ్ %ం/శీ% వెంకటరమణ ,21 %ఎతీం%,రెడ్డిక కేశవరామునిపాలెం, లావేరు %తీ/శీ% శ్రీకాకుళం. 2) ముల్కల రాజ్ కుమార్ %ం/శీ% వీరయ్య ,21 %ఎతీం% ,యాదవ్ ,5 ఇంక్లైన్ ,గోదావరిఖని. 3) చిన్న పల్లి అభిలాష్ %ం/శీ% రమేష్ ,21 %ఎతీం% , పూసవేర్ల , జిఎం కాలనీ %తీ/శీ% గోదావరిఖని.

### నేర విధానం..

లిపట్టుబడిన వారు ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ అయినా లి55 క్లబ్ , తిరంగా యాప్, 82 లాటరీ యాప్లి ల ద్వారా బెట్టింగ్ పెడుతూ, ఆ యాప్ లను సోషల్ మీడియా వేదికలైన ఇంస్టాగ్రామ్, టెలిగ్రామ్ యాప్ ల ద్వారా ఫాలోవర్స్ కి బెట్టింగ్ యాప్స్ లింక్స్ పంపుతూ వాడిని ఆడేలా ప్రోత్సహిస్తూ ఆ యాప్ ని అమాయక ప్రజలు ఆడేలా ప్రత్యక్షంగా వాటిని ప్రమోట్ చేస్తూ వాటి ద్వారా ఆ డబ్బులు సంపాదిస్తున్నారు. విరు అందులో భాగంగా బెట్టింగ్ యాప్ లో వీరి అకౌంట్ కు జమాయిన డబ్బును యూఎస్ డిటి (యౌనటేడ్ స్టేట్ డిపార్ట్మెంట్ అఫ్ ట్రేసరి) ద్వారా బెట్టింగ్ యాప్ నుండి హైదరాబాదులో ఉన్న 55 క్లబ్ , తిరంగా యాప్, 82 లాటరీ యాప్ ద్వారా వచ్చే డబ్బును మార్చి గుర్తు తెలియని మనీ ట్రేడర్స్ ద్వారా ఆ డబ్బుని తీసుకొని హైదరాబాదు నుండి గోదావరిఖనికి వస్తుండగా మార్గమధ్యంలో పోలీసులు వారు పట్టుకొన్నారు. ఇట్టి కేసు కు సంబంధించి ఇంకా ఎవరి ఎవరికి సంబంధం ఉన్నది అనే పూర్తీ విచారణ కొనసాగుతుంది అని ఆయన చెప్పారు.

## భూకబ్జా , అక్రమ నిర్మాణం పై జిల్లా కలెక్టర్ కు వినతి...



ఖమ్మం/ తల్లాడ జూలై 5 (అక్షరంన్యూస్)



కొంత మంది తమ స్థలాన్ని ఆక్రమించు కోవడమే కాకుండా అక్రమంగా నిర్మాణ పనులు ప్రారంభించారని , మహిళలు అని కూడా చూడకుండా తమపై భౌతిక దాడులకు పాల్పడు తున్నారని , తమకు తగిన న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ముజ మ్మిల్ ఖాన్ కు వివిధ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో బాధితులు శుక్రవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజ మ్మిల్ ఖాన్ బాధితులు అందజేసిన ఫిర్యాదును అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ , ఖమ్మం నగర ఏసీపీ లకు పంపించారు. వినతి పత్రం సమర్పించిన బృందంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి .కృష్ణారావు , మహాత్మా జ్యోతిబా పూలే సొసైటీ అధ్యక్షులు పీ . విజయకుమార్ , రిటైర్డ్ సీఐ పుల్లూరి నాగయ్య , లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ ,తెలంగాణ జన సమితి నగర అధ్యక్షుడు జంగిపల్లి రవి , వీరా నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా గౌరవ అధ్యక్షురా లు షేక్. నజిమా, జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి , నాయకురాలు జ్యోతి, ఉద్యమకారులు శ్రీను వాస్ నాయక్, దేవళ్ళ నాగేశ్వరరావు, బాలిన భాస్కర్, ప్రణయ్,బాధితులు చేపూ రి పద్మ , శ్రావణి , నైనిషా తదితరులు ఉన్నారు.

## నేడు జిల్లాకు ఎంపీ రఘురాం రెడ్డి..

ప్రమాణ స్వీకారం తర్వాత తొలిసారి ఖమ్మానికి



ఖమ్మం/ తల్లాడ జూలై 5 (అక్షరంన్యూస్)
ఖమ్మం: ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి శనివారం జిల్లాకు రానున్నారు. ఢిల్లీలోని 18వ లోక్ సభలో పార్లమెంట్ సభ్యుడిగా ప్రమాణ స్వీకార%శీ% చేశాక.. జూన్ 24 నుంచి కొనసాగిన తొలి విడత పార్లమెంట్ సమావేశాల్లో పూర్తిస్థాయిలో పాల్గొని ఇక్కడికి వస్తున్నారు. తన పర్యటనలో భాగంగా తొలుత ఉదయం 11గంటలకు కాంగ్రెస్ జిల్లా కార్యాలయానికి వెళతారు. తన భారీ విజయానికి సహకరించిన పార్టీ పెద్దలు, శ్రేణులకు కృతజ్ఞతలు తెలపనున్నారు. అనంతరం ఉదయం 11:30గంటల నుంచి ఎస్ఆర్ గార్డెన్స్ సమీపంలోని బ్లూ సీ విల్లా నివాసంలో అందుబాటులో ఉంటారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వచ్చి ఎంపీ రఘురా%శీ%రెడ్డిని కలవొచ్చు. పార్టీ శ్రేణులకు, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవ చేసుకుంటానని ఎంపీ ఓ ప్రకటనలో తెలిపారు.

## భూకబ్జా బాధితుని పరామర్శించిన అఖిలభారత యాదవ మహాసభ నాయకులు మేకల మల్లి బాబు యాదవ్, వెంకట నరసయ్య, సింహాద్రి





ఖమ్మం /తల్లాడ జూలై 5 (అక్షరంన్యూస్)
మాజీ ఆర్.టి.ఐ కమిషనర్ గుగులోతు శంకర్ నాయక్ దొంగ పత్రాలు సృష్టించి కారేపల్లి మండలంలోని ఉసిరికాయల పల్లి గ్రామంలోని రైతు పచ్చిపాల భద్రయ్య కు చెందిన ఎకరం న్నర భూమిని అక్రమంగా భూ కబ్జా చేసి ట్రాక్టర్ తో దున్నుతుంటే, సదరు రైతు అడ్డుకున్నప్పటికీ ట్రాక్టర్ తో తొక్కిస్తానని బెదిరిస్తే, నిస్సహాయ స్థితిలో పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన బాధితుడు పచ్చిపాల భద్రయ్యను
ఖమ్మం జిల్లా అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ఎస్టి గిరిజన సోదరులు, మరియు గిరిజనేతరులు అన్నదమ్ముల లాగా కలిసి ఉంటున్నారని, అలాంటి వారి మధ్య ఈ ప్రాంతానికి చెందని వ్యక్తి గుగులోతు శంకర్ నాయక్ తన బంధువుల ప్రమేయంతో మాజీ ఆర్ టి ఐ కమిషనర్ అనే హోదాతో, పచ్చిపాల భద్రయ్య కు చెందిన భూమిని తన భూమిగా నకిలీ పత్రాలు సృష్టించినప్పటికీ, రైతు న్యాయస్థానం నుండి ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చినప్పటికీ, తను ఎవరు ఏమి చేయలేరని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోని పెద్దలు తమకు అండగా ఉన్నారని బెదిరించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. రైతు యొక్క భూమిని తిరిగి తనకు క్షమాపణ చెప్పి అప్పగించాలని, లేనిపక్షంలో అఖిల భారత యాదవ మహాసభ దీనిపై భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వం చర్యలు తీసుకునేటట్లుగా చేస్తామని హెచ్చరించారు. భూవివాదాలు ఏమైనా ఉంటే పెద్దల సమక్షంలో గాని, న్యాయస్థానంలో గాని తేల్చుకోవాలని అంతేతప్ప బెదిరింపు ద్వారానే మంచిది కాదని, రైతు కూడా ఆత్మహత్యాయత్నం చేసుకోవడం వలన కుటుంబం బజారున పడే అవకాశం ఉందని, సమస్యను పరిష్కరించడం కొరకు పోరాటం చేయాలి గాని ఇలాంటి దురాగతాలకు పాల్పడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పులిగండ్ల మాధవరావు ఇమ్మడి తిరుపతిరావు మల్లెల నాగేశ్వరరావు,డేగల ఉపేందర్, రెడ్డి బోయిన తిరుపతిరావు, మద్దె బోయిన మహేష్, బానోతు బన్నీ మేకల మహేష్ బాబు, పచ్చిపాల అశోక్,బాధితుని బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చిరొట్ట ఎరువుల వాడకం అత్యంత ప్రాముఖ్యం..



### గ్రామీణ విస్తరణ అధికారి నాగులు మీరా

ఖమ్మం/తల్లాడ జూలై 5 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని కొత్త వెంకటగిరి గ్రామంలో ఏఈవో షేక్ నాగుల్ మీరా

పచ్చిరొట్ల పైరులను పరిశీలించి,ప్రస్తుత పరిస్తితుల్లో అధిక మోతాదుల్లో రసాయన ఎరువులు వాడటం వలన నేల భూభౌతిక స్థితి రోజు రోజుకూ క్రమ క్రమంగా క్షీణించి పోతుంది అని ఇటువంటి పరిస్థితుల్లో నేల భూ భౌతిక స్థితిని, సారాన్ని పెంపొందించడానికి సమస్యాత్మక నేలలను పునరుద్ధరించడానికి పచ్చి రొట్ట ఎరువుల వాడుక అత్యంత ఆవశ్యకం రైతులను కలిసి వివరించారు.సాధారణంగా తొలకరి చినుకులు పడిన వెంటనే సరైన తేమ ఉన్నప్పుడు పచ్చి రొట్టె విత్తనాలను విత్తుకోనీ పైరు పూత పూసే దశలో (6–8 వారాల వయసులో) భూమిలో బాగా కలియ దున్నడం వలన భూసారాన్ని పెంచుకొని పంటల దిగుబడి పెంచటంలో వీటి పాత్ర కీలకం అని చెప్పడం జరిగింది పైరు కలియ దున్నిన తర్వాత 2–3 వారాలు మురగనిస్తే రొట్ట పూర్తిగా కుళ్లి పోషకాలు తర్వాతి పంటకు సరిగా అందుబాటులోకి వస్తాయి అని చెప్పారు. పచ్చిరొట్ట ఎరువుల్ని నేలలో కలయదున్నటం వలన నేల గుల్లబారి తేమను నిలుపుకునే శక్తిని కలిగి ఉంటుంది. అలాగే నేలకు నీటిని, పోషక పదార్థాలను నిల్వ ఉంచుకునే శక్తి పెరిగి మొక్కల వేర్లకు గాలి, నీరు, పోషకాలు బాగా అందుతాయి. అని పచ్చి రొట్టె ఎరువులు భూమిలో ఆమ్ల, క్షార గుణాలను తగ్గిస్తాయి అని కలుపు సమస్య తగ్గి, పంట నాణ్యత పెరుగుతుంది. అని భూ భౌతిక లక్షణాలని మెరుగుపరుస్తూ, నేల ఆరోగ్యాన్ని కాపాడుతూ భూసారాన్ని పెంచి పంట అధిక దిగుబడులకు తోడ్పడుతాయి. రైతులందరూ తప్పకుండా పచ్చరొట్ట ఎరువుల్ని సాగు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పాకలపాటి వీరభద్రరావు, దిరిశాల సత్యనారాయణ , రామకృష్ణ చారి, వీరభద్రరావు, నరసింహారావు, రైతులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థికాభివృద్ధే సమైక్య లక్ష్యం..

**భరతమాత మండల సమాఖ్య పై అవినీతి ఆరోపణలు తగదు**

**సమాఖ్య అధ్యక్షులు పోలు రజిత, ఏపీఎం దేవానంద్**



హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 05(అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లాలో మహిళ సంఘాలకు ఆదర్శంగా నడుస్తున్న భరత మాత మండల సమాఖ్యను వ్యక్తిగత కక్షలతో అభాసుపాలు చేయవద్దని సమైక్య మండల అధ్యక్షులు పోలు రజిత, ఏపీఎం దేవానంద్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవనంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భీమదేవరపల్లికి చెందిన పి.లత అనే మహిళ సోమవారం మండల సమాఖ్యపై నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రజావాణిలో పిర్యాదు చేశారన్నారు. ఆమె గత 15 ఏండ్ల క్రితం నవ జ్యోతి గ్రామైఖ్య సంఘంలో నుండి బయటకు వచ్చిందని, ఇప్పుడు మళ్లీ సంఘంలో తీసుకోవాలంటే సంఘం సభ్యులు ఒప్పుకోలేదన్నారు. కొత్త సభ్యలతో నూతన సంఘం చేస్తామని తాము చెప్పిన అనవసర రాద్దాంతం చేస్తున్నారన్నారు. వ్యక్తిగత కక్షలతో మండల సమాఖ్య మంచి పేరును చెడగొట్టద్దన్నారు. భరతమాత మండల సమాఖ్యకు రెండు సార్లు జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డులు వచ్చాయని గుర్తు చేసారు. ఆదర్శవంతమైన మండల సమాఖ్య పై నిరాధార ఆరోపణలు చేయవద్దని హితవు పలికారు. ఏదైనా ఆరోపణలకు ఆధారాలు ఇస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రతి పేద మహిళను సంఘాలలో చేర్పించి వారి ఆర్థిక అభివృద్ధి కోసం కృషి చేయడమే సమైక్య లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్లు బాల సుందర్, నాగమణి, సదానందం, సతీష్, కరుణాకర్, వివోఏ లు పులి సరళ, రాణి, కవిత, మహిళా సంఘాల సభ్యురాళ్ళు పాల్గొన్నారు.

## రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి చరణ్ రెడ్డి జన్మదిన సందర్భంగా అన్నం సేవా ఫౌండేషన్ అన్నదాన కార్యక్రమం...





ఖమ్మం/ తల్లాడ జూలై 5 (అక్షరంన్యూస్)

ఖమ్మం : రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీ రామ్ రెడ్డి చరణ్ రెడ్డి జన్మదిన సందర్భంగా అన్నం సేవా ఫౌండేషన్ లో ఉన్న 260 మందికి కాంగ్రెస్ పార్టీ పిసిసి జనరల్ సెక్రటరీ శ్రీ రాంరెడ్డి గోపాల్ రెడ్డి , రాంరెడ్డి కృష్ణారెడ్డి లు అన్నదానం చేసినారు . ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని అలాగే ఉన్నత పదవులు మరెన్నో అందుకోవాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు . పాత లింగాల ముద్దుబిడ్డ రాంరెడ్డి వారి వారసులు శ్రీ రామ్ రెడ్డి చరణ్ రెడ్డి అని అన్నారు . తను నిరాడంబరులు మృదుస్వభావి కలవాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు ప్రముఖ సామాజికవేత్త కడవెండి వేణుగోపాల్ , అన్నం సేవా ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు , కేశవపట్నం శ్రీనివాస్ రావు , అమరేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు .

## టీఎస్‌పీఎస్సీ ముట్టడికి తరలివెళ్తున్న బీజేవైఎం నాయకుల అరెస్ట్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 05/ అక్షరం న్యూస్ : భారతీయ జనతా యువమోర్చా తలపెట్టిన టీఎస్‌పీఎస్సీ కలెక్టరేట్ ల ముట్టడి కార్యక్రమాన్ని అణిచివేసే దిశగా పోలీసులతో బీజేవైఎం నాయకులను అత్తాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉద్యమాలను అణచివేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండ్డిపడ్డారు. అక్రమంగా అరెస్టుల చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువమోర్చా మీడియా కో ఆర్డినేటర్ కుక్కునూరి కిరణ్ చారి, అత్తాపూర్ డివిజన్ యువమోర్చా అధ్యక్షులు సుల్గె మణికంఠ, సందీప్, బీజేవైఎం నాయకులను అరెస్ట్ చేసి రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## ఓటమి విజయానికి నాంది కావాలని, ఓటమికి నిరుత్సాహ పడొద్దు...

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



ఖమ్మం /తల్లాడ జూలై 5 (అక్షరంన్యూస్)

ఖమ్మం : ఓటమి విజయానికి నాంది కావాలని, ఓటమికి నిరుత్సాహ పడొద్దని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న యువతీ, యువకుల మధ్య కూర్చొని, సమస్యలు సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న యువతీ, యువకులతో మమేకమై పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాల్సిన విధానంపై అవగాహన కల్పించారు. ఎప్పుడు శ్రమపై దృష్టి పెట్టాలని, ఖచ్చితంగా ఫలితం వస్తుందని తెలిపారు. సిలబస్ ను అనుసరించాలని ఆయన అన్నారు. ఒకరినొకరు సహకరించుకోవాలని, తమకు తెలిసిన విషయాలు ఒకరినొకరు పంచుకోవాలని ఆయన అన్నారు. ఇంటిని, చదువును బ్యాలన్స్ చేరుకోవాలన్నారు. నిరాశ, నిస్పృహలకు లోనికావద్దని, ఆశావాహ దృక్పథంతో ముందుకు వెళ్లాలని అన్నారు. పరిస్థితులు లక్ష్య సాధనకు అడ్డంకులు కావని, అవకాశాలను విజయాలుగా మలచుకోవాలని అన్నారు. చదువుతో పాటు అరగంట ఆటలు, వ్యాయామానికి ఖచ్చితంగా కేటాయించాలన్నారు. మానసికంగా దృడంగా ఉండాలని, సమస్యలకు ఆందోళన చెందకుండా, పరిష్కారానికి యోచన చేయాలన్నారు. గ్రంథాలయ అవరణను కలెక్టర్ పరిశీలించారు. టాయిలెట్లు, త్రాగునీటి సమస్య ఉన్నట్లు తెలుపగా, పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రంధాలయాన్ని నిర్వహణ బాధ్యతలు, యువతీ, యువకులు ఒక జట్టుగా ఏర్పడి చేపట్టాలని, గ్రంథాలయ తాళంచెవులు తీసుకొని, తెరవడం, మూయడం బాధ్యత మీలో ఒకరికి వంతుల వారిగా అప్పగించాలని ఆయన అన్నారు. కావాల్సిన స్టడీ మెటీరియల్ వివరాలు సమర్పిస్తే, అందుబాటులో ఉంచడానికి చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా లైబ్రేరియన్ నాగన్న, తదితరులు ఉన్నారు.

## నేడు వరల్డ్ జోనోసిస్ డే

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 05/ అక్షరం న్యూస్ : వరల్డ్ జూనోసిస్ డే సందర్భంగా వెటర్నరీ కాలేజీలో, వెటర్నరీ క్లినికల్ కాంప్లెక్స్ నందు ఉచిత రేబిస్ టీకాలు పెంపుడు జంతువులకు శనివారం ఇవ్వనున్నట్లు నిర్వాహాకులు తెలిపారు. అందులో భాగంగా వివిధ కంపెనీ ప్రతినిధులు వాళ్ల పాల్గొనడం వల్ల ప్రోడక్ట్ డీటెయిల్స్, అదేవిధంగా వ్యాక్సిన్లు పనిచేసే విధానం వ్యాక్సిన్లు ఏ విధంగా పనిచేస్తాయని, రాబీస్ ను ఎలా నివారించుకోవాలి మనుషులకు రాకుండా, వాళ్ళ యొక్క కుక్కలకి పిల్లులకు రేబిస్ వ్యాధి సోకకుండా నివారణ చర్యలు ఎలా తీసుకోవాలనే అంశంపై పీవీ నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటీలోని రాజేంద్రనగర్ వెటర్నరీ కళాశాల ప్రాంగణంలో వెటర్నరీ క్లినికల్ కాంప్లెక్స్ ను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేటెడ్ డాక్టర్ ఉదయ్ కుమార్, ప్రొఫెసర్ రామచంద్రరెడ్డి , అసోసియేట్ ప్రొఫెసర్ రామ్ సింగ్, ప్రొఫెసర్ కేసీఎస్ రెడ్డి, ప్రొఫెసర్ వెంకటరమణ, ప్రొఫెసర్ డా సతీష్ కుమార్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గోపాలకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జయశ్రీ, విద్యార్థిని విద్యార్థులు నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాటిన ప్రతి ఒక్క మొక్కను విధిగా ప్రజలు సంరక్షించాలి

- ప్రతి ఇంటికి హెూమ్ ప్లాంటేషన్ ద్వారా 6 మొక్కల పంపిణీ
- పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్



పెద్దపల్లి టౌన్ జూలై 05 అక్షరం న్యూస్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహెూత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బంది మరియు మెప్మా అర్పిలతో కమిషనర్ ఆకుల వెంకటేష్ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలోని అన్ని వార్డుల్లో వార్డు కౌన్సిలర్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి మున్సిపల్ నర్సరీల ద్వార హెూమ్ ప్లాంట్స్ క్రింద ఆరు మొక్కలు పూలు పండ్లు మరియు నీడ నిచ్చే మొక్కలను ఇండ్లలో పంపిణీ చేయాలని అలాగే ఆవెన్యూ ప్లాంటేషన్ ద్వార ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలు మందిరాలు కమ్యూనిటీ హల్స్ మరియు స్మశాన వాటికలు చెరువు కట్టల పైన రోడ్ల వెంబడి ఎస్సారెస్పీ కాలువల పైన మొక్కలు నాటాలని అలాగే మొక్కలు నాటే సందర్భంలో విద్యుత్ లైన్ల క్రింద కానీ మంచినీటి పైప్లైన్ల పైన గాని నాటకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు విధిగా నాటిన మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత సంబంధిత వార్డ్ ఆఫీసర్స్ మరియు మెప్మా ఆర్పీలు పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని అలాగే ప్రతి ఇంటికి అందించిన మొక్కలను విధిగా ఇంటి యజమానులతో నాటించి నాటిన మొక్కలను రిజిస్ట్రార్ నందు రికార్డు చేస్తూ వాటి బాధ్యత ఇంటి యజమానులతో పాటు మున్సిపల్ సిబ్బంది మరియు ఆర్పీలు బాధ్యత వహించాలని అన్నారు ఇంత చక్కటి బృహత్తరమైన కార్యక్రమంలో నిర్లక్ష్యం వహించినచో వారిపై శాఖపరమైన చర్యలు తీసుకొనబడునని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్ ఏఈ సతీష్ మరియు మున్సిపల్ మెప్మా సిబ్బంది పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు వహించాలి : మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 05/ అక్షరం న్యూస్ : సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు తమ వంతు ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్ అన్నారు. శుక్రవారం కాళీ మందిర్ చౌరస్తా వద్ద సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ ని జెండా ఊపి మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల విజృంభించే ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రధానంగా డెంగ్యూ, మలేరియా రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఇంటి వాతావరణంలో నీరు నిల్వకుండా, పూల కుండీలలో నీరు తీయుట, కొబ్బరి బొండాలను నిల్వ చేయకుండా, దోమల రాకుండా జాలిలు వాడటం, మస్కిటో రిపేలెంట్స్ ఉపయోగించాలని తెలిపారు. ప్రతీ శుక్రవారం ప్రతీ కాలనీలో డ్రై డే ఫ్రైడే నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ బి. శరత్ చంద్ర, 20 వ డివిజన్ కార్పొరేటర్ సాయి సాగర్ గౌడ్, 11 వ డివిజన్ కార్పొరేటర్ అస్లాం, మేనేజర్ వేణుగోపాల్ రెడ్డి, డీఈఈ జి. యాదయ్య, ఏఈఈ రాజకుమార్, ఆర్ఐలు శివ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్, టీఎంసీ శ్రీలత, జూనియర్ అసిస్టెంట్లు శ్రీశైలం, సూర్యప్రకాష్, కిష్టయ్య, శంకరయ్య, వెంకటప్ప, రవి, వర్క్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, మెప్మా మహిళలు, శానిటరీ జవాన్లు, స్వీపర్లు పాల్గొన్నారు.

# చిత్రోదయం

## భారతీయుడు-2 రన్‌టైమ్ 3.04 గంటలు

సెన్సార్ బోర్డు యూ/ఏ సర్టిఫికెట్




హైదరాబాద్, జూలై 05 అక్షరంన్యూస్)
ప్రముఖ నటుడు కమల్ హాసన్ హీరోగా శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'భారతీయుడు 2'సినిమా 'భారతీయుడు'కు సీక్వెల్‌గా వస్తోంది. తాజాగా ఈ యాక్షన్ థ్రిల్లర్ సెన్సార్ పూర్తి చేసుకుంది. కొన్ని సూచనలు ఇస్తూ సెన్సార్ బోర్డు దీనికి యూ/ఏ సర్టిఫికెట్ ఇచ్చింది. 'భారతీయుడు 2' రన్‌టైమ్ ఏకంగా 3.04 గంటలు ఉంది. కొన్ని సన్నివేశాల్లో ఉపయోగించిన పదాలను మ్యూట్ చేయాలని సెన్సార్ బోర్డ్ చిత్రబృందాన్ని సూచించింది. ఇంత నిడివి ఉన్న చిత్రాలు ప్రేక్షకులను ఆకట్టుకోవాలంటే అందుకు తగిన కథ, కథనాలు ఉండాలి. అయితే శంకర్ ఈ విషయంలో పూర్తి విశ్వాసంతో ఉన్నారు. దీని గురించి ఆయన మాట్లాడుతూ అన్ని సన్నివేశాలు అద్భుతంగా వచ్చాయన్నారు. జులై 12న ఈ సినిమా విడుదల కానుంది.ఇటీవల వచ్చిన 'యానిమల్', 'సలార్', 'కల్కి 2898 ఏడీ' చిత్రాలు మూడు గంటలకు పైగా రన్‌టైమ్‌తో విడుదలయ్యాయి. ఇప్పుడు వీటి జాబితాలో కమల్ హాసన్ 'భారతీయుడు 2' చేరింది. ఆ సినిమాలన్నీ విజయం సాధించి కలెక్షన్ల వర్షం కురిపించాయి. ఇప్పటికే 'భారతీయుడు 2'పై భారీ అంచనాలున్న నేపథ్యంలో ఈ చిత్రం కూడా మంచి వసూళ్లు సాధించడం ఖాయమని సినీప్రియులు అభిప్రాయ పడుతున్నారు. 'భారతీయుడు' 1996లో శంకర్ దర్శకత్వంలో వచ్చి సంచలనం సృష్టించింది. సేనాపతి పాత్రలో కమల్ ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'భారతీయుడు 2' మరోసారి మ్యాజిక్ చేసేందుకు సిద్ధమైంది. అవినీతిపై ఉద్దం చేసే లక్ష్యంతో చిత్ర కథ నడవనుంది.

## వినూత్న కథాంశంతో ..సరిపోదా శనివారం మూవీ




హైదరాబాద్, జూలై 05 (అక్షరంన్యూస్))
'సరిపోదా శనివారం'తో సినీప్రియుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు నాని. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రాన్ని వివేక్ ఆత్రేయ తెరకెక్కిస్తున్నారు. డీవీవీ దానయ్య, కల్యాణ్ దాసరి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రియాంక అరుల్ మోహన్ కథానాయిక. ఎస్.జె.సూర్య కీలక పాత్ర పోషిస్తున్నారు. నాని ఇందులో సూర్య అనే పాత్రలో కనిపించనున్న సంగతి తెలిసిందే. ఆ పాత్రకు సంబంధించిన రెండో లుక్‌ను గురువారం విడుదల చేశారు. శనివారాల్లో యాక్షన్ కోణంలో హింసాత్మకంగా కనిపించే సూర్య.. మిగిలిన రోజుల్లో ఎలా ఉంటాడన్నది ఈ ప్రచార చిత్రంతో చూపించారు. నాని ఆ పోస్టర్‌లో పక్కింటి కుర్రాడి తరహాలో బైక్‌పై చిరునవ్వులు చిందిస్తూ రావడం కనిపించింది. 'వినూత్నమైన కథాంశంతో రూపొందుతోన్న యాక్షన్ చిత్రమిది. దీంట్లో నాని పాత్ర రెండు కోణాల్లో కనిపిస్తుంది. ప్రస్తుతం చిత్రీకరణ ముగింపు దశలో ఉంది' అని చిత్రవర్గాలు తెలిపాయి. ఇది ఆగస్టు 29న థియేటర్లలోకి రానుంది. సంగీతం: జేక్స్ బిజోయ్, ఛాయాగ్రహణం: జి.మురళి.

## ఎన్‌ఆర్‌కె 21 టైటిల్‌తో నందమూరి కళ్యాణ్ రామ్ తాజా చిత్రం

నందమూరి కళ్యాణ్ రామ్ తాజాగా నటిస్తున్న కొత్త చిత్రం ఎన్ఆర్‌కె 21.. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహిస్తున్నాడు. ఎన్టీఆర్ ఆర్ట్స్, అశోక క్రియేషన్స్ అశోక్ వర్ధన్ ముప్పా , సునీల్ బలుసు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్ పరిసరాల్లో శరవేగంగా జరుగుతోంది. అయితే ఈ రోజు కళ్యాణ్ రామ్ జన్మదినం సందర్భంగా మేకర్స్ సినిమా నుంచి ఓ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసి కళ్యాణ్ రామ్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆ పోస్టర్‌లో చుట్టూ మనుషులు అగ్నికి అహుతై ఉండగా చేతిలో నిప్పుతో కల్యాణ్ రామ్ ఉన్న లుక్‌ను విడుదల చేసారు.

# అసలు కథంతా ముందున్నది






## కల్కి సీక్వెల్‌పై నాగ్ అశ్విన్ వ్యాఖ్య

హైదరాబాద్, జూలై 05 అక్షరంన్యూస్)
ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిన 'కల్కి 2898 ఏడీ' ప్రభంజనం సృష్టిస్తోంది. ఈ చిత్రానికి సీక్వెల్ ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే నిర్మాత పలు సందర్భాల్లో దాని గురించి మాట్లాడారు. తాజాగా మొదటిసారి నాగ్ అశ్విన్ 'కల్కి' సీక్వెల్‌పై స్పందించారు. అసలు కథ మొదలయ్యేది పార్ట్2లోనే అంటూ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. సీక్వెల్‌కు సంబంధించి నెలరోజుల షూటింగ్ చేశాం. దానిలో 20శాతం బెస్ట్‌గా వచ్చింది. ఇంకా ముఖ్యమైన యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరించాల్సి ఉంది. వాటిని కొత్తగా ప్రారంభించాలి. ఈ సీక్వెల్‌లో కమల్ హాసన్, ప్రభాస్ , అమితాబ్ మధ్య భారీ యాక్షన్ సన్నివేశాలుంటాయి. అశ్వత్థామ, కర్ణుడు, యాస్కిన్‌ల మధ్య శక్తిమంతమైన ధనుస్సు కీలకం కానుందని అన్నారు. యాస్కిన్ పాత్రకు సీక్వెల్‌లో నిడివి ఎక్కువ ఉంటుందని ఇటీవల కమల్ కూడా చెప్పారు. దీంతో 'కల్కి2'పై ఆసక్తి పెరిగింది. ఈ సినిమాకు వస్తోన్న ఆదరణపై నాగ్ అశ్విన్ సంతోషం వ్యక్తం చేశారు. 'ప్రేక్షకులు దీన్ని ఎంతగానో ఎంజాయ్ చేస్తున్నారు. ఎంతోమంది ఆడియన్స్ ఒకసారి కంటే ఎక్కువసార్లు దీన్ని వీక్షిస్తున్నారు. సినిమా విజయం సాధించిందని చెప్పడానికి అదే సంకేతం' అంటూ ప్రేక్షకులకు ధన్యవాదాలు చెప్పారు.జూన్ 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'కల్కి' కలెక్షన్లలో రికార్డులు సృష్టిస్తోంది. ఇప్పటి వరకు రూ.700కోట్లకు పైగా వసూళ్లు చేసినట్లు చిత్రబృందం తెలిపింది. త్వరలోనే ఈ సైన్స్ ఫిక్షన్ రూ. 1000 కోట్ల క్లబ్‌లో చేరడం ఖాయమని అభిమానులు అంటున్నారు. ఆడియన్స్‌ను కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లిన ఈ చిత్రంలో అగ్ర నటులు అమితాబ్ బచ్చన్.. అశ్వత్థామగా, కమల్ హాసన్.. సుప్రీం యాస్కిన్‌గా ఆకట్టు కున్నారు. విజయ్ దేవరకొండ, దుల్కర్ సల్మాన్ అతిథి పాత్రలతో అలరించారు. బౌంటీ ÷టైర్ భైరవగా సందడి చేసిన ప్రభాస్.. చివరిలో కర్ణుడిగా కనిపించి పార్ట్ 2పై మరిన్ని అంచనాలు పెంచేశారు. ఇప్పుడు నాగ్ అశ్విన్ కామెంట్స్‌తో అవి రెట్టింపయ్యాయి.

# క్రీడోదయం

## ఒరిజినల్ ప్రపంచకప్ ట్రోఫీ ఎక్కడుంది?

హైదరాబాద్, జూలై 05 అక్షరంన్యూస్)
సుమారు 17 ఏళ్ల తర్వాత చారిత్రాత్మక టీ20 ప్రపంచకప్‌ను టీమిండియా గెలిచిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే బార్బోడోస్ నుంచి భారత్‌కు తిరిగొచ్చిన రోహిత్ శర్మ అండ్ కో.. గురువారం టీమిండియా ముంబైలో విజయోత్సవ పరేడ్‌ను నిర్వహించింది. ఈ తరుణంలో ఓ వార్త సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. టీమిండియా వద్ద ఉన్నది ఒరిజినల్ ట్రోఫీ కాదు.! మరి ఒరిజినల్ ఎక్కడుందో తెలుసా.? వెస్టిండీస్, యూఎస్ సంయుక్తంగా నిర్వహించిన టీ20 ప్రపంచకప్ ట్రోఫీ కోసం వివిధ దేశాలు తలబడ్డాయి.



ఇందులో టీమిండియా ఫైనల్‌కు చేరుకొని విశ్వవిజేతగా నిలిచింది. అయితే రోహిత్ అండ్ కో తమతో పాటు భారత్‌కి తీసుకొచ్చింది ఒరిజినల్ ట్రోఫీ కాదు. ఐసీసీ తమ టోర్నమెంట్లకు సంబంధించిన ఒరిజినల్ ట్రోఫీలను కేవలం ఫోటోషూట్స్‌కి మాత్రమే అందిస్తుంది. విజేతలు తమ దేశానికి తీసుకెళ్లేందుకు అచ్చం అలాంటిదే ఇయర్, ఈవెంట్ లోగోతో డూప్లికేట్ సిల్వర్‌వేర్ ట్రోఫీని ఐసీసీ స్వయంగా తయారు చేసి అందిస్తుంది. గెలిచిన జట్టు పేరు చెక్కబడిన ఒరిజినల్ ట్రోఫీ దుబాయ్‌లోని ఐసీసీ ప్రధాన కార్యాలయంలోనే ఉంటుంది. కాగా, ఈ ఒక్క సీజన్‌కు మాత్రమే ఐసీసీ ఇలా చేయలేదు. ఇప్పటివరకు ప్రతీ టోర్నమెంట్‌కు.. ఇలానే డూప్లికేట్ సిల్వర్‌వేర్ ట్రోఫీని తయారు చేస్తూ వస్తోంది ఐసీసీ.

## జింబాబ్వే టూర్‌లో సంచలనాలకు సిద్ధమైన వాషింగ్టన్ సుందర్

టీమ్ ఇండియా ప్రముఖ ఆల్ రౌండర్ ఆటగాడు రవీంద్ర జడేజా అంతర్జాతీయ టీ20కి రిటైర్మెంట్ ప్రకటించాడు. టీ20 ప్రపంచకప్‌లో భారత జట్టు టైటిల్ గెలిచిన వెంటనే జడేజా ఈ ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పాడు. తొలుత విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించగా, ఆ తర్వాత జడేజా కూడా రిటైర్మెంట్ ప్రకటించాడు. రవీంద్ర జడేజా రిటైర్మెంట్ తర్వాత భారత జట్టులో భారీ లోటు కనిపిస్తుంది. మూడు విభాగాల్లోనూ జడేజా కీలక పాత్ర పోషించాడు. స్పిన్ బౌలింగ్‌తో పాటు, అతను బ్యాటింగ్ చేస్తున్నప్పుడు కొన్ని అద్భుతమైన షాట్లు కూడా ఆడాడు. తక్కువ బంతుల్లో ఎక్కువ పరుగులు చేయడంలో ప్రవీణుడు. అతని ఫీల్డింగ్ కూడా అద్భుతంగా ఉంటుంది. జడేజా తన అంతర్జాతీయ టీ20 కెరీర్‌లో 74 మ్యాచ్‌ల్లో 515 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో 54 వికెట్లు తీశాడు.ఇప్పుడు టీ20లో జడేజా తర్వాత అతని స్థానాన్ని ఎవరు భర్తీ చేస్తారనేది ప్రశ్నగా మారింది. అక్షర్ పటేల్ ఇప్పటికే జట్టులో ఉన్నాడు. అతను ఆడటం ఖాయం. అయితే టీమ్ ఇండియాకు వాషింగ్టన్ సుందర్ రూపంలో మరో ఆప్షన్ కూడా ఉంది. జడేజాలాగే సుందర్ కూడా బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ సమర్థుడు. అతనికి చాలా అనుభవం ఉంది. ఇంతకు ముందు కూడా టీమ్ ఇండియాకు ఆడాడు. వాషింగ్టన్ సుందర్ భారత్ తరపున ఇప్పటివరకు మొత్తం 4 టెస్టులు, 19 వన్డేలు, 43 టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు ఆడాడు. దీంతో అతడు భారత జట్టుకు కొత్త కాదని అర్థమవుతోంది. ఇప్పటి వరకు జడేజా, అక్షర్ పటేల్, అశ్విన్ ఉండటంతో సుందర్ జట్టులో చోటు దక్కించుకోలేక పోయినా ఇప్పుడు సువర్ణావకాశం వచ్చింది. ప్రస్తుతం జింబాబ్వే టూర్‌లో ఉన్న అతను అక్కడ బాగా రాణిస్తే రవీంద్ర జడేజాకు ప్రత్యామ్నాయంగా ఎదగగలడు. అక్షర్ పటేల్ రేసులో ముందంజలో ఉండవచ్చు. కానీ, వాషింగ్టన్ సుందర్ కూడా బలమైన వాదనను వినిపించవచ్చు. ఇప్పుడు అతనికి భారత జట్టులో అవకాశం దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. జింబాబ్వేతో జరిగే తొలి టీ20 మ్యాచ్‌కి టీమిండియా ప్రాబబుల్ ప్లేయింగ్ 11: శుభమాన్ గిల్ (కెప్టెన్), రుతురాజ్ గైక్వాడ్, అభిషేక్ శర్మ, ధ్రువ్ జురెల్, రియాన్ పరాగ్, జితేష్ శర్మ, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, అవేష్ ఖాన్, ఖలీల్ అహ్మద్, ముఖేష్ కుమార్/తుషార్ దేశ్‌పాండే.

# చర్చలు ఎల్లవేళలా ఆహ్వానించదగ్గవే !






హైదరాబాద్, జూలై 05 అక్షరంన్యూస్)

రౌతు చురుకుగా ఉంటే..గుర్రం దౌడు తీస్తుంది. లేకుంటే నింపాదిగా నడుస్తుందన్నది సామెత. ఏ రాష్ట్రమైనా అభివృద్ధిలో పరుగు తీయాలంటే సమర్థుడైన నాయకుడు ఉండాలి. రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా చేసుకుని పాలన సాగిస్తే...ప్రజల తప్పకుండా ఆదరిస్తారు. వారినే అందలం ఎక్కిస్తారు. ఈ ఒక్క సూత్రంతో పాలన సాగిస్తే అటు రాష్ట్రాలు అభివృద్ధి చెందడంతో పాటు...ఇటు నాయకులు కూడా మంచి పేరు సంపాదించు కుంటారు. తెలంగాణ ఉద్యమంలో ప్రజలంతా నేతలను దౌడుయించారు. రాష్ట్ర విభజన తరవాత ఓ రకంగా చెప్పాలంటే రెండు తెలుగు రాష్ట్రాలు ఆగమయ్యాయి. గత పదేళ్లలో తెలంగాణను విధ్వంసం చేసిన ఘన చరిత్ర కెసిఆర్‌ది. ఎపిని గత ఐదేళ్లలో దివాళా తీయించిన ఘనుడు వైఎస్ జగన్. వీరిద్దరి కారణంగా ఉమ్మడి ఎపిలో లేని సమస్యలు, అప్పులు ఇరు తెలుగు రాష్ట్రాలకు అంటుకున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్వల్ప అప్పుల్లో ఉంటే ఇప్పుడు రమారమి 20 లక్షల కోట్ల అప్పుల్లో రెండు తెలుగు రాష్ట్రాలు ఉన్నాయి. అంటే విబజన వల్ల మంచి జరిగిందా లేక చెడు జరిగిందా అన్నది ఆలోచన చేయాలి. అప్పులు చేసిన రెండు కుటుంబాలు మాత్రమే బాగుపడ్డాయి. ఇకపోతే విభజనకు శ్రీకారం చుట్టిన నాటి యూపిఎ సర్కార్ విభజన సమస్యలపై స్పష్టత లేకుండా కాగితం చింపినట్లు చింపి పారేసింది.ఎవరి ఆస్తులు వారికి పంపి పెద్దతరహా లో పంచాయితీ చెప్పకుండా వదిలేసింది. ఈ క్రమంలో చర్చలు జరపాలని ఇరు రాష్ట్రాల సిఎంలు ముందుకు రావడం, అందుకు శనివారం హైదరాబాద్వ ఏదిక కావడం ఆహ్వానించదగ్గ పరిణామంగా చెప్పుకోవాలి. దీంతో పదేళ్లుగా నానుతన్న కొన్ని సమస్యలకయినా పరిష్కారం దక్కగలదు. ఇకపోతే విభజన వల్ల అటు జగన్ కుటుంబం, ఇటు కెసిఆర్ కుటుంబ, వారిని నమ్ముకున్న కొందరి కుటుంబాలు మాత్రమే బాగుపడ్డాయి. అప్పులు మాత్రం ప్రజల నెత్తిన పడ్డాయి. బిజెపి కూడా గత పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్నా సమస్యలను పరిష్కరించలేదు. అందుకు చొరవ కూడా చూపలేదు. బిజెపి సమర్థతకు ఇది నిదర్శనంగా చూడాలి. హైదరాబాద్ నుంచి నిజామాబాద్, కరీంనగర్ వెళ్లే రహదారిలో ఉన్న ఆర్మీభూములను కొంత వదులుకుంటే ..రోడ్డు వేయడానికి కుదురుతుంది. గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి వాళ్లు ఇలాంటి చిన్న సమస్యలను కూడా పరిష్కరించలేని అసమర్థ నేతలుగా నిరూపించుకున్నారు. ఇకపోతే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగిన రెండు రాష్ట్రాల్లో కొత్త ప్రభుత్వాలు ఏర్పడిన,పదేళ్ల తర్వాత కూడా ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి గత ముఖ్య మంత్రులు ఏనాడూ చొరవచూపలేదు. కెసిఆర్, జగన్ మీటింగ్‌లు పెట్టుకున్నా సమస్యలపై చర్చించలేదు. పరస్పరం స్వార్థ ప్రయోజనాలు, ఆస్తులు కాపాడుకునేలా చర్చ చేశారు తప్ప , విభజన సమస్యలపై ఏనాడూ దృష్టి సారించలేదు. ఈ తరుణంలో ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో కొత్తగ ఆసిఎంలుగా బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు తమ స్థాయిలో సమావేశం కావాలని నిర్ణయించడం ఆహ్వానించదగ్గ పరిణామంగా చూడాలి. చర్చలు మొదలయితే..ఎక్కడో ఒక దగ్గర దానికి పరిష్కారం దక్క గలదు. ఒక్కసారి సమావేశంలోనే సమస్యలన్నీ పరిష్కారం కావాలనో,అవుతాయనో అశించడం కూడా సరికాదు. ఇలాంటి సమావేశాల ద్వారా మున్ముందు కొన్ని సమస్యలయినా పరిష్కారం కాగలవు. ఉదాహరణ కు భద్రాచలంను అనుకుని ఉన్న ఐదు గ్రామాల సమస్య కొలిక్కి రావచ్చు. చర్చల కోసం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవ తీసుకోవడం, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంసిద్ధత సిద్దంగా ఉండడంతో ఇరువురిలోనూ సమస్యల పరిష్కారానికి నిజాయితీ కనిపిస్తోంది. చంద్రబాబు సిఎం అయినప్పుడు కెసిఆర్ తెలంగాణలో సిఎంగా ఉండడంతో ఇరు రాష్ట్రాల మధ్య సమస్యలు కాదుకదా.. చంద్రబాబుపై కెసిఆర్‌కు ఓ రకమైన శతృత్వం ఉండేది. తాజాగా ఇరు ముఖ్యమంత్రుల మధ్య వ్యక్తిగత వైషమ్యాలు లేవు. ఉభయ తెలుగు రాష్ట్ర ప్రభుత్వాల మధ్యనే కాకుండా సోదరులైన ప్రజల మధ్య కూడా స్నేహ సంబంధాలు కొనసాగాలన్న ఆకాంక్ష కూడా ఉంది. కాబట్టి పట్టువిడుపులతో ఇద్దరూ ప్రయత్నిస్తే ఈ ఒక్క సమావేశంలోనే అన్ని సమస్యలు పరిష్కారం కాకున్నా, మున్ముందు దారి ఏర్పడగలదు.ఎంతటి జటిల సమస్యలనైనా చర్చల ద్వారా పరిష్కారం చేసుకోవచ్చు. ఉమ్మడి సంస్థల విభజన, ఆస్తుల పంపకాలు, ఆర్థిక లావాదేవీలు, ఇతర అనేక అపరిష్కృత సమస్యలు ఉన్నా ఇవన్నీ ప్రభుత్వాల స్థాయిలో ఉన్నవి మాత్రమే. వీటిని చర్చించి, పట్టువిడుపులతో సాగితే సమస్యలకు పరిష్కారం లభించగలదు. అలాగే అంతర్ రాష్ట్ర జల వివాదాలు కూడా చర్చించుకుంటే ఇరు రాష్ట్రాల ప్రయోజనాలు నెరవేరుతాయి. గతంలో కేసీఆర్, జగన్మోహన్ రెడ్డి ఇరువురూ పలుమార్లు సమావేశ మైనా జల జగడాల గురించి గాని, ఇతర అపరిష్కృత సమస్యలు గాని చర్చ చేయలేదు. ప్రస్తుత ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి సమావేశం కావడం ద్వారా కృష్ణా, గోదావరి జలాల పంపిణీని ఓ స్థాయికి తీసుకుని రాగలరు. గత పదేళ్లుగా కేసీఆర్ అమలు జరిపిన భావోద్వేగ విధానాల ఫలితంగా జరిగిన నష్టం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గమనంలోకి తీసుకోవాలి. రాష్ట్ర విభజన చట్టం సెక్షన్ 89 మేరకు విచారణ చేపట్టిన బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు పదేళ్లు గడచిపోయినా ఇంతవరకు బయటికి రాలేదు. తిరిగి మరో ట్రిబ్యునల్ ఏర్పడింది. ఇది ఎంత కాలం తీసుకొంటుందో ఎవరూ చెప్పలేరు. అప్పటి వరకు అన్నదమ్ముల్లా ఉన్న తెలుగు మధ్య జలజగడాలు కొనసాగవలసిందేనా అన్నది ఆలోచించాలి. సమస్యలు పరిస్కారం కాకపోవడం వల్ల ఈ పదేళ్ల కాలంలో అటు దక్షిణ తెలంగాణ, ఇటు రాయలసీమ తీవ్రంగా నష్టపోయాయి. ఇరు రాష్ట్రాల మధ్య సయోధ్య లేకపోవడం వల్ల గోదావరి, కృష్ణా జలాలు సముద్రంలో వృధాగా కలిసి పోతున్నాయి. ఇవన్నీ కూడా పరిగణనలోకి తీసుకుని పరస్పరం ఇచ్చిపుచ్చు కునే ధోరణిలో సాగాలి. ఎవరు ఎక్కువ..ఎవరు తక్కువ అన్న చర్చ రాకుండా చూసుకోవాలి. మొత్తంగా ప్రజలకు మేలు జరగాలి. ఇరు రాష్ట్రాలు ఆర్థికంగా బలపడాలి. అప్పుడే విభజనకు అర్థం ఉంటుంది. ఇరు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధిలో పోటీ పడే అవకాశం వస్తుంది.

# కృష్ణా,గోదావరి జలాలపై అధ్యయనం చేయాలి

**వృధాగా సముద్రంలోకి నీరు వెళ్లకుండా చూడాలి**

**అప్పుడూ ఇరు తెలుగు రాష్ట్రాలకు ప్రయజనం**



విజయవాడ,జూలై5 అక్షరంన్యూస్)

ఇరు తెలుగు రాష్ట్రాల మధ్య ప్రధానంగా పెండింగ్‌లో ఉన్న అతిపెద్ద సమస్యల జల వివాదం. జలాల పంపిణీపై స్పష్టత లేకుండా పోయింది. కేంద్రం కూడా నాన్చివేత ధోరణి అవలంబించింది. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యులన్ కూడా ఎటూ తేల్చలేదు. దీంతో రాయలసమీ, దక్షిణ తెలంగాణ రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతున్నాయి. కృష్ణా జలాల అంశంలో దక్షిణ తెలంగాణ, రాయలసీమ వాసుల పరిస్థితి దారుణంగా ఉంది. వర్షాలు బాగా పడి కృష్ణమ్మ పొంగుతున్నా వాటిని ఉపయోగించుకనే పరిస్థితి లేకుండా పోయింది. వృధా నీటిని సముద్రంలోకి పంపడం ద్వారా నోరెళ్లబెడుతున్నాము. జల జగడాలకు సంబంధించి ఇరువురు సిఎంలు ముందుగా ఈ అంశం పరిగణనలోకి తీసుకోవాలి. దక్షిణ తెలంగాణ ప్రాంతంలోనూ, రాయలసీమలోనూ పెండింగ్ ప్రాజెక్టులు గాని కొత్త ప్రాజెక్టులు గాని పట్టాలెక్కాలంటే ట్రిబ్యునల్ తీర్పులతో ఇప్పట్లో సాధ్యం కాదు, ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో రాజీపడి వ్యవహరిస్తేనే అది సాధ్యమవుతుంది. వాస్తవంలో నీటి లభ్యత ఎంత అనేది ముందుగా అంచనాకు రావాలి. నీటి లభ్యత ఎక్కువగా ఉన్నపుడు లేక తక్కువగా ఉన్నపుడు ఆ మేరకు ఇరు రాష్ట్రఉల వాడుకోవాలన్న ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలి. అప్పుడే గొంతెండిపోతున్న దక్షిణ తెలంగాణ ప్రాంత ప్రజలతో పాటు నిత్య క్షామపీడిత ప్రాంతమైన రాయలసీమకు నీటి సమస్య తీరగలదు. పాలమూరులో చేపట్టిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి నీటి కేటాయింపుల్లో బ్రేక్ పడింది. ఈ మధ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రిని కలిసినపుడు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కోరారు. నీటి కేటాయింపులు జరిగితే తప్ప ఆ ప్రాజెక్టు ముందుకు సాగదు. ఆంధ్రప్రదేశ్ సహకరిస్తే గాని ఇది సాధ్యం కాదు. మరోవైపు ఆంధప్రదేశ్‌కు చెందిన కెసి కెనాల్‌కు నీటి కేటాయింపులు ఉన్నాయి. 2.65 లక్షల ఎకరాల ఆయకట్టు గల ఈ పథకానికి కేవలం 1.25 టియంసిలు నీటి సామర్థ్యం గల సుంకేసుల బ్యారేజీ ఒక్కటే దిక్కు. 20 టియంసిల సామర్థ్యంతో గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మించాలంటే తెలంగాణ భూభాగం లో ముంపు వస్తుంది. తెలంగాణ అనుమతి ఇస్తేనే ముందుకు సాగుతుంది. రెండు రాష్ట్రాలకు ఉపకరించే సిద్దేశ్వరం అలుగు నిర్మాణం జరగాలన్నా తెలంగాణ ఆమోదం తప్పనిసరి. ఇలా పరస్పరం పీటముడి వేసుకున్న సమస్యలు ఇందులో ఉన్నాయి. శ్రీశైలం జలాశయానికి 2040 టియంసిల జలాలు వస్తే, 1330 టియంసిల నీళ్లు సముద్రం పాలయ్యాయి. రెండు రాష్ట్రాలు సఖ్యతగా ఉండివుంటే బచావత్ ట్రిబ్యునల్ తీర్పు మేరకు నికర జలాలు 811 టియంసిలు పోగా, క్యారీ ఓవర్ కింద అనుమతించిన 150 టియంసిలు శ్రీశైలం, సాగర్ జలాశయాల్లో నిల్వ చేసుకొని ఉండవచ్చు. అదే జరిగివుంటే 2024 వేసవిలో హైదరాబాద్ జంటనగరాల తాగునీటి కోసం సాగర్ నుండి ఎత్తిపోతలు తప్పేవి. ట్రిబ్యునల్ తీర్పు వచ్చే వరకు ఈ సంక్షోభం కొనసాగకుండా తెరదించవలసిన కర్తవ్యం ముఖ్యమంత్రులుగా చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి మీద ఉంది. రాజకీయ ప్రయోజనాలు విస్మరించి, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని చర్చలు జరితేనే ప్రయోజనం ఉంటుంది. బచావత్ ట్రిబ్యునల్ తీర్పుతో తెలంగాణకు అన్యాయం జరిగిందనే వాదన ఉంది. అయితే ఈ అన్యాయం బేసిన్‌లోని అన్ని రాష్ట్రాల మధ్య నీటి వాటాలు పంచినపుడు జరిగిందనే అంశం విస్మరించ కూడదు. రాయలసీమ వాసులు తమకూ అన్యాయం జరిగిందనే భావనతో ఉన్నారు. బచావత్ ట్రిబ్యునల్ కూడా 1969కి నిర్మింపబడిన లేక నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను ప్రాతిపదికగా తీసుకొని కృష్ణా జలాలను బేసిన్‌లోని అన్ని రాష్ట్రాల మధ్య పంపిణీ చేసింది. తదుపరి 2004లో వచ్చిన బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ కూడా బచావత్ ట్రిబ్యునల్ పంపిణీ చేసి, వినియోగంలో ఉన్న నీటి కేటాయింపుల జోలికి వెళ్లలేదు. ప్రస్తుతం విచారణ జరుపుతున్న బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ ఎలాంటి తీర్పు ఇస్తుందో తెలియదు. బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ మరొక 448 టియంసిల నికర మిగులు జలాలు బేసిన్ మొత్తం మీద ఉంటాయని అంచనా వేసింది. సుప్రీంకోర్టు స్టేతో ఉన్న బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు అమలుకు రావచ్చు. అదే జరిగితే కృష్ణలో మరొక 285 టియంసిల నీళ్లను ఎగువ రాష్ట్రాలు తన్నుకుపోతాయి. బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ కర్ణాటకకు ఏకంగా 170 టియంసిలు కేటాయించింది. పైగా ఆల్మట్టి ఎత్తు 525 మీటర్లకు పెంచుకొనే వెసులుబాటు కల్పించింది. అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు నికరంగా దక్కేది కేవలం 38 టియంసిలు మాత్రమే. కాగా విద్యుదుత్పత్తి పేర మహారాష్ట్ర పశ్చిమ కనుమల నుండి ఎంత నీరు సముద్రం పాలు చేస్తోందో గణాంకాలు లేవు. ఈ కారణంగా ముందుగా గోదావరి, కృష్ణా జలాలలను అవసరం మేరకు ఎలా ఉపయోగించుకోవాలన్నది ఆలోచన చేయాలి. దీనివల్ల ఇరు ప్రాంతాల ప్రజలకు మేలు జరగగలదు.

## బిజెపి కొత్త అధ్యక్షుడి కోసం కసరత్తు !

- కొలిక్కి రాని ఎంపిక వ్యవహారం
- ఎవరికి వారే తీవ్రంగా ప్రయత్నాలు




హైదరాబాద్,జూలై5 అక్షరంన్యూస్)

బీజేపీ మూల సిద్దాంతాలకు భిన్నంగా భారత రాజకీయాలకు అనుగుణంగా తీర్చిదిద్దడంలో మోడీ ద్వయం ఎప్పటికప్పుడు అవసరమైన ఎత్తులు వేస్తున్నారు. రాజకీయాలు చేస్తున్నారు. ప్రజలంతా బిజెపి వైపు ఆకర్శితులు అయ్యేలా చేసుకోగలుగుతున్నారు. ఈ క్రమంలో ప్రాంతీయ పార్టీలను తుడిచిపెట్టగలిగే సమర్థులను వెదుకుతున్నారు. పార్లమెంట్ ఎన్నికలు ముగియడంతో ఇప్పుడు తెలంగాణలో కొత్త అధ్యక్షుడి ఎంపిక జరగాల్సి ఉంది. ఎపిలో ఎంపిగా పురందేశ్వరి గెలుపొంది నందున ఆమెకు ఏదైనా కీలక పదవి అప్పగించే పరిస్థితి ఉందని అంటున్నారు. అలా జరిగితే ఇరు రాష్ట్రాలకు కొత్త అధ్యక్షుల అసవరం ఏర్పడుతుంది. లేకుంటే తెలంగాణకు మాత్రం నియామకం తప్పదు. తెలుగు రాష్ట్రాల్లో బిజెపి కొత్త అధ్యక్షుల నియామకం కేవలం ఆషామాషీగా చూడడం లేదు. బండి సంజయ్ అధ్యక్షుడిగా వచ్చిన తరవాతనే బిజెపి క్షేత్రస్థాయిలో వేళ్లూనుకుంది. ఇక్కడ పార్టీని బలోపేతం చేయడంలో బండి సంజయ్ పడ్డ కష్టం మరెవరూ గతంలో పడివుండరు. ఎపిలో సోము వీర్రాజు కూడా కొంత దూకుడు ప్రభావం కలసి వచ్చింది. ఈ ఇద్దరినీ మార్చాక ఇప్పుడు మళ్లీ కొత్తవారిని తీసుకోక తప్పడం లేదు. తెలంగాణలో కవితకు, కెసిఆర్ కుటుంబానికి వ్యతిరేకంగా బండి సంజయ్ తెగించి పోరాడాడు. ఎన్నికల సమయంలో పార్టీని బలోపేతం చేసిన వ్యక్తిని కాకుండా గతంలో పనిచేసిన కిషన్ రెడ్డిన నియమించడంలో ఔచిత్యం ఏమీ లేదు. కాంగ్రెస్‌ను అధికారంలోకి రాకుండా చూసేలా బిఆర్ఎస్, బిజెపిల మధ్య లోపాయకారి అవగాహన జరిగిందన్న ప్రచారం సాగింది. దేశంలో బీజేపీ పాలిత రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధిని చూసి.. తెలంగాణ ప్రజలు కూడా ఆ తరహా డబుల్ ఇంజన్ సర్కారును కోరుకుంటున్నారనే ప్రచారం బండి సంజయ్ బాగా ముందుకు తీసుకుని వెళ్లారు. గ్రామాల్లో కూడా కమలదళం జెండాలు ఎగిరాయి. బండిని తప్పించరని భావించినా అందుకు పూర్తి భిన్నంగా జరిగింది. ఎందుకిలా జరిగిందన్న తర్జనభర్జనల తరవాత కిషన్ రెడ్డి అధ్యక్షుడు అయ్యారు. ఆయన కేంద్రమంత్రి కావడంతో ఇప్పుడు మరోమారు కొత్త అధ్యక్షుడిని ఎంపిక చేయాల్సి ఉంది. అయితే బిజెపిలో పోటీ బాగా ఉంది. డికె అరుణ, దర్మపురి అర్వింద్, ఈటెల రాజేందర్, రఘునందన్ రావు, రామచంద్రరావు తదితరులంతా పోటీ పడుతున్నారు. రాజకీయాల్లో ఎవరి వ్యూహాలు వారివి. దేశంలో ఏ ప్రాంతీయ పార్టీనైనా చీల్చడమో, లొంగదీసుకోవడమో చేయగలిగిన శక్తి మోదీకి ఉన్నదని గత పరిణామాలు నిరూపిస్తున్నాయి. రాజకీయాల్లో ఏదైనా జరగవచ్చు. ఎందుకంటే దేశంలో మోడీ మార్క్ రాజకీయాలు చూస్తుంటే నిజమే కావచ్చన్న అభిప్రాయం కలగక మానదు. తెలంగాణలో 8 పార్లమెంట్ సీట్లు రావడం, బిఆర్ఎస్ క్రమంగా బలహీన పడడంతో ఇప్పుడు సమర్థుడైన వ్యక్తిని అధ్యక్షుడిని చేయాల్సి ఉంది. అందుకే బిజెపి ఆచాఇతూచి అడుగులు వేస్తోంది.

## బ్రిటన్‌లో కొలువుదీరనున్న కొత్త ప్రభుత్వం

**ఘన విజయం దిశగా కీర్ స్టార్మర్ నేతృత్వంలోని లేబర్ పార్టీ**

**ఓటమిని అంగీకరిస్తూ..అపజయాన్ని ఒప్పకున్న సునాక్**

లండన్,జూలై5(అక్షరంన్యూస్)

బ్రిటన్‌లో సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ కొనసాగుతున్నది. ఎగ్జిట్‌పోల్స్‌ను నిజం

చేస్తూ 14 ఏండ్లపాటు అధికారం చెలాయించిన కన్జర్వేటివ్ పార్టీకి ఓటమి ఖరారైంది. కీర్ స్టార్మర్ నేతృత్వంలోని లేబర్ పార్టీ ఘన విజయం దిశగా దూసుకెళ్తున్నది. ఈ నేపథ్యంలో ఎన్నికల ఫలితాలపై భారత సంతతికి చెందిన ప్రధాని రిషి సునాక్ స్పందించారు. ఎన్నికల్లో ఓటమిని అంగీకరించారు.ఎన్నికల్లో ఓటమి నేపథ్యంలో తన మద్దతుదారులను ఉద్దేశించి సునాక్ ప్రసంగించారు. 'బ్రిటన్ ప్రజలు నిర్ణయాత్మకమైన తీర్పును ఇచ్చారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో లేబర్ పార్టీ విజయం సాధించింది. ఆ పార్టీ నేత కీర్ స్టార్మర్‌కు అభినందనలు తెలియజేస్తున్నా. అధికారం శాంతియుతంగా చేతులు మారుతుంది. అది మన దేశ భవిష్యత్తు, స్థిరత్వంపై అందరికీ విశ్వాసం కలిగిస్తుంది. ప్రజల తీర్పును గౌరవిస్తూ.. ఓటమికి బాధ్యత వహిస్తున్నా. ఈ ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన పార్టీ కార్యకర్తలు, నాయకులకు క్షమాపణలు కోరుతున్నా' అని సునాక్ తెలిపారు. ఇప్పటివరకు వెలువడిన ఫలితాల్లో లేబర్ పార్టీ 341 సీట్లకు పైగా విజయం సాధించింది. ప్రధాని అభ్యర్థి కీర్ స్టార్మర్ గెలుపొందారు. ఇక అధ్యక్షుడు రిషి సునాక్ (ఖీతిబరతి ÷ూబీనిజీ) పార్టీ 75 స్థానాలకే పరిమితమైంది. కాగా, ముందస్తు అంచనాలు లేబర్‌పార్టీ 410 స్థానాలు గెలుస్తుందని, కన్జర్వేటివ్ పార్టీ 131 సీట్లకే పరిమితమవుతుందని తెలిపాయి. 650 స్థానాలున్న బ్రిటన్ పార్లమెంటులో అధికారం చేపట్టడానికి 326 సీట్లు కావాల్సి ఉంటుంది. బ్రిటన్ కాలమానం ప్రకారం గురువారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. రాత్రి 10 గంటల వరకు కొనసాగింది. దాదాపు 4.6 కోట్ల మంది ఓటర్లు ఉండగా, ఈసారి 2019తో పోలిస్తే తక్కువ పోలింగ్ నమోదైంది. గత ఎన్నికల్లో అది 67 శాతంగా ఉన్నది. కాగా, భారత మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నరసింహారావు దూరపు బంధువు ఉదయ్ నాగరాజు, బ్రిటన్ ఎంపీ ఎన్నికల్లో నిలబడ్డారు. కరీంనగర్ జిల్లా కోహెడ మండలంలోని శనిగరం గ్రామానికి చెందిన నాగరాజు, ఆయన కుటుంబ సభ్యులు కొన్నేండ్ల క్రితం బ్రిటన్‌లో స్థిరపడ్డారు. ఆయన లేబర్ పార్టీ తరఫున ఉత్తర బెడ్‌ఫోర్డ్‌ర్ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. 45 ఏండ్ల ఉదయ్ నాగరాజ్ తన గెలుపుపట్ల విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఏఎస్సై కుటుంబానికి భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం/తల్లాడ జూలై 5 (అక్షరంన్యూస్):** ఇటీవల మరణించిన మధిర రూరల్ పోలీస్ స్టేషన్ ఏఎస్సై జి. వెంకన్న కుటుంబ సభ్యులకు రూ. 8,00,000/- (ఎనిమిది లక్షల రూపాయల) భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు ను శుక్రవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

## తెలంగాణా రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఎక్స్‌అఫిషియో డైరెక్టర్‌గా కొత్వాల

**- జిల్లా మంత్రులకు కృతజ్ఞతలు : కొత్వాల**



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జులై.05/ అక్షరం న్యూస్:** తెలంగాణా రాష్ట్ర సహకార మార్కెటింగ్ సమాఖ్య లిమిటెడ్ ఎక్స్-అఫిషియో డైరెక్టర్ గా ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు నియమించబడ్డారు. హైదరాబాద్ లోని తెలంగాణ మార్క్ ఫెడ్ కార్యాలయంలో శుక్రవారం పాలకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన కొత్వాలను పాలకవర్గం సభ్యులు ఘనంగా సన్మానించారు. తెలంగాణా రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి, వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మేనేజింగ్ డైరెక్టర్ సి. హెచ్. సత్యనారాయణ రెడ్డి లతో పాటు మార్కెఫెడ్ పాలకవర్గ సభ్యులు కొత్వాల ను అభినందించారు. అనంతరం పాలకవర్గం సభ్యుల సమావేశం నిర్వహించారు. మార్క్ ఫెడ్ డైరెక్టర్ గా తన నియామకానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ సహకార శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు సహకరించారని, వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాని కొత్వాల అన్నారు.

## అండగా నిలుస్తున్న పూర్వ స్నేహితులు



**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:** జిల్లా పరిషత్ పాఠశాలలో 2008-2009 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విధ్యనబ్యాసించిన పూర్వ విద్యార్థులు ఆదర్శ%శీ%గా నిలుస్తున్నారు. తమ పూర్వ స్నేహితుల్లో ఎవరికైనా ఆపద వస్తే మేమున్నామంటూ అండగా నిలుస్తున్నారు. 15 సంవత్సరాలకు గత సంవత్సరంలో ఎస్ఎస్ఎస్సీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి 2008-2009 ఫౌండేషన్ స్థాపించుకున్న స్నేహితులుగతంలో ఓ స్నేహితుడు అనారోగ్యంతో ఆపదలో ఉండగా వైద్య ఖర్చులకు ఫౌండేషన్ ద్వారా 20,000 అందించిన మిత్రులు, ఇటీవల తమ స్నేహితురాలు భర్త మరణించగా వారి పాప మీదుగా 35,000/- రూపాయలను ఫిక్స్ డిపాజిట్ చేసి బాండ్ అందించారు. ఫౌండేషన్ ద్వారా విరివిగా సేవలు కొనసాగిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న 2008-2009 బ్యాచ్ ను పలువురు అభినందింస్తున్నారు.ఈ కార్యక్రమంలో కుశనపెల్లి రాజేందర్, తరాల్ల అథిక్, రామిల్ల గంగాధర్, ఉపారపు నాగరాజు, రాజేష్, రాజ్ కుమార్, సతీష్, శ్రీనివాస్, లలిత, లావణ్య, జుబేదా, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్.. నగదు స్వాధీనం



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -05(అక్షరం న్యూస్ ):** ముస్తాబాద్ మండలం బంధనకల్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న 7గురిని ముస్తాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం రావడంతో వారిని పట్టుకొని రు 5000వేల నగతు స్వాధీనం చేసుకున్నట్లు సి ఐ మొగిలి తెలిపారు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

## ఆర్టీసీ ఉద్యోగి భౌతిక దేహానికి ఖమ్మం డిఎం నివాళులు

**- సంతాపం ప్రకటించి,కుటుంబ సభ్యులకు పరామర్శ...**

**ఖమ్మం/తల్లాడ జూలై 5 (అక్షరంన్యూస్):** ఆర్టీసీ ఖమ్మం డిపో ఉద్యోగి అయినాల రాంబాబు మరణం పట్ల ఖమ్మం డిపో మేనేజర్ బి.శ్రీనివాస్ తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు.శుక్రవారం మద్యాహ్నం ఖమ్మంలోని శ్రీశ్రీ2 అపార్ట్మెంట్ లో ఉన్న అయినాల రాంబాబు భౌతిక దేహాన్ని సందర్శించి పూలమాలతో డిఎం నివాళులర్పించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు దివంగత రాంబాబు భార్య ప్రమీల,కుమారుడు సాకేత్ లను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.ఆర్టీసీ సంస్థ తరపున అంతిమ ఖర్చులకు గాను 20 వేల రూపాయలను కుటుంబ సభ్యులకు ఆయన అందజేశారు.ఈ కార్యక్రమంలో డిఎం బి.శ్రీనివాస్, ఖమ్మం డిపో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) ఆర్.రామయ్య,డిప్యూటీ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆకుతోట శ్రీనివాసరావు,ఏ డి సి మిరియాల వెంకటేశ్వర్లు,కార్మిక సంఘ నాయకులు ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు,గుగ్గిళ్ళ రోశయ్య,తోకల బాబు,సరిత ఆర్టీసీ ఉద్యోగుల కోపరేటివ్ సొసైటీ ప్రతినిధి గుండు మాధవరావు తదితరులు పాల్గొని దివంగత అయినాల రాంబాబు భౌతిక దేహంపై పూలతో ఘనంగా నివాళులర్పించారు.



# అక్రమ వసూళ్లపై గ్యాస్ ఏజెన్సీ ఎదుట వినియోగదారుల ధర్నా




**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -05(అక్షరం న్యూస్):** వంట గ్యాస్ వినియోగదరులనుంచి మానిటరీ తనిఖీ పేరుతో ఒక్కో వినియోగదారు నుంచి రు 240. రూపాయలు వసూల్ చేయాడన్ని నిరసస్తూ ముస్తాబాద్ సరోజ ఇండెన్ గ్యాస్ ఎదుట కాంగ్రెస్ ఎన్ఆర్ఐ సెల్ జిల్లా అధ్యక్షులు తోట ధర్మేంద్ర, బిజెపి సీనియర్ నాయకులు కోల కృష్ణ ఆధ్వర్యంలో పోతుగల్ గ్యాస్ వినియోగదారులు శుక్రవారం ధర్నా జరిపారు.ఈ రూ.240లు చెల్లించని వ్యక్తులకు గ్యాస్ రాదని,కాంగ్రెస్ ప్రభుత్వం రావడం వలన వసూలు చేస్తున్నామని గ్యాస్ కంపెనీ ప్రతినిధులు చెప్పడంతో గ్రామస్థులు ఆందోళనకు దిగారు. ఐదు కిలోమీటర్ల పరిధిలోపు ఉచితంగా గ్యాస్ డెలివరీ చేయాలని నిబంధన ఉన్నప్పటికీ గ్యాస్ డెలివరీ చార్జీలు అంటూ అధిక వసూళ్లు చేస్తూ వినియోగదారులను పేద ప్రజలను దోచుకుంటున్నారని వినియోగదారుల హక్కులను హరిస్తున్నారన్నారు. గతం లో కూడా ఈ ఏజెన్సీ పై అనేక ఆరోపణలు పిర్యాదు లు ఉన్నాయి అని తెలిపారు . గ్యాస్ కంపెనీ సిబ్బంది గ్రామంలో గ్యాస్ కనెక్షన్ల తనిఖీ పేరిట వసూలు చేసిన సొమ్మును తిరిగి చెల్లించాలని ఆందోళన వ్యక్తం చేయగా రూరల్ సిఐ కె మొగిలి, వినియోగదారులను శాంతింపజేశారు. గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు దామోదర్ రావు, ఆయా మొత్తాలను వినియోగదారులకు చెల్లించడంతో వినియోగదారుల ఆందోళనకు తెరపడింది ఈ ఒక్క గ్రామం మే కాకుండా మండలం లో పలు గ్రామల్లో చాటింపు వేయించి వసూల్ చేసారిని ఆయా గ్రామాల గ్రామస్తులు తెలిపారు . సివిల్ సప్లై డిటి నవీన్, గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుల వ్యవహారంపై వివరాలు సేకరించారు. వినియోగదారులనుండి తీసుకోవాలని అనే నిబంధన ఏంలేదని. వినియోగదారుడు ఇస్తే తీసుకోవచ్చునని తెలిపారు. వినియోగ దారుల నుండి పిర్యాదు లు స్వీకరించామని, విచారణ చేపడతామని డిప్యూటీ తహసీల్దార్ సివిల్ సప్లై అధికారి తెలిపారు.

# గుండెపోటుతో బిజెపి నాయకుడు మృతి

**- పలువురు బిజెపి నాయకుల సంతాపం**
**- పార్టీ కండువా కప్పి నివాళులర్పించిన బిజెపి శ్రేణులు**





**హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 05(అక్షరం న్యూస్):** గుండెపోటుతో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గొదల సంపత్ ఆకస్మికంగా మృతి చెందాడు. భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామానికి చెందిన గొదల సంపత్(45) శుక్రవారం గుండెపోటుతో ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. సంపత్ మృతితో బిజెపి మండల పార్టీ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.సంపత్ గతంలో టిడిపి పార్టీలో అనేక పోరాటాలు చేసి, గత 6 సంవత్సరాలుగా బిజెపి పార్టీలో పనిచేస్తున్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, సంపత్ భౌతికకాయాన్ని సందర్శించి పార్టీ కండువా కప్పి నివాళులర్పించారు. సంపత్ మృతి భీమదేవరపల్లి మండల బిజెపికి తీరనిలోటు అని ఆయన పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఫోన్ లో సంపత్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పైడిపల్లి పృథ్వీరాజ్, జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్, గద్ద సమ్మయ్య, దొడ్డి శ్రీనివాస్, వెల్దండి రాజేందర్ ప్రసాద్, గుండెల్లి సదానందం, శ్రీ రామోజీ శ్రీనివాస్ తదితరులు సంపత్ భౌతికకాయానికి నివాళు లర్పించారు.

# జర్నలిస్టును దుర్భాశలాడిన కొత్తగూడెం డిఎస్పీపై చర్యలు తీసుకోవాలి

**- న్యాయం జరగకపోతే పోరాటం ఉధృతం చేస్తాం**
**టియు.డబ్ల్యూ.జె జిల్లా ప్రధాన కార్యదర్శి: షఫీ మహమ్మద్**

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జులై.05/ అక్షరం న్యూస్:** జర్నలిస్ట్ ను దుర్భాశలాడిన కొత్తగూడెం డిఎస్పీ పై చర్యలు తీసుకోవాల టియు.డబ్ల్యూ.జె జిల్లా ప్రధాన కార్యదర్శి షఫీ మహమ్మద్ జర్నలిస్టులతో ఎస్పీని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి షఫీ మాట్లాడుతూ జిల్లాలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ఖండిస్తున్నామన్నారు. న్యాయం కోసం వెళ్లిన పాల్వంచ మనతెలంగాణ రిపోర్టర్ పై కొత్తగూడెం డిఎస్పీ దుర్భశాలాడుతూ, చేయి చేసుకోవటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఉన్నతధికారులు కొత్తగూడెం డిఎస్పీ పై తగిన చర్యలు తీసుకోకుంటే, జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో న్యాయం జరిగే వరకు జిల్లా వ్యాప్తంగా పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. ప్రభుత్వానికి, పోలీస్ శాకకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులపై కొత్తగూడెం డిఎస్పీ దురుసుగా ప్రవర్తించటం సమంజసం కాదని వ్యాఖ్యానించారు. జిల్లా ఎస్పీని కలిసిన వారిలో యూనియన్ నేషనల్ కౌన్సిల్ మెంబెర్ చంద్ర నరసింహారావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు వట్టికొండ రవి, జిల్లా సహాయ కార్యదర్శి కె.ఈశ్వర్, జిల్లా గౌరవ అధ్యక్షులు మోటమర్రి రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు వాహేద్, జిల్లా కమిటీ సభ్యులు చీమకుర్తి రామకృష్ణ, అఫ్జల్, బి. నరేష్, పి.క్రాంతి కుమార్, రాజ్ కుమార్, కలీం, సంజీవ్, వెంకట్ నారాయణ గౌడ్, జి.శ్రీకాంత్,యాకుబ్ పాషా,ఎస్ .శ్రీకాంత్, జంపన్న, యాదవ్,స్వామి, శేఖర్,శ్రీనివాస్, చాంద్ సాహెబ్, హుస్సేన్, కాకటి బాబు, జాన్సన్ బాబు, సత్య ప్రకాష్, రాందాస్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం వెంటనే నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయాలి

**- ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న డిమాండ్**

**మహబూబాబాద్/కేసముద్రం/జులై 5/అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం నాడు మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కు ఎంసిపిఐయు, ఏఐసిటియు సంయుక్త ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కంచ వెంకన్న మాట్లాడుతూ.. గత ప్రభుత్వం అధికారంలో ఉన్న పది సంవత్సరాల కాలంలో నూతన రేషన్ కార్డులను మంజూరు చేయలేదని తెలిపారు.పెళ్ళై పిల్లలు కలిగినప్పటికీ కొత్త కార్డు లేక అనేకమంది అవస్థలు పడుతున్నారని తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలన్ని రేషన్ కార్డులతో లింకు పెట్టడం వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదల దరిచేరడానికి అవకాశం లేకుండా పోయిందన్నారు.తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని వారికి తక్షణమే నూతన రేషన్ కార్డులను మంజూరు చేయాలన్నారు.అదేవిధంగా ప్రభుత్వం నూతన రేషన్ కార్డులతో పాటు మార్పులు చేర్పులు చేయడానికి అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సూరయ్య,రమేష్,మల్లయ్య,రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# చిక్కుల్లో హీరో రాజ్ తరుణ్....

**- మోసం చేసాడు అంటూ పీస్ లో ఫిర్యాదు చేసిన డ్రగ్స్ లో పట్టుబడ్డ ..హీరోయిన్ లావణ్య**
**- లావణ్యతో రిలేషన్ షిప్ లో ఉన్న మాట వాస్తవం : హీరో రాజ్ తరుణ్**

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 05/ అక్షరం న్యూస్ :** తనను పెళ్లి చేసుకుంటానని చెప్పి రాజ్ తరుణ్ మోసం చేశాడని లావణ్య అనే యువతి నార్సింగి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. 11 ఏళ్లుగా తాను, రాజ్ తరుణ్ రిలేషన్‌లో ఉన్నట్లు తెలిపింది.వివరాల ప్రకారం.. సినీ హీరో రాజ్ తరుణ్ తనను పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేశాడని లావణ్య అనే యువతి కేసు పెట్టింది. తామిద్దరం గుడిలో రహస్యంగా పెళ్లి కూడా చేసుకున్నట్లు చెబుతోంది. సినీ హీరోయిన్‌తో అఫైర్ పెట్టుకుని తనను వదిలేశాడని ఆరోపిస్తోంది. రాజ్‌తరుణ్‌ను వదిలేయాలని లేదంటే చంపేస్తామని బెదిరిస్తున్నారని ఆమె కంప్లైంట్‌లో పేర్కొంది. తనను అన్యాయంగా డ్రగ్స్ కేసులో ఇరికించారని 45 రోజులు జైల్లో ఉన్నానని ఆమె వాపోతుంది. 3 నెలల నుంచి రాజ్ తరుణ్ తన నుంచి దూరంగా ఉంటున్నట్లు లావణ్య చెబుతోంది. ఇప్పటికే విజయాలు లేక కెరీర్‌లో ఇబ్బంది పడుతున్న రాజ్ తరుణ్ కు ఇదో ఎదురుదెబ్బ. లావణ్య ఫిర్యాదుకు అసలు కారణం మాల్వీ మల్హోత్రా. ఆమె రాజ్‌తరుణ్‌తో కలిసి తిరగబడరా సామీ అనే సినిమాలో నటించారు. అయితే మాల్వీ మల్హోత్రా, ఆమె సోదరుడు మయాంక్ తనను బెదిరించారని లావణ్య ఫిర్యాదు చేసింది. రాజ్‌తరుణ్ జీవితంలోంచి వెళ్లిపోకపోతే చంపుతామంటూ వాళ్లిద్దరూ బెదిరించారని నార్సింగి పోలీసులకు రాసిన ఫిర్యాదులో లావణ్య తెలిపింది. అంతేకాదు, హిమాచల్ ప్రదేశ్ సీఎం తమ నాన్నకు ఫ్రెండ్ అనీ, తాము తలచుకుంటే ఏమైనా చేయగలమని మాల్వీ మల్హోత్రా, ఆమె సోదరుడు మాయాంక్ తనను బెదిరించినట్లు లావణ్య ఆరోపించింది. మాల్వీ ట్రాప్‌లో పడి, రాజ్‌తరుణ్ తనను దూరం పెడుతున్నాడని లావణ్య ఆరోపించింది. కానీ తాను రాజ్‌తరుణ్ లేకపోతే ఉండలేనంటోంది. తాను రాజ్‌తరుణ్‌తో కలసి ఉండాలని కోరుకుంటోంది.

# ఆగిపోయిన సెంట్రల్ లైటింగ్ పనులపై సమీక్ష

**చొప్పదండి /కరీంనగర్, జులై 05 (అక్షరం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణం లో నిర్మిస్తున్న సెంట్రల్ లైటింగ్ పనులు గత కొన్ని నెలలుగా ఆగిపోవటం పై సమీక్ష సమావేశం నిర్వహించారు . చొప్పదండి పట్టణం లోని సిద్దార్థ పాఠశాల నుంచి నవోదయ పాఠశాల వరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మాణం మొదలు పెట్టిన సెంట్రల్ లైటింగ్ నిర్మాణం పనులు గత కొన్ని నెలలుగా ఆగిపోవటం వలన రోడ్డు ఇరుకుగా మారి ప్రమాదాలు జరుగుతుందటం వలన సంబంధిత కాంట్రాక్టర్, సంబంధిత పబ్లిక్ హెల్త్ వర్క్స్ అధికారులని శుక్రవారం రోజున పిలిచి సెంట్రల్ లైటింగ్ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈయొక్క సమీక్ష సమావేశం లో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజా,మున్సిపల్ కమీషనర్ కె నాగరాజు, కౌన్సిలర్ లు పాల్గొన్నారు.



# అన్ని దానాల కన్నా విద్యాదానం మిన్న..

**- పుట్టిన ఊరుకు సేవ చేయడమే నా ధ్యేయం**
**- సామాజికవేత్త,లయన్స్,రెడ్ క్రాస్ నేత రావుల రవిచందర్‌రెడ్డి**

**మహబూబాబాద్/కేసముద్రం/జులై 5/అక్షరం న్యూస్:** స్వామి వివేకానంద చెప్పినట్లుగా అన్ని దానాల్లో కెల్లా విద్యాదానం అనే మాటను తాను పాటిస్తానని రెడ్‌క్రాస్ రాష్ట్ర పతినిధి,లయన్స్ క్లబ్ నాయకులు రావుల రవిచందర్‌రెడ్డి అన్నారు.మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో శుక్రవారం నాడు రవిచందర్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పిల్లలకు బ్యాగులు,పలకులు,అంగన్‌వాడీ స్కూల్‌కు మోడ్రన్ బేంచీలు,పలుకలు అందజేశారు.ఈ సందర్భంగా రవిచందర్‌రెడ్డి మాట్లాడుతూ...ఉన్న ఊరు కన్న తల్లి లాంటిదని, అందుకే ఊరుపై మమకారంతో తాను సేవా కార్యక్రమాలు చేపట్టానని తెలిపారు.తాను రెడ్‌క్రాస్, లయన్స్ క్లబ్ నేతగా గ్రామంలో మౌలిక వసతుల కల్పన,పలు కార్యక్రమాలు నిర్వహించినట్టు తెలిపారు.తాను పాఠశాలకు 20 గుంటల స్థలాన్ని తన తల్లిదండ్రుల పేరిట దారాదత్తం చేశానని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.నేటి విద్యార్థులే రేపటి పౌరులని,గ్రామంలో పదో తరగతి వరకు అనుమతి తెచ్చేందుకు గ్రామ పెద్దలతో కలిసి కృషి చేశానని తెలిపారు.పాఠశాల విద్యార్థులకు ఏ సాయం కావాలన్నా తనను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు యార్ల మురళీధర్‌రెడ్డి,కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి,డాక్టర్ జగన్‌మోహన్‌రావు,డాక్టర్ రంజిత్‌రెడ్డి,అనుమాండ్ల వెంకటేశ్వర్లు,రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ వరప్రసాద్,వైస్ చైర్మన్ డాక్టర్ నెహ్రూ,కమిటీ సభ్యులు గౌర్రె వెంకన్న, సభ్యులు ఆకుల సోమయ్య,గ్రామ స్పెషల్ ఆఫీసర్ కనకయ్య,ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రమీల,స్కూల్ ఉపాధ్యాయులు,గ్రామ పంచాయతీ కార్యదర్శి కోల దర్గయ్య,గ్రామ పంచాయతీ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.




# నూతన సాంకేతికత విద్యుత్ వ్యవస్థను పరిశీలించిన సీఎండి





**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జులై 5 :** అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం ఏర్పడిన కూడా వరంగల్ కేంద్రంగా ఆటోమేటిక్ గా ఆన్ ఆఫ్ చేసుకొనెలా మానవ రహిత రిమోట్ కంట్రోల్ సిస్టం తో విద్యుత్ సరఫరా వ్యవస్థను పర్యవెక్షించే వ్యవస్థను ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే మొట్టమొదటి సారిగా జనగామ జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని నీడిగొండ గ్రామంలో గల 33కేవీ/11కేవీ ఉపకెంద్రంలో ప్రయోగాత్మకంగా అమర్చడం జరిగింది.రిమోట్ ఆపరేషన్ సిస్టం పరికరాల పనితిరును శుక్రవారం టీజీఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి పర్యవేక్షించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీజీఏం ఆపరేషన్ కే. కిషన్, జీఎం/ఐటి శ్రీనివాస్, డిఈ /టెక్నికల్ శ్రీధరచారి, డిఈ టెక్నికల్ అండ్ ఐటీ అధికారి అనిల్ కుమార్, ఎస్ ఈ ఆపరేషన్ టీ. వేణుమాధవ్, డి ఈ ఆపరేషన్ జనగామ ఏం. లక్ష్మినారాయణ రెడ్డి , ఏడిఈ ఆపరేషన్ మనోహర్ రెడ్డి ,సత్యనారాయణ,ఏఈ రాహుల్,సబ్ ఇంజనీర్ వినయ్,సిబ్బంది పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీకి వాటా ఇచ్చే ప్రసక్తే లేదు...!

**- నేడు జరిగే రెండు రాష్ట్రాల సీఎంల సమావేశంలో ఆర్టీసీ ఆస్తులపై ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ డిమాండ్...**
**- ఆర్టీసీ విభజన సమస్యలు పరిష్కరించాలి!!**

**జ్యోతి నగర్ జులై 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** శనివారం హైదరాబాదులో జరగబోయే తెలంగాణా %ఢ% ఆంధ్ర ప్రదేశ్ ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం దృష్ట్యా ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి .థామస్ రెడ్డి మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ . కమలాకర్ గౌడ్ నాయకత్వంలోని ప్రతినిధి బృందం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి దశాబ్దకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఆర్టీసీ విభజన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ముఖ్యంత్రి సచివాలయ కార్యాలయంలో వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి . థామస్ రెడ్డి గారు మాట్లాడుతూ గతంలో ఎన్ ఎస్ ఆర్ టి డి ద్వారా పొందిన తెలంగాణ ప్రాంత ఆస్తులను కూడా వాటాగా పొందాలని చూస్తున్న ఏపీఎస్ఆర్టీసీ ఆరే ఒక్క యాజమాన్య మరియు అధికారుల వైఖరిని తీవ్రంగా ఖండించారు. బస్ భవన్ స్థలం, ముషీరాబాద్ డిపో స్తలాలు, గౌలిగుడ బస్టాండు స్థలం, తార్నాక హాస్పిటల్ ఇలా అన్ని కూడా ఇక్కడి ఆస్తులు అని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 9 ప్రకారం ఎక్కడ ఆస్తులు అక్కడే అనే ప్రాతిపదికన ఎట్టిపరిస్థితుల్లో కూడా ఆంధ్ర ప్రదేశ్ ఆర్టీసీకి వాటా ఇచ్చే ప్రసక్తి లేదని చెప్పారు. ఇక్కడ ఆస్తులు తనఖా పెట్టీ అప్పులు చేసి ఆంధ్రాలో ఆర్టీసీని అభివృద్ధి చేశామని ఇక్కడ ఏ ఆస్తుల్లో కూడా వాటా ఇచ్చే ప్రసక్తి లేదని చెప్పారు.

అదేవిధంగా లేబర్ కమిషనర్ కి కూడా వినతి పత్రాన్ని సమర్పిస్తూ ఆర్టీసీలో యూనియన్ లను తక్షణం అనుమతించి గుర్తింపు సంఘ ఎన్నికలు కూడా నిర్వహించాలని డిమాండ్ చేశారు. యూనియన్లు లేకపోవడం వలన యాజమాన్యం కార్మికులపై ఎం టి డబ్ల్యూ యాక్ట్ కు విరుద్ధంగా విపరీతమైన పనిభారం మోపి కార్మికులను యాజమాన్య అధికారులు తీవ్ర వేదింపులకు గురి చేస్తున్నారని దీనిపై తక్షణం లేబర్ కమిషనర్ కల్పించుకొని చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సానుకూలంగా స్పందించి లేబర్ కమిషనర్ గారు అన్ని సమస్యలపై తగు చర్యలుచేపట్టాల్సిందిగా కోరుతూ ప్రభుత్వానికి రాస్తామని చెప్పారు. అదేవిధంగా యూనియన్ ప్రతినిధి బృందం అడిషనల్ లేబర్ కమిషనర్ కి మరియు జాయింట్ కమిషనర్ కి కూడా వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ .కమలాకర్ గౌడ్ మరియు రాష్ట్ర కార్యదర్శి . బీడీ. రావు మరియు ఇతర రాష్ట్ర కమిటి నాయకులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం భోజనం అందించాలి

**- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్**

**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/జూలై 5 (అక్షరం న్యూస్):** గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీవీపీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ముఖ్యంగా విద్యార్థులు రుచికరమైన భోజనం వడ్డించడం లేదని మెనూ ప్రకారం ఇవ్వాల్సిన నాన్ వెజ్ మరియు ఫ్రూట్స్ ఉదయం మరియు సాయంత్రం ఇవ్వాల్సిన స్నాక్స్ క్రమంగా ఇవ్వడం లేదని కడుపునిండా భోజనం పెట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు జయమ్మ ఒక నియంతలాగా వ్యవహరిస్తూ విద్యార్థులను పరుష పదజాలంతో తిడుతూ తీవ్రంగా హింసిస్తుందని విద్యార్థుల చేత పాఠశాలలోని పనులను చేయిస్తున్నారని విద్యార్థులకు వచ్చే కిట్లను కూడా ఇవ్వడం లేదని ఇలా అనేక రకాల సమస్యలను విద్యార్థులు హమీద్ దృష్టికి తీసుకురావడం జరిగింది విద్యార్థుల సమస్యలు తెలుసుకున్న హమీద్ స్పందించి ప్రిన్సిపాల్ ను మరియు వాచ్మెన్ ను ప్రశ్నించగా వారు సమాధానం దాటవేశారు ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రుల కు దూరంగా ఉంటూ చదువుకోవడానికి వస్తే విద్యార్థులను కన్న పిల్లల్లాగా చూసుకోవాల్సిన ప్రిన్సిపాల్ మరియు వాచ్మెన్ జయమ్మ ఇలా వ్యవహరించడం తగదని విద్యార్థులకు కడుపునిండా భోజనం మెనూ లో తెలిపిన ప్రకారం ఉదయం మరియు సాయంత్రం స్నాక్స్ ఫ్రూట్స్ అందించాలని మందలించారు మరొకసారి ఇలానే వ్యవహరిస్తే పై అధికారులకు వీరి ప్రవర్తన పై ఫిర్యాదు చేయడం జరుగుతుందని ఇప్పటికైనా మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని హెచ్చరించారు ఇట్టి కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గంగి స్వామి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పాపా గారి రాజు గౌడ్,ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు గౌతమ్ గౌడ్, నాయకులు నందు,చందు గాడ్,సాయి, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన

**- సహా చట్టం కన్వీనర్ మధుసూదన్ అయ్యవార్**

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జూలై 5/అక్షరం న్యూస్:** ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని బ్రిలి యంట్ గ్రామర్ హై స్కూల్ ప్రిన్సిపల్ నాగే శ్వరరావు అధ్యక్షతన శుక్రవారం సమాచా ర హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జిల్లా సల హాదారులు లింగమయ్య సమాచారహక్కు చట్టం 2005 పైన విద్యార్థులకు అవగాహ న కల్పిస్తూ మాట్లాడారు. సమాచారహక్కు చట్టం అనేది వజ్రాయుధం లాంటిదని తెలి పారు.అనంతరం సహా చట్టం పట్టణ కన్వీ నర్ మధు సూదన్ అయ్యవార్ మాట్లాడు తూ సమాచార హక్కు చట్టం పైన ప్రతి ప్ర భుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం 2005 బోర్డులు ఏర్పాటు చేయాలని అలాగే అధికారులు కూడా ప్రజలకు జవా బుదారీగా ఉండాలని సూచించారుఈ కా ర్యక్రమం లో స.హా చట్టం కమిటీ లింగం పె ట్ మండల కమిటీ అధ్యక్షుడు దేవల ప్రభా కర్ కమిటీ సలహా దారులు లింగమయ్య తో పాటు ప్రిన్స్ పాల్ నాగేశ్వర రావు వి ద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## డివిజనల్ పంచాయతీ అధికారి సరెండర్

**పెద్దపల్లి ప్రతినిధి, జూలై 05 అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లాలో మరో అధికారిపై జిల్లా కలెక్టర్ వేటు వేశారు. మంథని డివిజనల్ పంచాయతీ అధికారి ఎ.శంకర్ ను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనరు హైదరాబాద్ కార్యాలయానికి సరెండర్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతకొంతకాలంగా విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు రావడంతో విచారణ అనంతరం శంకర్ ను సరెండర్ చేశారు. మంథని బాధ్యతలను పెద్దపల్లి డివిజనల్ పంచాయతీ అధికారి వి.వేణుగోపాలుకు తాత్కాలికంగా అదనపు బాధ్యతలు అప్పగించారు.

## పాలడుగు గ్రామంలో చేతిపంపును ప్రారంభించిన వైరా ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజ్

**ఖమ్మం/ వైరా జూలై 5 (అక్షరంన్యూస్ :** వైరా:- మండల పరిధిలోని పాలడుగు గ్రామంలో గ్రేస్ సర్వీస్ సొసైటీ వారిచే ఎస్సీ కాలనీలో వేయించిన చేతి పంపును శుక్రవారం వైరా ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో ఉన్న ప్రజలకు మంచినీళ్లు లేక ఇబ్బంది పడుతుండడంతో వారికి నీటి అవసరాల నిమిత్తం మంచినీళ్లు బోరు వేయడం అభినందనీయమని కొనియాడారు.అనంతరం పల్లెల్లో పేద ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేస్తున్న గ్రేస్ సర్వీస్ సొసైటీ వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ వైస్ సర్పంచ్ గుండెపోగు జాన్, బిఆర్ఎస్ నాయకులు రాయల కిరణ్, స్థానిక గ్రామ పాస్టర్ మోదుగు వినోద్ కుమార్,సొసైటీ సిబ్బంది జాన్,సతీష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## విశ్వ బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -05(అక్షరం న్యూస్ ):** ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామ విశ్వ బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షుడిగా మా రేపు రాజా నందం, ఉపాధ్యక్షునిగా మండోజు విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శిగా కల్వోజు గంగాధర్, కోశాధికారి మెతుకు పెంట చారి సహాయ కార్యదర్శి పొనుగంటి శ్రీధర్ సలహాదారు తాటికొండ వెంకట నరసయ్య బంద్రోజు విశ్వనాథం కల్వకోట రాజు లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ తమపై నమ్మకంతో పదవులను అప్పచెప్పినందుకు కుల సంఘం అభివృద్ధికి తోడ్పడతామన్నారు ఈ కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ సంఘం సభ్యులుపాల్గొన్నారు.



## శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్, జయంతి సందర్భంగా ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమం

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -05(అక్షరం న్యూస్ ):** ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా సందర్భంగా ఏక్ పేడ్ మా కే నామ్( అమ్మ పేరుతో ఒక మొక్క) భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు శుక్రవారం ముస్తాబాద్ మండలం చీకోడు గ్రామంలో 249 బూత్ పరిధిలో బిజెపి ముస్తాబాద్ మండల ప్రధాన కార్యదర్శి బాధ నరేష్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతు దేశంలో ఒకే పౌరసత్వం, కాశ్మీర్‌లో అవరోధంగా ఉన్న ఆర్టికల్ 370 రద్దు కోసం శ్యాం ప్రసాద్ ముఖర్జీ తీవ్రంగా కృషి చేశారని తెలిపారు.దేశ సమైక్యత సమగ్రత కోసం పోరాటం చేసిన మహోన్నత దేశ భక్తుడు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జి అని అన్నారు.



## ముందస్తుగా అరెస్టులు



**ఓదెల/పెద్దపల్లి జులై 05(అక్షరం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షకు 1:100 నిష్పత్తిలో పిలవాలని, గ్రూప్ 2,3 ఉద్యోగాలు పెంచాలని, డి.ఎస్.సి పోస్టులు పెంచాలని, నిరుద్యోగ సంఘాలు టీజీ పీఎస్సీ ముట్టడి మరియు వివిధ కార్యక్రమాలు పిలుపునిచ్చిన నేపథ్యంలో, పొత్కపల్లి పోలీసు లు తెల్లవారుజామున3.30 కి గృహానికి చేరుకొని బీజేవైఎం జిల్లా కార్యదర్శి పుల్లూరి పృథ్వీరాజ్, మరియు హిందు వాహిని మండల అధ్యక్షుడైన శాతల కుమార్ ను ముందస్తు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు.

## ధరణిలోని పెండింగ్ సమస్యలని వెంటనే పరిష్కరించాలి

**- ఆర్డీవో: మన్నే ప్రభాకర్**

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జులై 5/అక్షరం న్యూస్:** ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలో ఉన్న ఎల్లారెడ్డి తహసీల్దార్ కార్యాలయానికి ఆర్డీ ఓ మన్నే ప్రభాకర్ శుక్రవారం ఉదయం 11 గంటలకు ఆకస్మిక తనిఖీ లో భాగంగా అ టెండెన్స్ రిజిస్టర్, ధరణి పెండింగ్ మరియు మండల ప్రజావాణి, జిల్లా ప్రజావాణి తో పాటు ముఖ్యమంత్రి ప్రజావాణి ఫిర్యాదు లను వెంటనే పరిష్కరించాలని అధికారు లు సమయపాలన పాటించాలని ఆదేశించారు.అధికారులు తప్పులు చేస్తే సహించేది లేదని వారిపై తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎల్లారెడ్డి మండలంలో ధ రణి పెండింగ్ 90 శాతం పూర్తయిందని అ లాగే డివిజన్ పరిధిలోని 4 మండలాలైన ఎల్లారెడ్డి నాగిరెడ్డి పేట్, లింగంపేట్, గాంధా రి లలో కూడా ప్రతిరోజు తిరిగి తనిఖీలు నిర్వహిస్తున్నానని ఆర్డిఓ తెలిపారు.



## రేపటి నుంచి ఎన్టీపీసీలో సదరన్ రీజియన్ స్పోర్ట్స్ మీట్

**జ్యోతి నగర్. జులై 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండం ఎన్టిపిసి ప్రాజెక్టులో ఈ నెల 7వ తేదీ నుండి పదవ తేదీ వరకు ఎన్టిపిసి సదరన్ రీజియన్ స్పోర్ట్స్ మీట్ ను నిర్వహిస్తున్నట్లు స్థానిక అధికార ప్రతినిధి తెలిపారు, ఎన్ టి పి సి ఉద్యోగుల క్రీడా నైపుణ్యాన్ని వెలుగు తీసేందుకు సదరన్ రీజియన్ స్పోర్ట్స్ మీట్ లో క్రికెట్, బ్యాట్మెంటన్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక పెర్మనెంట్ టౌన్షిప్ మహాత్మా గాంధీ స్టేడియంలో జరిగే క్రీడా పోటీలలో రామగుండం ఎన్టీపీసీ తో పాటు, సింహాద్రి, (ఆంధ్రప్రదేశ్) కాయం కులం (కేరళ) కుడిగి (కర్ణాటక) ల ఎన్ టి పి సి ప్రాజెక్టులతో పాటు సదరన్ రీజియన్ హెడ్ కోటర్స్ చెందిన ఎన్ టి పి సి ఉద్యోగులు క్రీడా పోటీల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు .

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609